**నాతవరం:** స్వాతంత్ర్య పోరాట సమయంలో గిరిజనులను ఏకతాటిపై నడిపించి అల్లూరి సీతారామరాజు చేసిన సాయుధ పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకం. దేశ ప్రజల్లో పౌరుషాగ్నినికి రగిల్చిన అగ్గిపిడుగు గురించి తెలుసుకున్న ఆ యువకుడు స్ఫూర్తి పొందాడు. సమాజానికి ఏదో చేయాలని తపించాడు. అల్లూరి సమాధి సాక్షిగా సంకల్పించుకుని సమాజ సేవలో తరిస్తున్నాడు తూర్పుగోదావరి జిల్లా కోటనందూరు గ్రామానికి చెందిన లక్కాకుల బాబ్జీ అల్లూరి సీతారామరాజు సేవా సంఘం పేరుతో సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్నాడు. అల్లూరి సీతారామరాజు నడయాడిన కోటనందూరులో అల్లూరి విగ్రహం తన ఇంటి సమీపంలో ఏర్పాటు చేశారు. గ్రామాల్లో సుమారు 100 అల్లూరి విగ్రహాల ఏర్పాటుకు సంకల్పించాడు. ఇప్పటివరకు 30కు పైగా విగ్రహాలు ఏర్పాటుచేశాడు. తాపీ మేస్త్రి కావడంతో ఆయన సొంతంగా విగ్రహాలు తయారుచేసి ఏర్పాటుచేస్తున్నాడు. కోవిడ్ సమయంలో జిల్లాలోని సుమారు 105 గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు బాబ్జీ తెలిపాడు. బాబ్జీ సమకూర్చిన విగ్రహాలను పాడేరు, తూర్పుగోదావరి జిల్లాల్లోని నాలుగు గిరిజన గ్రామాల్లో అల్లూరి వర్ధంతి సందర్భంగా శనివారం ఆవిష్కరించనున్నారు.

### అందరి సహకారంతో సాధ్యం



అల్లూరి స్ఫూర్తితో చేపట్టే కార్యక్రమాలకు స్నేహితులు సహకారం అందిస్తున్నారు. కొంతమంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సాయం చేస్తున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అల్లూరి సీతారామరాజు జిల్లా చేయడం చాలా ఆనందంగా ఉంది. – **లక్కాకుల బాబ్జీ**


సాక్షి ఉద్యోగ అవకాశాలు

**శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్, తిరుపతి**

**ఉద్యోగ నియామక ప్రకటన**

మా సంస్థ అయిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ తిరుమల తిరుపతి దేవస్థానముతో కుదుర్చుకున్న అంగీకారపత్రం (అగ్రిమెంట్) ఆధారంగా, విశాఖపట్నం నందు గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయము నందు మా కార్పొరేషన్ ద్వారా పొరుగు సేవల ప్రాతిపదికన ఉద్యోగం చేయుటకు, అర్చక, పరిచారిక, వేదపారాయణదార్లు, పోటు, మేళం సిబ్బంది నియామకం కొరకు 21.05.2022 తారీఖున వాక్ ఇన్ సెలెక్షన్ నిర్వహిస్తున్నది. అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు హాజరు కాగలరు. పూర్తి వివరములకు http://slsmpc.in/అను మా కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో చూడగలరు.

**Chief Executive Officer**

## క్లుప్తంగా...

### ఆర్కే బీచ్‌లో గుంటూరు యువకుడి గల్లంతు


గల్లంతయిన సాహాయిల్ (ఫైల్)

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): సముద్రంలో సరదాగా స్నానానికి దిగిన గుంటూరుకు చెందిన ఓ యువకుడు గల్లంతయ్యాడు. మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుంటూరు జిల్లా రైలుపేటకు చెందిన 11 మంది విశాఖలోని వన్‌టౌన్ కోటవీధిలో ఉన్న బంధువుల ఇంటికి వచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఆర్కే బీచ్‌కు వెళ్లారు. వీరిలో కొందరు సరదాగా సముద్రంలో స్నానానికి దిగారు. వారిలో ఇంటర్ విద్యార్థి షేక్ సాహాయిల్(19) పెద్ద కెరటం రావడంతో సముద్రంలోకి కొట్టుకుపోయాడు. గమనించిన స్నేహితులు సమీపంలోని పోలీస్ అవుట్ పోస్టు సిబ్బందికి ఫిర్యాదు చేశారు. సముద్రంలో గాలింపు చర్యలు చేపట్టినా సాహాయిల్ ఆచూకీ లభించలేదు. శనివారం కోస్టుగార్డు ద్వారా గాలింపు చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు. సాహాయిల్ సహచరులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును త్రీటౌన్ సీఐ కోరాడ రామారావు పర్యవేక్షణలో ఎస్ఐ హరీష్ దర్యాప్తు చేస్తున్నారు. సాహాయిల్‌కు ఇద్దరు సోదరులు ఉన్నారు. ఈయన తండ్రి బాషా పెయింటర్‌గా పని చేస్తున్నాడు. సాహాయిల్ సహచరులు అతని తల్లిదండ్రులకు విషయం ఫోన్‌లో సమాచారమిచ్చారు.

### మధురవాడలో భూఅక్రమాలపై విచారణ

- సీబీఐ ఎస్పీకి టీడీపీ నాయకుల వినతి


మాట్లాడుతున్న లొడగల కృష్ణ, తదితరులు

ఎంవీపీ కాలనీ(విశాఖ తూర్పు): మధురవాడలో ఆక్రమణలకు గురవుతున్న భూములపై సీబీఐ విచారణ చేపట్టాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి లోడగల కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పలువురు టీడీపీ నాయకులతో కలిసి శుక్రవారం ఎంవీపీ కాలనీలోని సీబీఐ ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లి సీబీఐ ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధురవాడలో సర్వే నంబర్ 491/1, 491/3లలో 97.30 ఏకరాల భూమిని ఏపీ హౌసింగ్ బోర్డు ఎన్‌సీసీ అనే సంస్థకు అప్పనంగా కట్టబెట్టిందన్నారు. ఎంతో విలువైన ఆ భూములను 2021లో కేవలం రూ.180.97 కోట్లకు విక్రయించారన్నారు. ప్రభుత్వం అధికారుల వ్యవహారంపైనా విచారణ చేపట్టాలని కోరినట్టు లొడగల తెలిపారు. సీబీఐ విచారణ చేపట్టని పక్షంలో హైకోర్టును ఆశ్రయించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు రామ్మోహన్‌నాయుడు, చింతాడ వరకుమార్, సత్యకిరణ్, కోనేటి సురేష్ పాల్గొన్నారు.

# చంద్రబాబూ.. ఇక డ్రామాలు ఆపు

- విశాఖ రాజధానిగా పనికి రాదంటవా?
- నగరంలో మీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఆ మాట చెప్పు
- వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షుడు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి ధ్వజం


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మద్దిలపాలెం(విశాఖ తూర్పు): భ్రమలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారని, ఇక వాటిని కట్టిపెట్టాలని వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షుడు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మద్దిలపాలెంలోని పార్టీ నగర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ రాజధాని వద్దంటున్న చంద్రబాబుకు దమ్ముంటే నగరంలో ముగ్గురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించిన తర్వాత ఆ మాటా చెప్పాలని సవాల్ విసిరారు. అప్పుడు విశాఖ ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కారులో షికారు చేస్తూ కారుకూతలు కూస్తే ఏం ప్రయోజనమని ఆయన ఎద్దేవ చేశారు. రాష్ట్రం నలుమూలల అభివృద్ధి చెందాలన్న ధ్యేయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మూడు రాజధానుల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కానీ సొంత ప్రయోజనాల కోసం అమరావతి మాత్రమే రాజధానిగా ఉండాలని చంద్రబాబు అండ్ కో విఫలయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రయత్నం వెనుక దాగిన ఉన్న నిజం అందరికీ అర్థమైందన్నారు.

విశాఖను ఆర్థిక, పర్యాటక రాజధానిగా తీర్చిదిద్దడం ఖాయమని చెప్పారు. కరోనా కష్ట కాలంలోనూ ఎక్కడా సంక్షేమ పథకాలను ఆపకుండా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. మహిళల ఆర్థిక ప్రగతికి సున్నా వడ్డీ రుణాలు అందించామన్నారు. ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలని అక్కచెల్లెమ్మల పేరిట ఇళ్ల స్థలాల కేటాయించి సీఎం జగన్ వారి హృదయాలలో గూడుకట్టుకున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో 40 శాతం మంది టీడీపీ కార్యకర్తలు లబ్ధి పొందుతున్నారన్నారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న చంద్రబాబు వ్యక్తిగత విమర్శలు చేసే స్థాయికి దిగజారిపోయారని ముత్తంశెట్టి ధ్వజమెత్తారు. అనుభవంతో సూచనలు చేయాలి తప్పా, పదేపదే దూషణలు చేయడం తగదన్నారు. విశాఖ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా విశాఖలోనే ప్రసంగించడం బాబు రాజకీయ అస్థిత్వానికి నిదర్శనమన్నారు. ఓట్ల కోసం, అమరావతిలో భూముల కోసం చిల్లర రాజకీయాలు చేయడం అసహ్యంగా ఉందన్నారు. మేనిఫెస్టోను భగవద్గీతగా భావించి వాటిలో పొందుపరిచిన హామీలు 95 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌కు దక్కుతుందని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్, తూర్పు సీనియర్ నాయకుడు అక్కరమాని వెంకటరావు పాల్గొన్నారు.

# సొంత నిధులతోనే అప్పన్న దర్శనం

- జీవీఎంసీ నిధులు దుర్వినియోగం కాలేదు
- స్పష్టం చేసిన మేయర్ హరివెంకటకుమారి



దొండపర్తి(విశాఖ దక్షిణ): సింహాచలం చందనోత్సవం రోజున కౌన్సిల్ సభ్యుల దర్శనం టికెట్లకు తన సొంత నిధులను చెల్లించినట్లు నగర మేయర్ గొలగాని హరివెంకటకమారి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సభ్యులకు అరుదైన లక్ష్మీ నరసింహస్వామి నిజరూప దర్శనం చేసుకునే ఏర్పాట్లు చేయాలని తాను ముందుగానే నిర్ణయించుకున్నట్లు తెలిపారు. దేవస్థానం ఉచిత వీవీఐపీ పాసుల కోసం ప్రయత్నించగా.. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు వీవీఐపీలకు కూడా దర్శనం టికెట్లు కొనుగోలు చేయాలని దేవస్థానం అధికారులు తెలియజేసినట్లు పేర్కొన్నారు. సమయాభావం కారణంగా జీవీఎంసీ నుంచి అతిథి సత్కారాల పద్దు కింద కౌన్సిల్ సభ్యులకు దర్శనం టికెట్ల కోసం రూ.2.88 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో దేవస్థానం వారికి చెల్లించినట్లు వివరించారు. జీవీఎంసీ నుంచి చెల్లించిన సొమ్మును తిరిగి అదే పద్దులో మేయర్‌గా తన సొంత నిధుల నుంచి జీవీఎంసీకి చెల్లించినట్లు వెల్లడించారు. ఈ విషయంలో జీవీఎంసీ నిధులు దుర్వినియోగం జరగలేదని ఆమె స్పష్టం చేశారు.

### విశాఖ డీఎంహెచ్‌వోగా విజయలక్ష్మి


విశాఖ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి

సాక్షి, విశాఖపట్నం: ఉమ్మడి విశాఖలోని మూడు జిల్లాలకు డీఎంహెచ్‌వోలను నియమించారు. ఈ మేరకు శుక్రవారం వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం డీఎంహెచ్‌వోగా పని చేస్తున్న డాక్టర్ విజయలక్ష్మిని మళ్లీ విశాఖ జిల్లాలో కొనసాగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని జీజీహెచ్ ఆస్పత్రిలో సీఎస్ ఆర్ఎంగా పని చేస్తున్న డాక్టర్ హేమంత్‌ని అనకాపల్లి జిల్లా డీఎంహెచ్‌వోగా, విజయనగరం అడిషనల్ డీఎంహెచ్‌వోగా పని చేస్తున్న డాక్టర్ ఎల్.రామ్మోహన్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా డీఎంహెచ్‌వోగా నియమించారు.

# పదో తరగతి విద్యార్థిపై దాడి

- పరీక్ష రాసి బయటకు వస్తుండగా ఘటన
- దాడి చేసింది దండుపాళ్యం బ్యాచ్ అని అనుమానం


కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న అరవింద్

అల్లిపురం(విశాఖ దక్షిణ): పట్టపగలు ఒంటి గంట సమయంలో పదో తరగతి పరీక్ష రాసి వస్తున్న ఓ విద్యార్థిపై వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో కొందరు కత్తులతో దాడికి పాల్పడిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. బాధితుడు అరవింద్, అతని తల్లి అనిత, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెల్లివీధికి చెందిన కోన అరవింద్(17) పాత బస్టాండ్ కోటవీధి జంక్షన్‌లోని క్వీన్ మేరీ స్కూల్‌లో పదో తరగతి పరీక్షలు రాస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పరీక్ష రాసి స్కూల్ నుంచి బయటకు వస్తుండగా అరవింద్‌పై దండుపాళ్యం గ్రూపుకు చెందిన దోని సతీష్ అలియాస్ గసగసాలు అనే రౌడీషీటర్ మరికొంత మందితో కలసి బ్లేడ్లు, కత్తులతో దాడికి పాల్పడ్డారు. విచక్షణారహితంగా దాడి చేయడంతో బాధితుడు అక్కడి నుంచి నేరుగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులను రక్షణ కోరాడు. దీంతో పోలీసులు అరవింద్‌ను ఆటో ఎక్కించి ఇంటికి పంపించేశారు. అయితే రక్తస్రావం ఎక్కువ కావడంతో ఇంట్లో కళ్లు తిరిగి పడిపోయాడు. బాధితుడిని ఆయన తల్లి కేజీహెచ్‌కు తరలించి, చికిత్స అందజేశారు. ఈ మేరకు బాధితుడు తల్లి అనిత మాట్లాడుతూ గాయాలతో రక్షణ కోసం పోలీసుల వద్దకు వెళ్తే ఇంటికి పంపించేశారని ఆరోపించారు. దీనిపై వన్‌టౌన్ సీఐ వెంకటనారాయణను వివరణ కోరగా అలాంటిదేమి లేదని, బాధితుడిని హెడ్ కానిస్టేబుల్‌ను తోడిచ్చి ఆస్పత్రికి పంపించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

**పాత కక్షలే కారణమా..**

ఈ దాడికి పాత కక్షలే కారణమని బాధితుడు తల్లి తెలిపారు. గతంలో దండుపాళెం బ్యాచ్‌కు చెందిన దోణి సతీష్ అలియాస్ గసగసాలు, వాసుపల్లి చిన్న అలియాస్ ఎలకడు, విస్కీ గంజాయి విక్రయించాలని వేధించేవారని, అలా చేయకపోతే మోకాళ్లు వేయించి, ఫోన్, డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసేవారని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై అడగడానికి వెళ్లిన తన భర్త ఎల్లాజీపై కూడా దాడికి పాల్పడ్డారన్నారు. దీంతో తన భర్తతో పాటు ఇద్దరు కుమారులు అరవింద్, అబికుమార్‌లతో పాటు తొమ్మిది మందిపై కేసులు పెట్టారని, పోలీసులు అరెస్ట్ చేయటంతో బెయిల్‌పై వచ్చారన్నారు. పెద్ద బ్బాయి అరవింద్ పదో తరగతి పరీక్షలు రాస్తుంటే తోడుగా వెళ్లానని, కానీ కానిస్టేబుల్ తనను ఇంటికి పంపించేశారని తెలిపారు. ఈ క్రమంలో తన కుమారుడిపై దాడికి పాల్పడ్డారని, తాము బతకలేకపోతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.


**సాక్షి ఉద్యోగ అవకాశాలు**

**శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్, తిరుపతి**

**ఉద్యోగ నియామక ప్రకటన**

మా సంస్థ అయిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ తిరుమల తిరుపతి దేవస్థానముతో కుదుర్చుకున్న అంగీకారపత్రం (అగ్రిమెంట్) ఆధారంగా, విశాఖపట్నం నందు గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయము నందు మా కార్పొరేషన్ ద్వారా పొరుగు సేవల ప్రాతిపదికన ఉద్యోగం చేయుటకు, అర్చక, పరిచారిక, వేదపారాయణదార్లు, పోటు, మేళం సిబ్బంది నియామకం కొరకు 21.05.2022 తారీఖున వాక్ ఇన్ సెలెక్షన్ నిర్వహిస్తున్నది. అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు హాజరు కాగలరు. పూర్తి వివరములకు http://slsmpc.in/అను మా కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో చూడగలరు.

Chief Executive Officer



**ఫారం A**

**బహిరంగ ప్రకటన**

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంకరప్సీ బోర్డ్ ఆఫ్ ఇండియా)

(ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 6 క్రింద )

మెసర్స్ అపెక్స్ మెడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్స్‌కు గమనిక నిమిత్తం

సంబంధిత వివరాలు

| | | |
|---|---|---|
| 1 | కార్పొరేట్ డెటార్ పేరు | మెసర్స్ అపెక్స్ మెడోస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేషన్ తేది | 13-04-2007 |
| 3 | కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేట్ అయిన/నమోదైన అథారిటీ | కంపెనీల చట్టం1956, ROC-విజయవాడ |
| 4 | కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నం./ లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నం. | U45400AP2007PTC053586 |
| 5 | కార్పొరేట్ డెటార్ యొక్క రిజిస్టర్డ్ ఆఫీస్ మరియు ప్రిన్సిపల్ ఆఫీస్ (ఏదైనా ఉంటే) దాని చిరునామా | సర్వే నం. 104/2, SBT హోటల్ ఎదురుగా, N.H.5, గాజువాక, విశాఖపట్నం, ఆం.ప్ర.- 530026, ఇండియా |
| 6 | కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది | IBCలోని సెక్షన్ 9 క్రింద ఉత్తర్వు తేది21-03-2022 |
| | | ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌చే ఉత్తర్వు స్వీకరణ తేది-22-03-2022 |
| | | ఉత్తర్వు రద్దు చేసిన తేది(నోట్-1 రిఫర్ చేయండి)-25-03-2022 |
| | | రద్దు చేసిన ఉత్తర్వు తొలగించిన తేది(నోట్-1 రిఫర్ చేయండి)-05-05-2022 |
| | | రద్దు చేసిన ఉత్తర్వు తొలగింపు స్వీకరణ తేది(నోట్-1 రిఫర్ చేయండి)-06-05-2022 |
| 7 | ఇన్‌సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రాసెస్ ముగిసేయబడే అంచనా తేది | 06-08-2022 |
| 8 | ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా పనిచేస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్ | ఇమ్మనేని ఈశ్వరరావు IBBI/IPA-001/IP-P01224/2018-19/11943 |
| 9 | బోర్డ్ వద్ద నమోదైన విధంగా ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ చిరునామా మరియు ఇ-మెయిల్ | 40-26-22, మొహిద్దీన్ స్ట్రీట్, BSNL ఎక్స్ఛేంజ్ ఎదురుగా లబ్బీపేట్, ఎం.జి.రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్-520010, ఇ-మెయిల్:ip.caier@gmail.com |
| 10 | ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్ | సంకల్ప్ రీస్ట్రక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 40-26-22, మొహిద్దీన్ స్ట్రీట్, BSNL ఎక్స్ఛేంజ్ ఎదురుగా లబ్బీపేట్, ఎం.జి.రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010, ఇ-మెయిల్:ip.apexmeadows@gmail.com |
| 11 | క్లెయిమ్‌ల దాఖలుకు చివరి తేది | 20-05-2022 |
| 12 | ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిశ్చయించిన, సెక్షన్ 21లోని ఉప సెక్షన్ (6A) లోని క్లాజ్ (b) క్రింద క్రెడిటార్లు ఎవరైనా ఉంటే వారి క్లాసులు | ఇంకా నిర్ణయించవలసి ఉంది |
| 13 | ఒక క్లాస్‌లో క్రెడిటార్ల యొక్క అధీకృత ప్రతినిధిగా పనిచేయడానికి గుర్తించబడిన ఇన్‌సాల్వెన్సీప్రొఫెషనల్స్ పేర్లు (ప్రతి క్లాస్‌లో మూడు పేర్లు) | ఇంకా నిర్ణయించవలసి ఉంది |
| 14 | (a) సంబంధిత ఫారాలు మరియు (b) అధీకృత ప్రతినిధుల వివరాలు లభించే ప్రదేశం | వెబ్‌లింక్: https://www.ibbi.gov.in/home/downloads భౌతిక చిరునామా : వర్తించదు |

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఆదేశించిన ప్రకారం మెసర్స్ అపెక్స్ మెడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ 21 మార్చి, 2022న ప్రారంభమైంది అందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

మెసర్స్ అపెక్స్ మెడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్లు రుజువుతో తమ క్లెయిమ్‌లను 20.05.2022న లేదా అలోగా ఎంట్రీ నంబర్ 10కి ఎదురుగా తెలిపిన చిరునామాలో గల ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలు చేయవలసిందిగా కోరడమున్నారు.

ఫైనాన్షియల్ క్రెడిటార్లు తమ క్లెయిమ్‌లను రుజువుతో ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా మాత్రమే దాఖలు చేయాలి. ఇతర క్రెడిటార్లు అందరూ స్వయంగా, పోస్టుద్వారా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా రుజువుతో క్లెయిమ్‌లను దాఖలు చేయవచ్చును.

తప్పుడు లేదా తప్పులేని పట్టించే క్లెయిమ్ రుజువులు దాఖలు చేస్తే పెనాల్టీలు విధించబడును.

గమనిక-1: కార్పొరేట్ డెటార్ యొక్క సస్పెండ్ చేయబడిన మేనేజ్‌మెంట్ 21.03.2022 తేదీన గౌరవనీయ NCLTవారి ఉత్తర్వులను రద్దుచేయవలసిందిగా కోరుతూ ఒక IA (IBC)/33/2022ను దాఖలు చేసారు. సదరు ఇంటెరిమ్ ఆర్డర్ 25.03.2022న గౌరవనీయ NCLT వారిచే ఆమోదించబడింది. సదరు IA (IBC)/33/2022ను రద్దు చేస్తూ తుది ఉత్తర్వు జారీచేయబడింది. కావున CIRP కొనసాగుతున్నట్లు భావించబడును.

తేది: 07.05.2022
ప్రదేశం: విజయవాడ

సం/- ఇమ్మనేని ఈశ్వరరావు
IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943

## మూసేసిన వాటితోనూ ముప్పు



అరకులోయ మండలంలో తవ్వకాలు నిలిపేసిన నల్లరాయి క్వారీలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. పద్మాపురం పంచాయతీ కేంద్రంలో నల్లరాయి క్వారీలున్నాయి. రెండు దశాబ్దాలుగా తవ్వకాలు చేపట్టిన ఆ ప్రాంతంలో ప్రస్తుతం పనులు నిలిపేశారు. కొండతో పాటు భూమి కింద భాగాన్ని తవ్వి రాతిని తీసే జాగ్రత్తలు పాటించకుండా వదిలేశారు. ప్రస్తుతం ఈ క్వారీల్లో నడుము లోతు వర్షం నీరు చేరింది. పద్మాపురం నుంచి రణజిల్లెడ జలపాతం, చినలబుడు పంచాయతీలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఈ క్వారీలు ఉండటంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. చిన్నారులు, వాహనదారులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ఇక్కడ ప్రమాదాలు జరుగుతాయి. అధికారులు స్పందించి వీటిని మూసివేయించాలని స్థానికులు కోరుతున్నారు.

– అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే

## క్వారీల్లో మరణ మృదంగం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

**పొట్ట కూటి కోసం కాయకష్టం చేసుకుంటున్న శ్రమజీవుల బతుకులు అర్ధాంతరంగా ముగిసిపోతున్నాయి. తెల్లవారింది మొదలు క్వారీలో కొండలను పిండి చేస్తున్న వారి జీవితాలు అక్కడే తెల్లారిపోతున్నాయి. క్వారీల్లో పేలుళ్లు, ఇతర తవ్వకాల చేసే సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం కూలీల పాలిట ప్రాణాంతకంగా మారుతోంది.**



ప్రమాద వివరాలు సేకరిస్తున్న గ్రామీణ పోలీసులు( దాచినచిత్రం)

■ విగత జీవులుగా మారుతున్న కార్మికులు

■ వరస ప్రమాదాలతో కుటుంబాలు ఛిన్నాభిన్నం

అనకాపల్లి మండలంలో 300కి పైగా క్వారీలు ఉన్నాయి. 15కి పైగా క్రషర్స్ ఉన్నాయి. వీటిలో 3 వేలమందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. క్వారీల్లో పేలుళ్ల, తవ్వకాలు చేసే సమయంలో పర్యవేక్షణ కొరవడటంతో ప్రమాదాలు పరిపాటిగా మారాయి. కార్మికులు పనివేళల్లో రక్షణ సామగ్రిని పెట్టుకోవడం లేదు. కొండమీదకు వాహనాలను ఎక్కించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించడం లేదు. చాలా వరకు క్వారీలకు బోర్ బ్లాస్టింగ్‌కి అనుమతులు లేవు. అయినా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. చెన్నైలో రెండు కంపెనీలకు లైసెన్స్ ఉందని, వారి పర్యవేక్షణలో బ్లాస్టింగ్‌లు చేస్తున్నామని చెబుతున్నారు. వాస్తవ పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంటోంది. పేలుళ్లు నిపుణులతో కాకుండా స్థానిక కార్మికులతో చేయిస్తున్నారు. ఇది కార్మికులను మృత్యుముఖంలోకి నెడుతోంది. మార్చి 18న మామిడిపాలెంలో, 20న మార్టూరులో జరిగిన క్వారీ ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. బ్లాస్టింగ్ చేస్తున్న సమయంలో ఒకరు, డ్రిల్లింగ్ చేస్తున్న సమయంలో మరో కార్మికుడు మృతి చెందడంతో వీరి కుటుంబాల్లో తీవ్ర విషాదం అలముకుంది. ఏప్రిల్‌లో మార్టూరులోని క్రషర్‌లో తిరుగుతున్న బెల్టులో చేయిపడి మరో కార్మికుడు మృతిచెందాడు. ఇలా వరస మరణాలు కలవర పెడుతున్నాయి.

### శాఖల మధ్య సమన్వయలోపం

క్వారీల్లో నిబంధనల అమలుపై పోలీస్, గనులశాఖ, రెవెన్యూ ఇలా అందరు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. కానీ శాఖల మధ్య సమన్వయ లోపంతో పర్యవేక్షణ కొరవడుతోందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అనకాపల్లి జిల్లా కేంద్రంగా మారిన పరిస్థితుల్లో అధికారులు స్థానికంగానే పర్యవేక్షించే వీలుంటుంది. క్వారీల్లో భద్రత ఏర్పాట్లపై దృష్టి సారించాలని కార్మికులు కోరుతున్నారు.

### నోటీసులు ఇచ్చాం



క్వారీల్లో పనిచేసే కార్మికుల భద్రతపై దృష్టి పెట్టాలని జిల్లాలోని అన్ని క్వారీలు, క్రషర్ల యజమానులకు నోటీసులు జారీచేశాం. కార్మికులకు బీమా సంబంధిత యజమానే చెల్లించాలి. ఒక్కోసారి ప్రమాదాల్లో కార్మికుల ప్రాణాలు పోతున్నాయి.. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని యజమానులను సూచించాం. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– సుబ్బారాయుడు, మైన్స్ ఏడీ, అనకాపల్లి

### నిబంధనల అమలుపై దృష్టి పెట్టాం



క్వారీ యజమానులతో డీఎస్పీ సమావేశం పెట్టి కార్మికుల రక్షణపై చర్చించారు. నిబంధనలు పాటించాలని యజమానులకు సూచించాం. క్వారీల్లో ప్రమాదాలు అరికట్టేలా పోలీస్ పరంగా చర్యలు తీసుకుంటాం. క్వారీల్లో పాటిస్తున్న నిబంధనలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకుంటాం.

- సీహెచ్ నర్సింగరావు, అనకాపల్లి గ్రామీణ ఎస్సై

## నిర్మాణాలు వేగవంతం చేయండి



మాట్లాడుతున్న కలెక్టర్ రవిసుభాష్

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ రవిసుభాష్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ ఏడాది జులై 31కి గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు... ఆగస్టు 31కి రైతు భరోసా కేంద్రాలు పూర్తవ్వాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నిర్మాణ పనుల పురోగతిపై చర్చించాలన్నారు. సాంకేతికపరంగా గుర్తించిన సమస్యలు వెంటనే పరిష్కరించి ముందుకు వెళ్లాలన్నారు. నిర్మాణాలకు స్థలం, సామగ్రి అవసరమైతే ఉన్నతాధికారులను నేరుగా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ కె.వీరం నాయుడు, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఉత్పత్తులతో ఆదరణ

### విశాఖ డెయిరీని సందర్శించిన ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు



ఉప ముఖ్యమంత్రికి జ్ఞాపిక అందజేస్తున్న డెయిరీ ఛైర్మన్ తులసీరావు, వైస్ ఛైర్మన్ ఆనంద్

గాజువాక, న్యూస్‌టుడే : నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు విక్రయిస్తున్న విశాఖ డెయిరీకి ఆదరణ ఎక్కువని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఆయన డెయిరీని సందర్శించి కొత్తగా ఏర్పాటు చేసిన బేకరీ ఉత్పత్తుల ప్లాంట్‌ను ప్రారంభించారు. కొత్తప్లాంట్‌లో తయారయ్యే ఉత్పత్తుల కోసం గ్రామీణ జిల్లా అప్పలరాజుపురంలో 100 ఎకరాల్లో మొక్కజొన్న వేసేందుకు వీలుగా 83 మంది రైతులకు రూ.3వేల చొప్పున రాయితీ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రికి డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు, వైస్ ఛైర్మన్ ఆడారి ఆనంద్ ఆత్మీయ స్వాగతం పలికి, జ్ఞాపిక అందించి సత్కరించారు. కార్యక్రమంలో డెయిరీ ఎండీ, పాలక వర్గం సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### మంత్రికి రేషన్ డీలర్ల సత్కారం

మాడుగుల, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు శుక్రవారం ఆయన స్వగ్రామం తారువలో కలిశారు. సంఘం జిల్లా అధ్యక్ష, గౌరవాధ్యక్షులు దాడి సత్యనారాయణ, అనకాపల్లి నాయుడు, మునగపాక రామోహ్మహన రావు, సీహెచ్.వి.ఎన్ మూర్తి తదితరులు పాల్గొని సత్కరించారు.

## అర్ధరాత్రి వరకు ఏసీబీ తనిఖీలు



బుచ్చెయ్యపేట తహసీల్దారు కార్యాలయంలో విచారణ చేస్తున్న ఏసీబీ అధికారులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: బుచ్చెయ్యపేట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అర్ధరాత్రి వరకు ఏసీబీ అధికారుల తనిఖీలు కొనసాగాయి. రెవెన్యూ అధికారులు, సిబ్బంది అవినీతిపై ఈ మండలం నుంచి అధికంగా ఫిర్యాదులు రావడంతో ఏసీబీ అదనపు ఎస్పీ షకీలా భాను ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టిన సంగతి తెలిసిందే. గురువారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు సుమారు 12 గంటల పాటు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయడానికి కొన్ని రికార్డులు, మ్యుటేషన్ దరఖాస్తులు స్వాధీనం చేసుకుని తమ వెంట తీసుకువెళ్లారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు గ్రామ సచివాలయాలు, మీసేవా కేంద్రాల ద్వారా ఎన్ని మ్యుటేషన్ అభ్యర్థనలు వచ్చాయి.. వాటిలో ఆమోదించినవి ఎన్ని? తిరస్కరించినవి ఎన్ని అనేదానిపై క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. సరైన కారణాలు లేకుండానే చాలా వరకు అభ్యర్థనలను తిరస్కరిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ప్రధానంగా వాటిపై దృష్టిసారించి విచారణ చేస్తున్నారు. సంబంధిత దరఖాస్తుదారులకు ఫోన్లు చేసి వివరాలు తెలుసుకుంటున్నారు. సిబ్బంది డబ్బు డిమాండ్ చేశారా..! అని ఆరా తీస్తున్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో కొంతమంది అనధికార వ్యక్తులను పెట్టుకుని పనులు చేయించుకోవడం, వారి అవినీతి అక్రమాలపైనా దర్యాప్తు చేస్తున్నారు. మొత్తం ఈ వ్యవహారంలో ఎవరిపైన ఉచ్చు బిగుస్తుందోనని రెవెన్యూ వర్గాల్లో గుబులు మొదలైంది. రెవెన్యూ సిబ్బంది అవినీతిపై ఏసీబీ అధికారులు సరైన ఆధారాలతో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే కొందరిపై వేటు పడే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు.

## 'విశాఖ తెదేపా ఎమ్మెల్యేలతో చంద్రబాబు రాజీనామా చేయించాలి'



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ పరిపాలన రాజధాని వద్దు.. అమరావతే ముద్దు అంటే తక్షణమే చంద్రబాబు విశాఖలో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ 'బాదుడే బాదుడు' పేరుతో విశాఖలో పర్యటించిన చంద్రబాబు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం ఎక్కడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. 'బాధల్లో బాధలు' అన్నట్లుగా ఆయన పర్యటన సాగిందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో నాలుగు అసెంబ్లీ సీట్లు, సుమారు 40 మంది తెదేపా కార్పొరేటర్లు గెలిచినా ఆయన విశాఖపై విషం చిమ్ముతున్నారని, అమరావతిపై ఎందుకంత ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చూస్తుంటే చంద్రబాబు అడ్డు తగులుతున్నారన్నారు. నెడ్‌క్యాప్ ఛైర్మన్ కె.కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'వైకాపాను మరింత బలోపేతం చేసేలా కార్యాచరణ'



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మశ్రీ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అందరి సహకారంతో అనకాపల్లి జిల్లాలో వైకాపాను మరింత బలోపేతం చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వైకాపా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. అనకాపల్లి వైకాపా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 8వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు అనకాపల్లిలోని ఎన్టీఆర్ క్రీడామైదానంలో పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందన్నారు. దీనికి ముఖ్య అతిథిగా వైకాపా ప్రాంతీయ సమన్వయకర్త తితిదే ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రులు రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విచ్చేస్తారన్నారు. అదే రోజు పార్టీ జిల్లా అధ్యక్షునిగా తాను బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. గత ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు శాసనసభా స్థానాలతోపాటు ఎంపీ స్థానం వైకాపా కైవసం చేసుకుందని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లోనూ అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులే విజయం సాధించేలా అందరి సహకారంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. మే 11 నుంచి గడపగడపకు వైకాపా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా, మండల, గ్రామ కమిటీలను ఏర్పాటుచేసి రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. రూ.1.36 లక్షల కోట్లతో సంక్షేమ పథకాలు, లక్ష కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది విషప్రచారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్టేలా పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. సమావేశంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, పిసినికాడ సర్పంచి యల్లపు రమేష్, వైకాపా నాయకులు శంకరరావు, గైపూరి రాజు పాల్గొన్నారు.

## పులి జాడకు సీసీ కెమెరాల ఏర్పాటు



పులి సంచరిస్తుందన్న అనుమానిత ప్రాంతంలో అమర్చుతున్న సీసీ కెమెరా

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి మండలం మారేపల్లి సమీపంలోని పైలా ప్రసాదరావు వ్యవసాయ క్షేత్ర పరిసరాల్లో పులి సంచరిస్తున్న ఆనవాళ్లు కనిపించడంతో అటవీశాఖ మరింత అప్రమత్తమైంది. అది ఏ ప్రాంతం నుంచి వస్తుందో తెలుసుకోడానికి శుక్రవారం మధ్యాహ్నం మూడు రహస్య ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చారు. ఇది ఎటువైపు నుంచి వచ్చినా ఇందులో నమోదవుతుంది. వాకపల్లి పరిసరాల్లో పులి సంచరించడం తాము చూశామంటూ కొంతమంది రైతులు చెప్పడంతో దేవరాపల్లి అటవీ అధికారి బి.రామకృష్ణ శుక్రవారం సాయంత్రం ఆ గ్రామానికి వెళ్లారు. రైతులు చెప్పిన ప్రాంతంలో దాని ఆచూకీ కోసం తిరిగారు. ప్రజలు అప్రమత్తంగా ఎలా ఉండాలో సూచించారు.

## 'జనసేనతో సుస్థిరపాలన'

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జనసేన అధికారంలోకి వస్తేనే సుస్థిర పాలన సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. పేట మండలం పీఎల్ పురంలో జనసైనికులు ఏర్పాటు చేసిన జెండా అవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయకులు గెడ్డం బుజ్జి అధ్యక్షతన ఏర్పాటైన సభలో సత్యనారాయణ మాట్లాడుతూ.. వైకాపా అధికారంలోకి వచ్చాక వ్యవస్థలన్నీ నాశనమయ్యాయన్నారు. సర్పంచుల అధికారాలను ప్రభుత్వమే కాలరాసిందని ఆరోపించారు. సర్పంచులను పక్కనపెట్టి వైకాపా నాయకులే గ్రామాల్లో పాలన సాగిస్తున్నారన్నారు. అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ జనాలకు ముద్దులు పెట్టి.. పన్నుల పేరుతో వాతలు పెడుతున్నారన్నారు. నాయకులు ముక్కా శ్రీనివాస్, బోడపాటి శివదత్, గెడ్డం చైతన్య, కన్నబాబు, పల్లి దుర్గారావు, సర్పంచులు సుజాత, అప్పలనర్స, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

### జిల్లాను క్రీడాహబ్‌గా తయారు చేస్తాం: ఎంపీ

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లాను క్రీడాహబ్‌గా తయారు చేస్తామని అనకాపల్లి ఎంపీ భీశెట్టి వెంకటసత్యవతి తెలిపారు. ఈనెల నాలుగు నుంచి వేసవి క్రీడా శిబిరాలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అచ్యుతకుమార్ శుక్రవారం ఎంపీని కార్యాలయంలో కలిశారు. నెలాఖరు వరకు జరిగే శిక్షణ శిబిరాల సమాచారాన్ని వివరించారు. క్రీడామైదానాలను చదును చేయడం, ఆట సామగ్రి కొనుగోలుకు సంబంధించిన అంశాలను చర్చించారు.

## ప్రభుత్వ చేతకానితనం వల్లే అత్యాచారాలు: తెదేపా



మాట్లాడుతున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు, నేతలు వంగలపూడి అనిత, గండి బాబ్జీ తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రభుత్వ చేతకానితనం వల్లే రాష్ట్రంలో అత్యాచార ఘటనలు, మహిళలపై దాడులు జరుగుతున్నాయని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. నర్సీపట్నంలో అత్యాచారానికి గురైన ఆరేళ్ల బాలికను మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్ ప్రసూతి విభాగంలో శుక్రవారం సాయంత్రం చేర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు వంగలపూడి అనిత, గండి బాబ్జీ, తెదేపా నాయకులు ఎంవీ ప్రణవ్‌గోపాల్, ఆరేటి మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద తదితరులతో కలిసి అయ్యన్నపాత్రుడు శుక్రవారం సాయంత్రం బాధిత బాలికను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కేజీహెచ్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ నర్సీపట్నంలో బాధితురాలికి వైద్యం అవసరం లేదని చెప్పారని, ఇప్పుడు కేజీహెచ్‌కు తీసుకొచ్చి చికిత్స అందిస్తున్నారన్నారు. నర్సీపట్నం కేంద్రంగా గంజాయి వ్యాపారం జోరుగా సాగుతోందని, దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దానికి మూలాలు ఆంధ్రలోనే ఉంటున్నాయన్నారు.

★ తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ ఆరేళ్ల బాలికపై అత్యాచారం జరగడం బాధాకరమన్నారు. వైద్యానికి సహకరించలేని స్థితిలో బాలిక ఉందన్నారు. గతంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకొని ఉంటే ఇటువంటి ఘటనలు పునరావృత్తమయ్యేవి కాదన్నారు. బాధితులకు నష్ట పరిహారం ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఆడపిల్లలకు రక్షణ కల్పించడం ముఖ్యమనే విషయం గుర్తించాలని పేర్కొన్నారు.

## బాబుకు ప్రజాదరణతో అమర్‌కు మతిభ్రమించింది: బుద్ధ

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర జిల్లాల్లో చంద్రబాబునాయుడుకు లభించిన ప్రజాదరణ చూసి మంత్రి అమర్‌నాథ్‌కు మతి భ్రమించిందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు విమర్శించారు. అనకాపల్లిలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెదేపా ప్రభుత్వ హయాంలో విద్యుత్తు ఛార్జీలు పెంచలేదని... ఎప్పుడూ కోతలు విధించలేదని గుర్తుచేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు దేశంలో మన రాష్ట్రంలోనే ఎక్కువగా ఉన్నాయని... దానికి రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న పన్నులే కారణమని పేర్కొన్నారు. జగన్ పాదయాత్ర సమయంలో తెదేపా హయాంలో అన్ని ధరలు పెరిగాయని చెప్పినప్పుడు అమర్ పక్కనే ఉన్నారని తెలిపారు. ఇప్పటి ధరలకు మంత్రి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తెదేపా ఆధ్వర్యంలో చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి రావడానికి భయపడిపోతున్నారన్నారు. నాయకులు కుప్పిల జగన్, మళ్ల గణేష్ పాల్గొన్నారు.

### హిందుస్థాన్ జింక్‌పై సీబీఐ విచారణ?!

ఈనాడు, విశాఖపట్నం: హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ సంస్థలో పెట్టుబడుల ఉపసంహరణ ఉల్లంఘనలపై సీబీఐ విచారణ మొదలుపెట్టిందనే ప్రచారం ఉత్కంఠ రేకెత్తిస్తోంది. జింక్‌లో 2002లో 26 శాతం పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది. దానిపై 'నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆఫీసర్స్ అసోసియేషన్(ఎన్.సి.ఒ.ఎ.) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఉపసంహరణ ప్రక్రియలో చోటుచేసుకున్న కొన్ని ఉల్లంఘనలను, ఫలితంగా కేంద్ర ఖజానాకు జరిగిన నష్టాన్ని ఆ ఫిర్యాదులో వివరించింది. విచారణ చేసిన జస్టిస్ ధనంజయ చంద్రచూడ్, జస్టిస్ బి.వి.నాగరత్నల ధర్మాసనం ఉపసంహరణ ప్రక్రియపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. 20 ఏళ్ల తరువాత జింక్‌కు సంబంధించిన విచారణ జరిగే పరిస్థితి రావడం ప్రభుత్వ రంగ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. సంస్థ విలువను సరిగా లెక్క కట్టలేదన్నది ఎన్.ఎ.సి.ఒ. అధికారులు ప్రధాన ఆరోపణ. దర్యాప్తు వివరాలు మూడు నెలలకు ఒకసారి కోర్టుకు సమర్పించాలని నాటి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### కోరాపుట్ మార్గంలో విస్టాడోమ్ బోగీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికులు, పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాఖపట్నం-కోరాపుట్ మార్గంలో ఒక విస్టాడోమ్ బోగీని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ సతపతి తెలిపారు. ఈ బోగీ ఈ నెల 9 నుంచి 3 నెలల పాటు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. విశాఖపట్నం-కోరాపుట్(08546) రైలుకు ఈ నెల 9 నుంచి ఆగస్టు 8 వరకు ప్రతి సోమ, బుధ, శని వారాల్లో జత చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 10 నుంచి ఆగస్టు 9 వరకు ప్రతి మంగళ, గురు, ఆదివారాల్లో కోరాపుట్-విశాఖపట్నం(08545) రైలుకు జత చేయనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు గమనించి ఈ రైలు బోగీ సేవల్ని వినియోగించుకోవాలని కోరారు.

## వానొస్తే ఆసుపత్రి గతి ఇంతేనా..!

దేవరాపల్లి, న్యూస్‌టుడే

దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అధ్వానంగా తయారైంది. వర్షం పడితే చాలు భవనం అంతా కారిపోతోంది. నాడు-నేడు పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. విద్యుత్తు వైరింగ్ పనులు అసంపూర్తిగా వదిలేశారు. ఇరవై ఏళ్ల కిందట నిర్మించిన ఈ భవనం గోడలు బీటలు వారుతున్నా ఇంజనీరింగ్ అధికారులు అవేవీ పట్టించుకోలేదు. పాత భవనాన్నే ఆధునికీకరించడానికి ఏడాదిన్నర కిందట పనులు ప్రారంభించారు. ఆ పనులైనా పూర్తిచేశారా అంటే అదీ లేదు. ఈ ఆసుపత్రికి వైద్యం చేయించుకోవడానికి వచ్చే రోగులు ఇక్కడ పరిస్థితిని చూసి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కురిసిన ఈదురుగాలు వర్షానికి ఆసుపత్రి ఆవరణలో చెట్లు కూలాయి. ఆసుపత్రి భవనం కారిపోవడంతో వరండాతోపాటు ప్రసూతి వైద్య సేవలందించే గది అంతా వర్షం నీటితో నిండిపోయింది. ఇప్పటికైనా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ఆసుపత్రిలో వసతుల మెరుగుపై దృష్టి సారించాల్సి ఉంది.



వర్షం నీటితో చిత్తడిగా తయారైన ఆసుపత్రి వరండా



రోగి మంచానికి ఆనుకుని స్విచ్‌బోర్డు పరిస్థితి

## మహిళా సాధికారికతకు పెద్దపీట



కేజీహెచ్ వన్‌స్టాప్ సెంటర్ రిజస్టర్‌లో సంతకం చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళా సాధికారిత సాధించేందుకు సీఎం జగన్ పలు పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. నగర పర్యటనకు వచ్చిన ఆమె శుక్రవారం ఎమ్మెల్సీ వరుదు కల్యాణితో కలిసి కేజీహెచ్ ఆవరణలో ఉన్న వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలపై దాడులు, వేధింపులు, గృహహింస వంటి ఘటనలు నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శిశుగృహాలో పిల్లలకు చక్కటి వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగైందన్నారు. శిశు గృహ నుంచి ముగ్గురు పిల్లలు అదృశ్యమైన ఘటనపై విచారణ జరుగుతోందన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.


## శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్, తిరుపతి

### ఉద్యోగ నియామక ప్రకటన

మా సంస్థ అయిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ తిరుమల తిరుపతి దేవస్థానముతో కుదుర్చుకున్న అంగీకారపత్రం (అగ్రిమెంట్) ఆధారంగా, విశాఖపట్నం నందు గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయము నందు మా కార్పొరేషన్ ద్వారా పొరుగు సేవల ప్రాతిపదికన ఉద్యోగం చేయుటకు, అర్చక, పరిచారిక, వేదపారాయణదార్లు, పోటు, మేళం సిబ్బంది నియామకం కొరకు 21.05.2022 తారీఖున వాక్ ఇన్ సెలెక్షన్ నిర్వహిస్తున్నది. అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు హాజరు కాగలరు. పూర్తి వివరములకు http://slsmpc.in/అను మా కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో చూడగలరు.

Chief Executive Officer

### ఫారం ఎ
### బహిరంగ ప్రకటన

(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్‌రప్ట్సీ బోర్డ్ ఆఫ్ ఇండియా ( కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)

మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్స్ దృష్టికి తెచ్చుటకు

#### సంబంధిత వివరాలు

| | |
|---|---|
| 1. కార్పొరేట్ డెటార్ పేరు | మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2. కార్పొరేట్ డెటార్ యొక్క స్థాపన తేది | 13/4/2007 |
| 3. కార్పొరేట్ డెటార్ ఈ అథారిటీ క్రింద స్థాపించబడినది/ రిజిస్టరైనది | కంపెనీల రిజిస్ట్రార్ చట్టం 1956, ఆర్‌ఒసి- విజయవాడ |
| 4. కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు సంఖ్య / పరిమిత రుణబాధ్యత గుర్తింపు సంఖ్య | U4500AP2007PTC053586 |
| 5. కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయ చిరునామా (ఏదేని ఉంటే) | ఎస్ నెం.104/2, ఎస్.బి.టి. హోటల్ ఎన్.హెచ్.5, గాజువాక, విశాఖపట్నం, ఎపి 530026 ఐఎన్. |
| 6. కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది | ఐబిసి యొక్క సెక్షన్ 9 క్రింద ఉత్తర్వు తేది- 21-3-2022<br>ఇంటరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌చే ఉత్తర్వు స్వీకరణ తేది- 22-3-2022<br>ఉత్తర్వును రద్దు చేయు తేది (గమనిక -1 చూడండి)- 25-3-2022<br>ఉత్తర్వు రద్దు తొలగింపు తేది (గమనిక -1 చూడండి)- 5-5-2022<br>ఉత్తర్వు రద్దు తొలగింపు స్వీకరణ తేది (గమనిక -1 చూడండి)- 6-5-2022 |
| 7. ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది | 6-8-2022 |
| 8. ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరించే ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం. | ఇమ్మనేని ఈశ్వర రావు<br>ఐబిబిఐ/ఐపిఎ–001/ఐపి–పి01224/2018–19/11943 |
| 9. బోర్డువద్ద రిజస్టరైనవిధంగా ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్ | 40-26-22, మొహిద్దిన్ వీధి, బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజి ఎదురుగా, లబ్బీపేట్, ఎంజి రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 520010,<br>ఇమెయిల్: ip.caier@gmail.com |
| 10. ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తరప్రత్యుత్తరాలకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్ | సంకల్ప్ రీస్ట్రక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 40-26-22, మొహిద్దిన్ వీధి, బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజి ఎదురుగా, లబ్బీపేట్, ఎంజి రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 520010, ఇమెయిల్: ip.apexmeadows@gmail.com |
| 11. క్లెయిమ్‌ల దాఖలుకు చివరి తేది: | 20-5-2022 |
| 12. ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించబడిన, సెక్షన్ 21యొక్క సబ్‌సెక్షన్ (6ఎ) యొక్క క్లాజ్ (బి) క్రిందగల ఎవరేని క్రెడిటార్ల శ్రేణులు | నిర్ధారించబడవల్సియున్నది |
| 13. ఒక శ్రేణిలో క్రెడిటార్ల అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించబడిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ పేర్లు (ఒక్కో శ్రేణికి మూడు పేర్లు) | ఇంకను గుర్తించబడవల్సియున్నది |
| 14. అధీకృత ప్రతినిధుల (ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) వివరాల లభ్యత: | వెబ్ లింక్: https://www.ibbi.gov.in/home/downloads<br>భౌతిక చిరునామా: వర్తించదు |

మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌ను ప్రారంభించవల్సిందిగా 21 మార్చి 2022న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఆదేశించినదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఎంట్రీ నెం. 10 కెదురుగా తెలిపిన చిరునామా వద్ద 20-5-2022న లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలు చేయవల్సిందిగా మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్స్‌ను ఇందుమూలముగా కోరడమైనది. ఫైనాన్షియల్ క్రెడిటార్లు రుజువుతో తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ పద్ధతిలో మాత్రమే దాఖలు చేయవలెను. ఇతర క్రెడిటార్లందరూ రుజువుతో క్లెయిమ్‌లను స్వయంగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో దాఖలు చేయవలెను.

అసత్యపు లేదా తప్పుదోవపట్టించే క్లెయిమ్ రుజువుల దాఖలు అనేది జరిమానాలకు దారితీస్తుంది.

**గమనిక- 1:** 21-3-2022వ తేదీనాటి గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి యొక్క ఉత్తర్వులను రద్దు చేయవల్సిందిగా కోరుతూ ఒక ఐఎ (ఐబిసి)/33/2022ని కార్పొరేట్ డెటార్ యొక్క సస్పెండైన యాజమాన్యం దాఖలు చేసింది మరియు ఈ విషయమై 25-3-2022న గౌరవనీయ ఎన్‌సిఎల్‌టిచే ఒక మధ్యంతర ఉత్తర్వు జారీచేయబడినది. సదరు ఐఎ (ఐబిసి)/33/2022ను కొట్టివేస్తూ ఒక తుది ఉత్తర్వు జారీచేయబడినది. కావున సిఐఆర్‌పి కొనసాగుతున్నదిగా భావించడమైనది.

తేది : 7–5–2022, సం/– ఇమ్మనేని ఈశ్వర రావు

ప్రదేశం: విజయవాడ IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943


హుకుంపేటలో రంగులు రాసుకుంటున్న విద్యార్థులు

## ముగిసిన పది పరీక్షలు

పాడేరు/పట్టణం, హుకుంపేట న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా పది పరీక్షలు శుక్రవారంతో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఆయా కేంద్రాల్లో 10,554 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పర్యవేక్షకులుగా డీఈవో రమేష్ వ్యవహరించారు. పాడేరులోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో 850 మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా.. 848 మంది రాసినట్లు ఎంఈఓ సీహెచ్ రమాదేవి తెలిపారు. హుకుంపేట మండలం 648 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. చివరి పరీక్ష రోజు విద్యార్థులు ఆనందంగా ఒకరిపై ఒకరు రంగులు రాసుకుంటూ వీడ్కోలు చెప్పుకొన్నారు.

మోతుగూడెం, ఎటపాక: మోతుగూడెం, డొంకరాయిలో పరీక్షా కేంద్రాలను ఎస్సైలు వాసంశెట్టి సత్తిబాబు, నరసింహమూర్తి పరిశీలించారు. ఎటపాక మండలం గౌరిదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాల, కొత్తూరు నారాయణపురం కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ రామచంద్రరావు తనిఖీ చేశారు.

### పుట్టెడు దుఃఖంలో పరీక్షకు హాజరు



రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: పుట్టెడు దుఃఖంలోనూ పది పరీక్షకు హాజరైంది గిరిజన బాలిక. చెరుకుంపాలెం పంచాయతీ మిరియాలవీధికి చెందిన కుంజం అబ్బాయిదొర కుమార్తె స్రవంతి రాజవొమ్మంగి గురుకుల బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఈ నెల 3న అబ్బాయిదొర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ నాలుగో తేదీన మృతి చెందారు. ఐదో తేదీన మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. అప్పటివరకు ఈ విషయాన్ని స్రవంతికి తెలియనివ్వలేదు. గురువారం ఆమెను గ్రామానికి తీసుకెళ్లి తండ్రి మృతదేహాన్ని చూపించారు. అంత్యక్రియల్లోకన్నీరుమున్నీరుగా విలపించింది. శుక్రవారం బాధను దిగమింగుకుని పరీక్షకు హాజరైంది.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం


పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

పాడేరు పట్టణం, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పాడేరు పట్టణ పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్థానిక జూనియర్ కళాశాలలో 523 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా మొదటి రోజు 44 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సీహెచ్ రమాదేవి తెలిపారు. గురుకుల కళాశాల కేంద్రంలో 486 విద్యార్థులు రావాల్సి ఉండగా.. 456 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వసంతరావు తెలిపారు.. స్థానిక జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రం వద్ద తాగునీటి సౌకర్యం కల్పించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు లేకపోవడంతో ఉక్కపోతతో అవస్థలకు గురయ్యారు. గురుకులం విద్యార్థినులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. పరీక్ష ప్రశ్నపత్రాలను ఎటువంటి భద్రత లేకుండా చీఫ్ సూపరింటెండెంట్ రమాదేవి ద్విచక్రవాహనంపై తీసుకురావడం గమనార్హం.

హుకుంపేట: స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలకు మొత్తం 327 మంది విద్యార్థుల్లో 9 మంది రాలేదని కళాశాల ప్రిన్సిపల్ సింహాద్రినాయుడు పేర్కొన్నారు.


మారేడుమిల్లిలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలులోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 415 మంది హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ రాము నాయక్, డీవో సత్యవతి, కస్టోడియన్ రమేష్‌నాయుడు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేషనల్‌కు సంబంధించి 458మంది విద్యార్థులకు 418 మంది హాజరయ్యారని తెలిపారు.

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలో 259 మంది విద్యార్థులు హాజర కావాల్సి ఉండగా, 211 మంది మాత్రమే హాజరైనట్లు ప్రిన్సిపల్ పి. సలీంఖాన్ తెలిపారు.



పాడేరు పట్టణంలోని శ్రీ లక్ష్మీప్రసన్న ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న పాంగి అనూష గురువారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదానికి గురైంది. దీంతో ఆమె కుడిచేతికి గాయాలయ్యాయి. కట్టుతోనే పరీక్షకు హాజరైంది.

చింతపల్లి గ్రామీణం: చింతపల్లిలో 603 మందికి గాను 506 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, 97మంది హాజరు కాలేదని ప్రిన్సిపల్ శివకుమార్ తెలిపారు.

రంపచోడవరం: రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 366 మంది, గురుకుల బాలుర పాఠశాలలో 166 మంది పరీక్ష రాశారు.


పరీక్షలు రాసేందుకు బిడ్డతో వస్తున్న గిరి మహిళ

వరరామచంద్రాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 94 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 89 మంది మాత్రమే హాజరయ్యారు.

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 283 మంది విద్యార్థులకు గాను 261 మంది హాజరుకాగా 22 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ విజయ మోహన రావు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ సుబ్రహ్మణ్య ఆచారి పరిశీలించారు.

చింతూరు, న్యూస్‌టుడే: చింతూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీఆర్‌లో 324 మంది పరీక్షలకు హాజరు కావల్సి ఉండగా 281 మంది పరీక్ష రాశారు.

## భారీ వర్షంతో రహదారులు జలమయం


గురుకుల పాఠశాలలో ధ్వంసమైన రేకులు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరులో శుక్రవారం భారీ వర్షం కురిసింది. సుమారు గంటపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ప్రధాన రహదారులపై వర్షపునీరు చేరింది. ప్రధాన రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో నీరంతా రోడ్డుపైకి వచ్చింది.

### పాఠశాల పైకప్పు ధ్వంసం

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో గురువారం రాత్రి వీచిన ఈదురుగాలులకు బడి పైకప్పు లేచిపోయింది. దీంతో ఐదో తరగతి చదువుతున్న బాలయోగికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే పాఠశాల యాజమాన్యం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడినుంచి రాజమహేంద్రవరం ఆసుపత్రికి పంపించారు. ఇటీవల నాడు-నేడు ద్వారా డార్మెటరీ భవన నిర్మాణంలో నాణ్యత లోపించడంతో ఈదురుగాలులకు పైకప్పు లేచిపోయిందని పలువురు విమర్శిస్తున్నారు.

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: వర్షానికి మారేడుమిల్లి నుంచి భద్రాచలం వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిపై భారీ చెట్లు పడిపోయాయి. దీంతో వాహనాల రాకపోకలు, విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జంగిల్‌స్టార్ నేచర్ క్యాంపు సమన్వయకర్త ఆమర్తి వీరబాబు చొరవతో గిరిజనులు కూలిన చెట్లను నరికి రహదారికి అడ్డు లేకుండా తొలగించారు. విద్యుత్తు అంతరాయంతో ఇబ్బందులు పడుతున్నారు.


మారేడుమిల్లి- భద్రాచలం రహదారిలో కూలిన చెట్లను తొలగిస్తున్న గిరిజనులు

### చిత్తడిగా మారిన అరకు సంత

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకు సంతబయలులో శుక్రవారం భారీ వర్షం కురిసింది. ఉరుములు, ఈదురు గాలులతో కూడిన వర్షంతో గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. అరకులో సంత ప్రదేశం బురదమయంగా మారడంతో నిత్యావసర సరకుల కొనుగోలుకు దుకాణాల్లో చేరుకోవడానికి అపసోపాలు పడ్డారు.

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎన్ఆర్‌పురం పరిధి దిగువ కోటపర్తి గ్రామానికి చెందిన జన్ని పోలయ్యకు చెందిన ఆవు, మేక పిడుగుపాటుకు మృతి చెందాయి. గురువారం మధ్యాహ్నం నుంచి వర్షం భారీగా కురవడంతో పశువులు మేతకు వెళ్లి ఇంటికి రాలేదని, సాయంత్రం వెతగ్గా మృతి చెంది ఉండటాన్ని గమనించిన రైతు జన్ని పోలయ్య అధికారులకు తెలియజేశారు. .


బురదమయంగా మారిన అరుకు వారపు సంత ఆవరణ


వనకొత్తూరులో ఈదురుగాలులకు ధ్వంసమైన ఇంటి పైకప్పు

పెదబయలు, డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మండలంలోని లింగేటి పంచాయతీ వనకొత్తూరు గ్రామంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి పూజారి శంకరరావు అనే గిరిజనుని ఇల్లు పైకప్పు పూర్తిగా ధ్వంసమైంది. అధికారులు సర్వేచేసి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గిరిజన ఉద్యోగ సాధనసమితి అధ్యక్షులు కర్జా వైకుమార్ కోరారు. డుంబ్రిగుడ మండలం రంగిలిసింగి పంచాయతీ కుజబంగి గ్రామంలో మూడు ఇళ్ల పైకప్పులు ధ్వంసమయ్యాయి. అరుకు పంచాయతీ కేంద్రంలో విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి. సర్పంచి శారద సంబంధిత విద్యుత్తుశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. సిబ్బంది చేరుకుని విద్యుత్తు తీగలను సరిచేశారు.

## విలువిద్యలో కాంస్య పతకం

పాడేరు, న్యూస్‌టుడే: స్థానిక మోదమాంబ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న పూడి యశస్వి రాష్ట్రస్థాయి అండర్-9 విలువిద్య పోటీల్లో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి ఆధ్వర్యంలో శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను బాలికతోపాటు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యశస్విని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. వ్యాయామ సంచాలకులు సింహాచలం, వ్యాయామ ఉపాధ్యాయులు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.


బాలికను అభినందిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్, పక్కన పాఠశాల సిబ్బంది

## గర్భిణులతో కిక్కిరిసిన జిల్లా ఆసుపత్రి


ప్రసవ విభాగంలో నమోదు చేయించుకుంటున్న గర్భిణులు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు జిల్లా ఆసుపత్రి ప్రసూతి విభాగం శుక్రవారం ఉదయం గర్భిణులతో కిక్కిరిసింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి గర్భిణులు వైద్య పరీక్షల నిమిత్తం పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇద్దరు గైనికాలజిస్టులు, ఇద్దరు మత్తు వైద్యులు అందుబాటులో ఉండడంతో ఇటీవల కాలంలో ఇక్కడ ప్రసవాలు పెరిగాయి. గతంలో నెలవారీ తనిఖీల కోసం మైదాన ప్రాంతాలకు వెళ్లే గర్భిణులు స్థానిక ఆసుపత్రికి రావడంతో రద్దీ ఎక్కువైంది. ఇదే సమయంలో గర్భిణులు విశ్రాంతి తీసుకునేందుకు సదుపాయాలు మెరుగుపర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## టీటీడీ ఛైర్మన్ రాక రేపు

పాడేరు, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఈ నెల ఎనిమిదో తేదీన పాడేరులో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. ఆరోజు పాడేరు కేంద్రంగా నిర్వహించనున్న పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వైకాపా జిల్లా అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి టీటీడీ ఛైర్మన్ వైవీసుబ్బారెడ్డితో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అమర్నాథ్‌లు హాజరు కానున్నారు. ి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

JOBS

Wanted Graphic Designer/ DM & SMM Experts/ DTP Operator/ Web Designer/ Content Developers & PRO. Best Package Offered. Freshers also please Contact Ph. No.: 9505927611.

### ఇన్‌ఛార్జుల నియామకం

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ అధికారిగా ప్రస్తుతం డీఎల్‌పీవోగా విధులు నిర్వహిస్తున్న పీఎస్ కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. డీఆర్‌డీఏగా పీడీగా వెలుగు ఏపీడీగా పనిచేస్తున్న మురళీకి తాత్కాలికంగా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. డ్వామా పీడీ పర్యవేక్షణ బాధ్యతను వాటర్‌షెడ్ పథకం అధికారులకు అప్పగించినట్లు సమాచారం.

**శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్, తిరుపతి**

**ఉద్యోగ నియామక ప్రకటన**

మా సంస్థ అయిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ తిరుమల తిరుపతి దేవస్థానముతో కుదుర్చుకున్న అంగీకారపత్రం (అగ్రిమెంట్) ఆధారంగా, విశాఖపట్నం నందు గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయము నందు మా కార్పొరేషన్ ద్వారా పొరుగు సేవల ప్రాతిపదికన ఉద్యోగం చేయుటకు, అర్చక, పరిచారిక, వేదపారాయణదార్లు, పోటు, మేళం సిబ్బంది నియామకం కొరకు 21.05.2022 తారీఖున వాక్ ఇన్ సెలెక్షన్ నిర్వహిస్తున్నది. అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు హాజరు కాగలరు. పూర్తి వివరములకు http://slsmpc.in/అను మా కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో చూడగలరు.

Chief Executive Officer

**ఫారం ఎ**

**బహిరంగ ప్రకటన**

(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్‌రప్టీ బోర్డ్ ఆఫ్ ఇండియా ( కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)

మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్స్ దృష్టికి తెచ్చుటకు

**సంబంధిత వివరాలు**

| | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ డెటార్ పేరు | మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2. | కార్పొరేట్ డెటార్ యొక్క స్థాపన తేది | 13/4/2007 |
| 3. | కార్పొరేట్ డెటార్ ఈ అథారిటీ క్రింద స్థాపించబడినది/ రిజిస్టరైనది | కంపెనీల రిజిస్ట్రార్ చట్టం 1956, ఆర్‌ఒసి- విజయవాడ |
| 4. | కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు సంఖ్య / పరిమిత ఋణబాధ్యత గుర్తింపు సంఖ్య | U4500AP2007PTC053586 |
| 5. | కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయ చిరునామా (ఏదేని ఉంటే) | ఎస్ నెం.104/2, ఎస్.బి.టి. హోటల్ ఎన్.హెచ్.5, గాజువాక, విశాఖపట్నం, ఎపి 530026 ఐఎన్. |
| 6. | కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది | ఐబిసి యొక్క సెక్షన్ 9 క్రింద ఉత్తర్వు తేది- 21-3-2022<br>ఇంటరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌చే ఉత్తర్వు స్వీకరణ తేది- 22-3-2022<br>ఉత్తర్వును రద్దు చేయు తేది (గమనిక -1 చూడండి)- 25-3-2022<br>ఉత్తర్వు రద్దు తొలగింపు తేది (గమనిక -1 చూడండి)- 5-5-2022<br>ఉత్తర్వు రద్దు తొలగింపు స్వీకరణ తేది (గమనిక -1 చూడండి)- 6-5-2022 |
| 7. | ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది | 6-8-2022 |
| 8. | ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరించే ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం. | **ఇమ్మనేని ఈశ్వర రావు**<br>**ఐబిబిఐ/ఐపిఎ-001/ఐపి-పి01224/2018-19/11943** |
| 9. | బోర్డువద్ద రిజిస్టరైనవిధంగా ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్ | 40-26-22, మొహిద్దీన్ వీధి, బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజి ఎదురుగా, లబ్బీపేట్, ఎంజి రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 520010,<br>**ఇమెయిల్: ip.caier@gmail.com** |
| 10. | ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తరప్రత్యుత్తరాలకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్ | సంకల్ప్ రీస్ట్రక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 40-26-22, మొహిద్దీన్ వీధి, బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజి ఎదురుగా, లబ్బీపేట్, ఎంజి రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 520010, **ఇమెయిల్: ip.apexmeadows@gmail.com** |
| 11. | క్లెయిమ్‌ల దాఖలుకు చివరి తేది: | 20-5-2022 |
| 12. | ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించబడిన, సెక్షన్ 21యొక్క సబ్‌సెక్షన్ (6ఎ) యొక్క క్లాజ్ (బి) క్రిందగల ఏవరేని క్రెడిటార్ల శ్రేణులు | నిర్ధారించబడవల్సియున్నది |
| 13. | ఒక శ్రేణిలో క్రెడిటార్ల అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించబడిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ పేర్లు (ఒక్కో శ్రేణికి మూడు పేర్లు) | ఇంకను గుర్తించబడవల్సియున్నది |
| 14. | అధీకృత ప్రతినిధుల (ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) వివరాల లభ్యత: | వెబ్ లింక్: https://www.ibbi.gov.in/home/downloads<br>భౌతిక చిరునామా: వర్తించదు |

మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌ను ప్రారంభించవల్సిందిగా 21 మార్చి 2022న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఆదేశించినదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఎంట్రీ నెం. 10 కెదురుగా తెలిపిన చిరునామా వద్ద 20-5-2022న లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలు చేయవల్సిందిగా మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్స్‌ను ఇందుమూలముగా కోరడమైనది. ఫైనాన్షియల్ క్రెడిటార్లు రుజువుతో తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ పద్ధతిలో మాత్రమే దాఖలు చేయవలెను. ఇతర క్రెడిటార్లందరూ రుజువుతో క్లెయిమ్‌లను స్వయంగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో దాఖలు చేయవలెను.

అసత్యపు లేదా తప్పుదోవపట్టించే క్లెయిమ్ రుజువుల దాఖలు అనేది జరిమానాలకు దారితీస్తుంది.

**గమనిక- 1:** 21-3-2022వ తేదీనాటి గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి యొక్క ఉత్తర్వులను రద్దు చేయవల్సిందిగా కోరుతూ ఒక ఐఎ (ఐబిసి)/33/2022ని కార్పొరేట్ డెటార్ యొక్క సస్పెండైన యాజమాన్యం దాఖలు చేసింది మరియు ఈ విషయమై 25-3-2022న గౌరవనీయ ఎన్‌సిఎల్‌టిచే ఒక మధ్యంతర ఉత్తర్వు జారీచేయబడినది. సదరు ఐఎ (ఐబిసి)/33/2022ను కొట్టివేస్తూ ఒక తుది ఉత్తర్వు జారీచేయబడినది. కావున సిఐఆర్‌పి కొనసాగుతున్నదిగా భావించడమైనది.

తేది : 7-5-2022, ప్రదేశం: విజయవాడ

సం/- ఇమ్మనేని ఈశ్వర రావు
IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943

### గ్రామాల్లో వేసవి శిబిరాలు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ఆసరా ఛారిటబుల్ సొసైటీ, గిరిబాల నేస్తం క్లబ్ ఆధ్వర్యంలో మన్యంలో పలు గ్రామాల్లో చిన్నారులకు వేసవిశిబిరాలు నిర్వహించనున్నట్లు గిరిబాలనేస్తం క్లబ్ జిల్లా కన్వీనర్ వీవీ జయ అన్నారు. వేసవి శిబిరాలకు సంబంధించి ప్రచార కరపత్రాలను అరకులోయలో శుక్రవారం ఆసరా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షురాలు సునీత, వీవీ జయ విడుదల చేశారు. హుకుంపేట, పెదబయలు, చింతపల్లి, డుంబ్రిగుడ, అనంతగిరి, అరకులోయ మండలాల్లో 40 గ్రామాల్లో శిబిరాలు ఈనెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. శిబిరాల నిర్వహణకు అవసరమైన పరికరాలు ఆసరా సొసైటీ అందించేందుకు ముందుకు రాగా చిన్నారులకు పది అంశాల్లో శిక్షణ అందించనున్నామన్నారు. ఏదైనా గ్రామం నుంచి ఆసక్తి గల అభ్యర్థులు శిక్షణ బాధ్యులుగా ముందుకు వస్తే అదనంగా ఆయా గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గిరిబాల నేస్త ప్రాంతీయ కన్వీనర్ నరేంద్ర, కృష్ణ, కుమారి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే చిన్నారుల దత్తత


చిన్నారుల్ని ఒళ్లో కూర్చోబెట్టుకుని సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ అనేక సంస్కరణలను తీసుకువచ్చారని, మహిళా సాధికారత కోసం బడ్జెట్‌లో అత్యధిక నిధులను కేటాయిస్తున్నారని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్‌అండ్‌బీ వద్ద ఉన్న శిశుగృహను ఆమె సందర్శించారు. చిన్నారులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా తీశారు. పోషకాహారం, మెనూను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల నుంచి గర్భిణీలు, బాలింతలు, ఇతర మహిళలు మొత్తం 6 లక్షల మందికి పోషకాహారం అందిస్తున్నామని, 29.5 లక్షల మంది చిన్నారులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించి ఆరోగ్యకరంగా ఉండేలా చూస్తున్నామన్నారు. రెండు రోజుల క్రితం శిశుగృహ నుంచి చిన్నారులు అదృశ్యమైన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ఏవిధంగా వారిని గుర్తించి తీసుకువచ్చారో వివరాలడిగారు. శిశు గృహలో ఉన్న చిన్నారుల్ని దత్తత తీసుకోవడానికి చాలామంది ముందుకు వస్తున్నారని, అటువంటి వారి పూర్తి వివరాలను సేకరించి, నిబంధనల ప్రకారం వచ్చిన వారికే దత్తత ఇస్తామన్నారు. ఈ సందర్భంగా శిశుగృహలో ఉన్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో శిశు సంక్షేమశాఖ ఆర్జేడీ చిన్నయదేవి, శిశు సంక్షేమ శాఖ జిలా అధికారిణి పద్మావతి, జగదీష్, మాధవి వర్మ, జి.బాల వరలక్ష్మి, సీడీపీఓ ఎం.వి.రమణికుమారి, మమత, లీనా, ఛైల్డ్‌రైట్స్ కమిషన్ ఛైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్తు లేక విద్యార్థుల ఇక్కట్లు

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ఏపీ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో గురువారం రాత్రంతా విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో శుక్రవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకొనేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈదురుగాలులు, భారీ వర్షంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో విద్యార్థులు చీకటిలోనే నిద్రించారు. శుక్రవారం ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కళాశాల ప్రాంగణంలో ఎక్కడా చేతి పంపులు లేకపోవడంతో గేటు బయట ఉన్న ఒక్క చేతిపంపు నీటితోనే స్నానాలు చేశారు.


చేతిపంపు వద్ద స్నానాలు చేస్తున్న గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు

## పందిమెట్టలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

హుకుంపేట, న్యూస్‌టుడే: కొట్నాపల్లి పంచాయతీ పందిమెట్ట గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామస్థులు మండల కేంద్రంలో ఆందోళన, ర్యాలీ నిర్వహించారు. తమ గ్రామంలో సోలార్ ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి పథకం మూలకు చేరిందని మహిళలు పొలాల నుంచి తాగునీటి తీసుకొస్తున్నారని గిరిజన సంఘం కార్యదర్శి కృష్ణరావు పేర్కొన్నారు. పాడేరులో కలెక్టర్‌ను వినతి పత్రం అందిస్తామని తెలిపారు. సీపీఎం నాయకులు వైస్ ఎంపీపీ కొండలరావు, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.


హుకుంపేటలో రహదారిపై ఆందోళన చేస్తున్న గిరిజనులు, గిరిజన సంఘ నాయకులు

## విద్యార్థుల ఇంటిబాట


పాడేరు ఆశ్రమ బాలుర పాఠశాల నుంచి ఇంటి బాట పట్టిన విద్యార్థులు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇంటి బాట పట్టారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయాలు, గురుకులాలు, ఏకలవ్య పాఠశాలల వసతిగృహాల విద్యార్థులను తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లారు. పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ రద్దీగా మారింది. ఆర్టీసీ బస్సులు సరిపడా లేకపోవడంతో అధిక ఛార్జీలు చెల్లించి ప్రైవేటు వాహనాల్లో వెళ్లారు.


బస్సుల వద్ద విద్యార్థుల రద్దీ

### సెలవులకు ఇంటికి వెళ్లేందుకు ఇబ్బందులు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో లగేజీ బ్యాగులతో విద్యార్థులు సందడి చేశారు. బస్సులు, ఆటోలు, జీపుల వద్ద ఎక్కడ చూసినా విద్యార్థులే కనిపించారు. విద్యార్థులతో వాహనాలు కిక్కిరిసిపోయాయి.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయండి



ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్న పీవో ధనుంజయ్

రంపచోడవరం, న్యూస్‌టుడే: సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్‌వెల్‌నెస్ సెంటర్లు, నాడు-నేడు పనులను సకాలంలో పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో ధనుంజయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో పీవో సమీక్ష జరిపారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు ఏ దశలో ఉన్నాయో మండలాల వారీగా సమీక్షించారు. గ్రామ సచివాలయ పనులకు సిమెంటు కొరత ఉందని, దీనిపై ప్రతిపాదనలు పంపామని అధికారులు ఈ సందర్భంగా పీవోకు వివరించారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్ల పనులతో పాటు భవనాలకు మరమ్మతులు చేపట్టాలన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టిన ఇంటింటికి కుళాయి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్యం విడనాడాలన్నారు. గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ముక్కంటి, పీఆర్ డీఈ దుర్గాప్రసాద్, ఏఈలు సత్యనారాయణ, నాగరాజు, వెంకటరమణ, మహేష్, తాతబ్బాయి, డీఎస్‌వో భాస్కరరావు, ఏడు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## దిగజారిన జోలాపుట్ నీటిమట్టం


అడుగంటిన నీటి నిల్వలు

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: సీలేరు కాంప్లెక్స్‌లో జలవిద్యుత్కేంద్రాలకు ఏడాది పాటు నీరందించే జోలాపుట్ జలాశయం నీటి మట్టాలు అత్యల్పానికి చేరుకున్నాయి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులతో ఎన్నడు లేని విధంగా నీరు లేక వెలవెల బోతున్నాయి.

జోలాపుట్‌లో రెండు జలాశయాలు ఉన్నాయి. ఒకటి స్పిల్‌వే. మరొకటి ప్రధాన జలాశయం. నీటి నిల్వలు ఉన్నప్పుడు స్పిల్‌వే జలాశయం నుంచి, అడుగంటినప్పుడు ప్రధాన జలాశయం నుంచి నీటిని విడుదల చేస్తుంటారు. 2750 అడుగుల నీటి మట్టమున్న జోలాపుట్ జలాశయం శుక్రవారం నాటికి 2699.65 అడుగులకు దిగజారింది. ఇదే సమయానికి గతేడాది 2724.20 అడుగులు ఉండేది. గతేడాది కన్న ఈ ఏడాది 24.55 అడుగుల మేర తక్కువ నిల్వలు ఉన్నాయి. ఈ ఏడాది ఇన్‌ఫ్లో కూడా అంతంత మాత్రంగానే ఉంది. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 16.27 అడుగులు ఉండగా, అవుట్‌ఫ్లో 82.77 అడుగులు ఉండటం గమనార్హం. 120 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యమున్న మాచ్‌ఖండ్‌లో ప్రస్తుతం నాలుగు జనరేటర్లతో 72 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. మాచ్‌ఖండ్ జలవిద్యుత్కేంద్రంలో విద్యుత్తు ఉత్పత్తి అనంతరం ఈ నీరు బలిమెల జలాశయానికి చేరుతుంది. అక్కడ ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాలు చెరిసగం నీటికి పంచుకుంటాయి. ఆంధ్రా వాటా నీటితో సీలేరు కాంప్లెక్స్‌లో మిగిలిన మూడు జలవిద్యుత్కేంద్రాల్లో ఉత్పత్తి జరుపుతుండటం విశేషం.

### పని ప్రదేశంలోనే ఉపాధి కూలీ మృతి

చింతపల్లి, న్యూస్‌టుడే: ఎగజనబ గ్రామానికి చెందిన తిమురు అప్పలనాయుడు (45), గ్రామంలో తోటి కూలీలతో కలసి ఉపాధి పనులకు వెళ్లారు. పనులు చేస్తుండగానే ఉన్నట్టుండి కుప్పకూలిపోయి మరణించారు. సర్పంచి రమేష్ నాయుడు సమాచారం అందించారు.

### చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్): లైవ్: 146; డ్రెస్డ్: 262; స్కిన్‌లెస్: 272.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 136; లైవ్: 158; డ్రెస్డ్: 229; స్కిన్‌లెస్: 261. (కిలోకి- రూపాయలలో)

## కొవిడ్‌తో 'ఇంటి నుంచే పని'కి ప్రాధాన్యం

### ఉక్కులో ఐఎస్‌టీడీ జాతీయ సదస్సు ప్రారంభం

ఉక్కునగరం(గాజువాక), న్యూస్‌టుడే: ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ (ఐఎస్‌టీడీ) విశాఖ చాప్టర్, విశాఖ ఉక్కు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉక్కునగరంలోని ఎల్‌అండ్‌డీ ఆడిటోరియంలో జాతీయ సదస్సు ప్రారంభమైంది. రెండు రోజుల పాటు సాగే సదస్సును ఉక్కు డైరెక్టర్ (ఫైనాన్స్) వి.వి.వేణుగోపాలరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొవిడ్ తర్వాత పని చేసే పరిస్థితులు, పని సంస్కృతిలో పెనుమార్పులు వచ్చాయన్నారు. ఇంటి నుంచే పని చేయడానికి వీలుగా నివాసాల్లో చిన్న చిన్న కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయన్నారు. హెచ్‌ఆర్ విభాగం ఇలాంటి పని సంస్కృతికి సిద్ధం కావాలని, ఆ మేరకు విధి విధానాలు రూపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎయిర్‌బస్ హెచ్‌ఆర్ హెడ్ సూరజ్ చెత్రీ, ఉక్కు డైరెక్టర్లు డి.కె.మొహంతి, ఎ.కె.సక్సేనా, ఐఎస్‌టీడీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నటరాజ్ రే, ఉపాధ్యక్షులు కరియన్ డేనియల్, ప్రాంతీయ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు. అనంతరం ఆయా అంశాలపై రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

# ఆధ్యాత్మిక సిరి.. రక్షణగిరి

### 8న క్రీస్తు రక్షకుని యాత్ర మహోత్సవం

జ్ఞానాపురం, న్యూస్‌టుడే

జ్ఞానాపురం అంటే ఆధ్యాత్మిక జ్ఞానమయులు ఉండే స్థలం అని అర్థం. జ్ఞానాపురం రక్షణగిరి క్షేత్రం ఉత్తరాంధ్ర జిల్లాల్లో పుణ్యగిరిగా పేరుగాంచింది. ఈ పుణ్యక్షేత్రం క్రీస్తు రక్షకుని యాత్ర మహోత్సవానికి సిద్ధమైంది. ఈ కొండను 1927వ సంవత్సరం వరకు గాలికొండగా పిలిచేవారు. స్థానికుల దివ్యపూజలు అర్చన కోసం 1872లో విదేశీ మిషనరీ సంస్థకు చెందిన ఐజాక్ డోమినిక్ జ్ఞానాపురంలో చర్చిని నిర్మించారు. ఫాదర్లకు గురు వసతిగృహంతో పాటు స్థానికంగా ఉండే పిల్లలు చదువుకునేందుకు పాఠశాలలు ఏర్పాటు చేశారు. నాటి ప్రజలు సమష్టిగా గాలికొండపై శిలువ గుర్తు మండపాన్ని అభివృద్ధి చేసుకున్నారు.

★ కొండను పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని పునీత పేతురు ప్రధాన దేవాలయానికి చెందిన నాటి విచారణకర్త ఫాదర్ పాల్మెపాసా సంకల్పించారు. ప్రజలు ఆర్థికంగా తమ వంతు సహకారందించటంతో కొండపైకి రాకపోకలు సాగించేందుకు మట్టి మార్గాన్ని తీర్చిదిద్దారు. అనంతరం క్రీస్తురాజు మందిరం, 24 గంటలు ప్రార్థనలు చేసేందుకు నిత్యారాధన మఠ కన్యకల నివాసం, కొండపైకి సులభంగా రాకపోకలు సాగించేందుకు సిమెంట్ రోడ్డు, ఇతర సదుపాయాలు సమకూర్చుకున్నారు. కాలక్రమేణా పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చెందింది. ఇక్కడ ప్రార్థనలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేరతాయని భక్తుల విశ్వాసం.

#### విద్యుత్తు దీపాలతో అలంకరణ

ఈనెల 8న క్రీస్తు రక్షకుని యాత్ర మహోత్సవం ఘనంగా నిర్వహించడానికి రక్షణగిరి పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో విశ్వాసులు హాజరు కానున్నారు. దూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సదుపాయాల కల్పనపై శ్రద్ధ వహించారు. ఆధ్యాత్మిక సామగ్రిని అందించేందుకు కౌంటర్లను అందుబాటులో ఉంచారు. మహోత్సవాన్ని పురస్కరించుకుని జ్ఞానాపురం ప్రధాన రోడ్డు మార్గం నుంచి రక్షణగిరి పుణ్యక్షేత్రం వరకు విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

#### ఆధ్యాత్మిక క్షేత్రం విశిష్టతలు

★ నగరంలో తొలి సారిగా 24 గంటలు విరామం లేకుండా ప్రార్థనలు చేసే మఠకన్యల (సిస్టర్స్) ఆశ్రమం ఇక్కడ ఉంది. విశ్వాసుల విన్నపాలపై వీరు ప్రత్యేకంగా ప్రార్థనలు చేస్తుంటారు. ★ కొండ కింద నుంచి పైకి వెళ్లే మార్గంలో ఒక వైపు క్రీస్తు ప్రభువు శిలువ యాత్ర సన్నివేశాలను గుర్తు చేసేలా 14 స్వరూపాలతో కూడిన మండపాలు, మరో వైపు 14 జపమాల దేవ రహస్యాల సన్నివేశాలతో రూపొందించిన చిన్న మండపాలు ఉన్నాయి. ★ కొండ ముందు భాగం వైపు కల్వరిగిరిలో క్రీస్తు ప్రభువు మరణం, శిలువ దించే తదనంతరం మరియమాత, పునీత యోహానుల స్వరూపాలు ఏర్పాటు చేశారు. సాధారణ రోజుల్లో యేసు హృదయ స్వరూప మండపం వద్ద దివ్యపూజాబలిని అర్పిస్తారు.





క్రీస్తు శ్రమలను సూచించే మండపం

#### మహోత్సవం రోజున కార్యక్రమాలు ఇలా..

★ ఈనెల 8వ తేదీ ఉదయం 8గంటలకు ఫాదర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో, నూతనంగా గురు పట్టాభిషేకం పొందిన ఫాదర్లు 10.30 గంటలకు తెలుగులో దివ్యబలిపూజ అర్పిస్తారు.

★ సాయంత్రం 4గంటలకు సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల ముఖద్వారం వద్ద బాలయేసు మందిరం, రక్షణగిరి దేవాలయంలో పునీత ఫ్రాన్సిస్ స్వరూపాలు విశాఖ అగ్రపీఠాధిపతులు డాక్టర్ మల్లవరపు ప్రకాష్ ఆవిష్కరిస్తారు.

★ అనంతరం జ్ఞానాపురం రాజులపల్లి వీధి నుంచి రక్షణగిరి పుణ్యక్షేత్రం వరకు పుర ప్రదక్షిణ చేరుకుంటారు. పీఠాధిపతులు సమష్టి దివ్య పూజబలి అర్పిస్తారు.

## సముద్రంలో యువకుడి గల్లంతు



సోహెల్ (పాతచిత్రం)

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సముద్ర తీరంలో స్నానానికి దిగి ఓ యువకుడు గల్లంతైన ఘటన ఆర్కే బీచ్‌లో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి మూడో పట్టణ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లా రైలుపేటలో నివాసముంటున్న బాషా కుటుంబ సభ్యులు 11 మంది బుధవారం నగరంలోని బంధువుల ఇంటికి వచ్చారు. విహారం కోసం శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో 9 మంది కుటుంబ సభ్యులు ఆర్కే బీచ్ వద్దకు చేరుకొన్నారు. వీరిలో బాషా కుమారుడు షేక్ సోహెల్(19) సరదాగా స్నానానికి దిగాడు. కుటుంబ సభ్యులు చూస్తుండగానే పెద్ద కెరటాలు అతన్ని ఒక్కసారిగా సాగరం లోపలికి ఈడ్చుకుపోయాయి. స్పీడ్ బోట్లతో గాలింపు చేపడుతున్నామని ఎస్సై హరీష్ తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి రూ.3లక్షల విరాళం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : బీహెచ్‌పీవీ కూడలి ప్రసన్నగిరిపై ఉన్న శ్రీ వెంకటేశ్వర, వినాయక ఆలయ అభివృద్ధికి తుంగ్లాం గ్రామానికి చెందిన జీఎన్‌వీ.కృష్ణప్రసాద్ రూ.3 లక్షలు విరాళం ఇచ్చారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆలయ ధర్మకర్తల మండలి ట్రస్టు ఛైర్మన్ గండ్రెడ్డి రామునాయుడుకి విరాళ చెక్కు అందజేశారు. దేవాదాయ శాఖ ఉద్యోగులు శివ, సూర్యనారాయణ, నారాయణాచార్యులు, పాలక మండలి సభ్యులు లక్ష్మి, సత్యవతి, శాంతకుమారి, అచ్చిరాంనాయుడు పాల్గొన్నారు.



విరాళ చెక్కును ట్రస్టు బోర్డు ఛైర్మన్ రామునాయుడుకి అందజేస్తున్న దాత కృష్ణప్రసాద్

## వైభవంగా హరేకృష్ణ వైకుంఠం ఆలయ భూమిపూజ

ఎం.వి.పి.కాలనీ, ఆనందపురం, న్యూస్‌టుడే: గంభీరం గ్రామంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మించనున్న హరేకృష్ణ అద్భుత వైకుంఠం(శ్రీనివాస గోవింద, రాధాకృష్ణుల భవ్య మందిరం) భూమి పూజను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమై, మధ్యాహ్నం వరకు జరిగాయి. గీతాపారాయణం, గురుపూజ, హరేనామ సంకీర్తన, హరేనామ జపయజ్ఞం, భూ వరహాయజ్ఞం, పూర్ణాహుతి పూజలు కనుల పండువగా నిర్వహించారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ ఇండియా ప్రతినిధులు పద్మశ్రీ గ్రహీత మధుపండిట్ దాస్, సత్యగౌర చంద్రదాస, మందిర స్థల దాత పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్.వి.ఆదినారాయణ, డాక్టర్ శశిప్రభ, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, దివీస్ పరిశ్రమకు చెందిన మధుసూదనరావు, ఇతర దాతలు భూ వరహాయజ్ఞంలో పాల్గొన్నారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ విశాఖ అధ్యక్షులు నిష్కించన భక్తదాస, యదురాజదాస ఏర్పాట్లను పర్యవేక్షించారు.



భూమి పూజలో పాల్గొన్న డాక్టర్ ఆదినారాయణ దంపతులు, హరేకృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులు

## వేంకటాద్రిపై 9 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 9వ తేదీ నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయని ఈవో పి.సత్యనారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 9న సాయంత్రం 6గంటలకు అర్చకులు విష్వక్సేన పూజ, మృత్సంగ్రహణంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారన్నారు. 10న ఉదయం 7గంటల నుంచి హోమాలు, ధ్వజారోహణం, సాయంత్రం 6గంటల నుంచి లక్ష తులసి, మల్లికాపుష్పాలతో పూజ జరుగుతుందని వివరించారు. 11న సాయంత్రం 6గంటలకు పద్మావతి శ్రీనివాసుల కల్యాణోత్సవం, 12న సాయంత్రం 5గంటలకు రథోత్సవం వైభవోపేతంగా నిర్వహిస్తామన్నారు. వేంకటాద్రి నుంచి సప్తగిరినగర్‌లోని అలిమేలు మంగాదేవి ఆలయం వరకు రథయాత్ర జరుగుతుందన్నారు. 13న ఉదయం 6గంటల నుంచి అవబృదం, అభిషేకం, వసంతోత్సవాలు జరుగుతాయని, సాయంత్రం 6గంటల నుంచి శ్రీపుష్పయాగం, ధ్వజావరోహణం, రుత్విక్ సన్మానం కార్యక్రమాలతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయని వివరించారు.



# నిబంధనల మేరకే చిన్నారుల దత్తత

మాధవధార, న్యూస్‌టుడే: మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ అనేక సంస్కరణలను తీసుకువచ్చారని, మహిళా సాధికారత కోసం బడ్జెట్‌లో అత్యధిక నిధులను కేటాయిస్తున్నారని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్‌అండ్‌బీ వద్ద ఉన్న శిశు గృహను ఆమె సందర్శించారు. చిన్నారులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా తీశారు. పోషకాహారం, మెనూను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల నుంచి గర్భిణీలు, బాలింతలు, ఇతర మహిళలు మొత్తం 6 లక్షల మందికి పోషకాహారం అందిస్తున్నామని, 29.5 లక్షల మంది చిన్నారులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించి ఆరోగ్యకరంగా ఉండేలా చూస్తున్నామన్నారు. రెండు రోజుల క్రితం శిశుగృహ నుంచి చిన్నారులు అదృశ్యమైన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ఏవిధంగా వారిని గుర్తించి తీసుకువచ్చారో వివరాలడిగారు. శిశు గృహలో ఉన్న చిన్నారుల్ని దత్తత తీసుకోవడానికి చాలామంది ముందుకు వస్తున్నారని, అటువంటి వారి పూర్తి వివరాలను సేకరించి, నిబంధనల ప్రకారం వచ్చిన వారికే దత్తత ఇస్తామన్నారు. ఈ సందర్భంగా శిశుగృహలో ఉన్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో శిశు సంక్షేమశాఖ ఆర్జేడీ చిన్నయదేవి, శిశు సంక్షేమ శాఖ జిలా అధికారిణి పద్మావతి, జగదీష్, మాధవి వర్మ, జి.బాల వరలక్ష్మి, సీడీపీఓ ఎం.వి.రమణికుమారి, మమత, లీనా, ఛైల్డ్‌రైట్స్ కమిషన్ ఛైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారుల్ని ఒళ్లో కూర్చోబెట్టుకుని సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్

## 'విశాఖ తెదేపా ఎమ్మెల్యేలతో చంద్రబాబు రాజీనామా చేయించాలి'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ పరిపాలన రాజధాని వద్దు.. అమరావతే ముద్దు అంటే తక్షణమే చంద్రబాబు విశాఖలో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ 'బాదుడే బాదుడు' పేరుతో విశాఖలో పర్యటించిన చంద్రబాబు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం ఎక్కడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. 'బాధల్లో బాధలు' అన్నట్లుగా ఆయన పర్యటన సాగిందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో నాలుగు అసెంబ్లీ సీట్లు, సుమారు 40 మంది తెదేపా కార్పొరేటర్లు గెలిచినా ఆయన విశాఖపై విషం చిమ్ముతున్నారని, అమరావతిపై ఎందుకంత ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చూస్తుంటే చంద్రబాబు అడ్డు తగులుతున్నారన్నారు. నెడ్‌క్యాప్ ఛైర్మన్ కె.కె.రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

# నాణ్యమైన ఉత్పత్తులతో ఆదరణ

### విశాఖ డెయిరీని సందర్శించిన ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు విక్రయిస్తున్న విశాఖ డెయిరీకి ఆదరణ ఎక్కువని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఆయన డెయిరీని సందర్శించి కొత్తగా ఏర్పాటు చేసిన బేకరీ ఉత్పత్తుల ప్లాంట్‌ను ప్రారంభించారు. కొత్తప్లాంట్‌లో తయారయ్యే ఉత్పత్తుల కోసం అనకాపల్లి జిల్లా అప్పలరాజుపురంలో 100 ఎకరాల్లో మొక్కజొన్న వేసేందుకు వీలుగా 83 మంది రైతులకు రూ.3వేల చొప్పున రాయితీ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రికి డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు, వైస్ ఛైర్మన్ ఆడారి ఆనంద్ ఆత్మీయ స్వాగతం పలికి, జ్ఞాపిక అందించి సత్కరించారు. కార్యక్రమంలో డెయిరీ ఎండీ, పాలకవర్గం సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉప ముఖ్యమంత్రికి జ్ఞాపిక అందజేస్తున్న డెయిరీ ఛైర్మన్ తులసీరావు, వైస్ ఛైర్మన్ ఆనంద్


**Walk-in-interview**

*A reputed **CBSE** School @ NUZVID, near Vijayawada, A.P is looking teaching Faculty for the following Subjects...*

■ MATHS, PHYSICS, CHEMISTRY, BOTANY & COMPUTER APPLICATIONS

■ Required well experienced **OLYMPIAD (NTSE, AMTI, NSEJS)** Faculty for **NEET/IIT** foundation

**Qualification**: M.Sc / B.Sc with B.Ed

Should have Experience in teaching High School.

**Salary** : 5 Lakhs per annum

* Accommodation will be provided

Interested candidates may walk-in between 9AM and 5 PM on 08-05-2022 (Sunday) at ...

**Venue** : FORTUNE INN SREE KANYA, near Rama Krishna Beach, VISAKHAPATNAM.

CELL : 93484 59568, 85200 87147


## సాంఘికశాస్త్రం పరీక్షకు 99.12 శాతం హాజరు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ జిల్లాలో శుక్రవారం నిర్వహించిన పదో తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షకు 99.12 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ తెలిపారు. 57,513 మందికి గాను 57,005 మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. మూడు జిల్లాల డీఈఓలు, 17 మంది పరిశీలకులు, 5గురు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు కలిపి 70 కేంద్రాలను తనిఖీ చేశారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాస్ కాపీయింగ్ జరగలేదన్నారు. మొదటి భాష హిందీని ఎంచుకున్న విద్యార్థులకు శనివారం పరీక్ష నిర్వహిస్తామని, దీంతో పదోతరగతి పరీక్షలు ముగుస్తాయన్నారు

## 'సొంత నిధులతో టికెట్లు కొన్నాం'

డాబాగార్డెన్స్, న్యూస్‌టుడే: ఈనెల 3న సింహాచలం చందనోత్సవం పర్వదినం రోజు శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శనం నిమిత్తమై జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులకు దర్శనం టికెట్ల కొరకు తన సొంత నిధుల్ని చెల్లించినట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ సభ్యుల కోసం జీవీఎంసీ నిధులేమీ దుర్వినియోగం కాలేదని అన్నారు.

# హిందుస్థాన్ జింక్‌పై సీబీఐ విచారణ?!

ఈనాడు, విశాఖపట్నం: హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ సంస్థలో పెట్టుబడుల ఉపసంహరణ ఉల్లంఘనలపై సీబీఐ విచారణ మొదలుపెట్టిందనే ప్రచారం ఉత్కంఠ రేకెత్తిస్తోంది. జింక్‌లో 2002లో 26 శాతం పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది. దానిపై 'నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆఫీసర్స్ అసోసియేషన్(ఎన్.సి.ఒ.ఎ.) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఉపసంహరణ ప్రక్రియలో చోటుచేసుకున్న కొన్ని ఉల్లంఘనలను, ఫలితంగా కేంద్ర ఖజానాకు జరిగిన నష్టాన్ని ఆ ఫిర్యాదులో వివరించింది. విచారణ చేసిన జస్టిస్ ధనంజయ చంద్రచూడ్, జస్టిస్ బి.వి.నాగరత్నల ధర్మాసనం ఉపసంహరణ ప్రక్రియపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. 20 ఏళ్ల తరువాత జింక్‌కు సంబంధించిన విచారణ జరిగే పరిస్థితి రావడం ప్రభుత్వరంగ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. సంస్థ విలువను సరిగా లెక్క కట్టలేదన్నది ఎన్.ఎ.సి.ఒ. అధికారులు ప్రధాన ఆరోపణ. దర్యాప్తు వివరాలు మూడు నెలలకు ఒకసారి కోర్టుకు సమర్పించాలని నాటి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆ మేరకు దర్యాప్తు మొదలైందా? అన్నది కీలకంగా మారింది.

## ఆధునిక సాంకేతికతో ఇంజినీరింగ్‌లో సరికొత్త పుంతలు

ఏయూ ప్రాంగణం, సింధియా, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సివిల్ ఇంజినీరింగ్ సరికొత్త పుంతలు తొక్కుతోందని తూర్పు నావికాదళం ఫ్లాగ్ ఆఫీసర్ వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్ గుప్తా పేర్కొన్నారు. 'మోడరన్ ట్రెండ్స్ అండ్ టెక్నాలజీస్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్' అనే అంశంపై ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం నేవల్ ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్(డి.జి.ఎన్.పి.వి) సంయుక్తంగా బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి, ఆర్మీ చీఫ్ ఇంజినీరింగ్ లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్‌సింగ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం వీరంతా వర్చువల్ విధానంలో బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సెల్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు క్విజ్, పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించి అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో, బీహెచ్‌ఈఎల్, ఐఐటీ చెన్నై, ఏయూకు చెందిన నిపుణులు పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వైస్ అడ్మిరల్ బిశ్వజిత్‌దాస్ గుప్తా, లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్‌సింగ్, వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తదితరులు

## అక్రమ లాకౌట్ ఎత్తివేయాలంటూ ధర్నా

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: కంప్రెస్ అండ్ కంట్రోల్ కంపెనీలో అక్రమ లాకౌట్ ఎత్తివేయాలని, కార్మికులను విధుల్లోకి తీసుకొని వారికి బోనస్ ఇవ్వాలని కోరుతూ కార్మికులు ధర్నా నిర్వహించారు. శుక్రవారం ఉదయం గాజువాక ఆటోనగర్, పెందుర్తి ప్రాంతాలలో పని చేస్తున్న కార్మికులు అక్కయ్యపాలెంలోని కార్మికశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఈ కంపెనీలో గత తొమ్మిది సంవత్సరాలుగా 50 మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. గాజువాక, ఆటోనగర్‌లో యూనియన్ పెట్టుకున్నారన్న కారణంతో ఐదుగురు కార్మికుల్ని అన్యాయంగా తొలగించారన్నారు. ఆటోనగర్‌లో కార్మికులకు ప్రతి ఏడాది ఉగాదికి బోనస్ ఇచ్చేవారని, ఈ సంవత్సరం ఇవ్వలేదని ఆరోపించారు. కార్మికశాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు.



కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు


**శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్, తిరుపతి**

**ఉద్యోగ నియామక ప్రకటన**

మా సంస్థ అయిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ తిరుమల తిరుపతి దేవస్థానముతో కుదుర్చుకున్న అంగీకారపత్రం (అగ్రిమెంట్) ఆధారంగా, విశాఖపట్నం నందు గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయము నందు మా కార్పొరేషన్ ద్వారా పొరుగు సేవల ప్రాతిపదికన ఉద్యోగం చేయుటకు, అర్చక, పరిచారిక, వేదపారాయణదార్లు, పోటు, మేళం సిబ్బంది నియామకం కొరకు 21.05.2022 తారీఖున వాక్ ఇన్ సెలెక్షన్ నిర్వహిస్తున్నది. అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు హాజరు కాగలరు. పూర్తి వివరములకు http://slsmpc.in/అను మా కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో చూడగలరు.

**Chief Executive Officer**


## గ్రామస్థాయిలో క్రీడా క్లబ్‌లు: కలెక్టర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామస్థాయిలో క్రీడా క్లబ్‌లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు గ్రామస్థాయిలో ఈనెల 4 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో క్రీడా క్లబ్‌ల ఏర్పాటుకు సంబంధించి పలు సూచనలు చేశారు. లాసెన్స్‌బే పార్కులో ప్రతిపాదిత జల, సాహస క్రీడలకు చేస్తున్న ఏర్పాట్లను తెలుసుకున్నారు. జూన్‌లో జాతీయ జల క్రీడల నిర్వహణకు వేదిక ఎంపిక, ఇతర ఏర్పాట్లపై లిపిన్ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ చర్చించారు. సమావేశంలో సెట్విస్ సీఈఓ నాగేశ్వరరావు, శాప్ చీఫ్ కోచ్ సూర్యారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎ.మల్లికార్జున

## జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌కు భూముల పరిశీలన

కొత్తవలస, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కంటకాపల్లి రెవెన్యూలో సర్వే నంబరు 245లో సుమారు 40 ఎకరాల భూములను జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ ఎంఐజీ ఇళ్ల కోసం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మల్లికార్జున శుక్రవారం పరిశీలించారు. మ్యాప్, స్కెచ్‌ల ఆధారంగా వివరాలను ఆయన తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో భూములను జిల్లా సంయుక్త కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఆర్డీవో బి.హెచ్.భవానీశంకర్, వీఎంఆర్డీఏ ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి చూపించారు. అనంతరం ఇక్కడ నుంచి సారిక వెళ్లారు. విశాఖపట్నం- అరకు రహదారిని ఆనుకుని కొత్తవలస మండలంలో ఎక్కడైనా 100 ఎకరాల మేర ప్రభుత్వ భూములుంటే గుర్తించి తెలియజేయాలని మండల రెవెన్యూ యంత్రాంగానికి వీఎంఆర్డీఏ ఎస్టేట్ అధికారి సూచించినట్లు తెలిసింది. అధికారుల వెంట హెచ్‌డీటీ హర్షవర్ధని, ఎంఆర్ఐ ఎన్.డి.కిశోర్, మండల సర్వేయరు మధుకేశ్వరరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.



విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు వివరిస్తున్న వీఎంఆర్డీఏ ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, జేసీ మయూర్ అశోక్, ఆర్డీవో భవానీశంకర్


**ఫారం ఎ**

**బహిరంగ ప్రకటన**

(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్‌రప్ట్సీ బోర్డ్ ఆఫ్ ఇండియా ( కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)

మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్స్ దృష్టికి తెచ్చుటకు

**సంబంధిత వివరాలు**

| | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ డెటార్ పేరు | మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2. | కార్పొరేట్ డెటార్ యొక్క స్థాపన తేది | 13/4/2007 |
| 3. | కార్పొరేట్ డెటార్ ఈ అథారిటీ క్రింద స్థాపించబడినది/ రిజిస్టరైనది | కంపెనీల రిజిస్ట్రార్ చట్టం 1956, ఆర్‌ఒసి- విజయవాడ |
| 4. | కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు సంఖ్య / పరిమిత రుణబాధ్యత గుర్తింపు సంఖ్య | U4500AP2007PTC053586 |
| 5. | కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయ చిరునామా (ఏదేని ఉంటే) | ఎస్ నెం.104/2, ఎస్.బి.టి. హోటల్ ఎన్.హెచ్.5, గాజువాక, విశాఖపట్నం, ఎపి 530026 ఐఎన్. |
| 6. | కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది | ఐబిసి యొక్క సెక్షన్ 9 క్రింద ఉత్తర్వు తేది- 21-3-2022<br>ఇంటరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌చే ఉత్తర్వు స్వీకరణ తేది- 22-3-2022<br>ఉత్తర్వును రద్దు చేయు తేది (గమనిక -1 చూడండి)- 25-3-2022<br>ఉత్తర్వు రద్దు తొలగింపు తేది (గమనిక -1 చూడండి)- 5-5-2022<br>ఉత్తర్వు రద్దు తొలగింపు స్వీకరణ తేది (గమనిక -1 చూడండి)- 6-5-2022 |
| 7. | ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది | 6-8-2022 |
| 8. | ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరించే ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం. | ఇమ్మనేని ఈశ్వర రావు<br>ఐబిబిఐ/ఐపిఎ–001/ఐపి–పి01224/2018–19/11943 |
| 9. | బోర్డువద్ద రిజిస్టరైనవిధంగా ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్ | 40-26-22, మొహిద్దిన్ వీధి, బిఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజి ఎదురుగా, లబ్బీపేట్, ఎంజి రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 520010, ఇమెయిల్: ip.caier@gmail.com |
| 10. | ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తరప్రత్యుత్తరాలకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్ | సంకల్ప్ రీస్ట్రక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 40-26-22, మొహిద్దిన్ వీధి, బిఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజి ఎదురుగా, లబ్బీపేట్, ఎంజి రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 520010, ఇమెయిల్: ip.apexmeadows@gmail.com |
| 11. | క్లెయిమ్‌ల దాఖలుకు చివరి తేది: | 20-5-2022 |
| 12. | ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించబడిన, సెక్షన్ 21యొక్క సబ్‌సెక్షన్ (6ఎ) యొక్క క్లాజ్ (బి) క్రిందగల ఎవరేని క్రెడిటార్ల శ్రేణులు | నిర్ధారించబడవల్సియున్నది |
| 13. | ఒక శ్రేణిలో క్రెడిటార్ల అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించబడిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ పేర్లు (ఒక్కో శ్రేణికి మూడు పేర్లు) | ఇంకను గుర్తించబడవల్సియున్నది |
| 14. | అధీకృత ప్రతినిధుల (ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) వివరాల లభ్యత: | వెబ్ లింక్: https://www.ibbi.gov.in/home/downloads<br>భౌతిక చిరునామా: వర్తించదు |

మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌ను ప్రారంభించవల్సిందిగా 21 మార్చి 2022న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఆదేశించినదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఎంట్రీ నెం. 10 కెదురుగా తెలిపిన చిరునామా వద్ద 20-5-2022న లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను ఇంటెరిం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలు చేయవల్సిందిగా మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్స్‌ను ఇందుమూలముగా కోరడమైనది. ఫైనాన్షియల్ క్రెడిటార్లు రుజువుతో తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ పద్ధతిలో మాత్రమే దాఖలు చేయవలెను. ఇతర క్రెడిటార్లందరూ రుజువుతో క్లెయిమ్‌లను స్వయంగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో దాఖలు చేయవలెను.

అసత్యపు లేదా తప్పుదోవపట్టించే క్లెయిమ్ రుజువుల దాఖలు అనేది జరిమానాలకు దారితీస్తుంది.

**గమనిక-** 1: 21-3-2022వ తేదీనాటి గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి యొక్క ఉత్తర్వులను రద్దు చేయవల్సిందిగా కోరుతూ ఒక ఐఎ (ఐబిసి)/33/2022ని కార్పొరేట్ డెటార్ యొక్క సస్పెండైన యాజమాన్యం దాఖలు చేసింది మరియు ఈ విషయమై 25-3-2022న గౌరవనీయ ఎన్‌సిఎల్‌టిచే ఒక మధ్యంతర ఉత్తర్వు జారీచేయబడినది. సదరు ఐఎ (ఐబిసి)/33/2022ను కొట్టివేస్తూ ఒక తుది ఉత్తర్వు జారీచేయబడినది. కావున సిఐఆర్‌పి కొనసాగుతున్నదిగా భావించడమైనది.

తేది : 7–5–2022, ప్రదేశం: విజయవాడ

సం/– ఇమ్మనేని ఈశ్వర రావు
IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943

Timings
VISAKHAPATNAM

| | | |
|---|---|---|
| **SUNDAY, MAY. 08** | | |
| Sun | RISE 05:28 | SET 18:20 |
| Moon | RISE 11:14 | SET 00:00 |
| **MONDAY, MAY. 09** | | |
| Sun | RISE 05:27 | SET 18:20 |
| Moon | RISE 12:07 | SET 00:38 |
| **TUESDAY, MAY. 10** | | |
| Sun | RISE 05:27 | SET 18:20 |
| Moon | RISE 12:59 | SET 01:18 |

| Vizag Weather | max | min |
|---|---|---|
| Srikakulam | 33 | 27 |
| Vizianagaram | 33 | 27 |
| Vizag | 34 | 28 |

**Vizag Today**
**35ºC** The weather will be warm and humid. Night will be slight warm. Spell of thunderstorm may occur.

**Vizag Tomorrow**
**34ºC** The weather will be warm and humid. Night will be slight warm. Chances of light rain and thundershower.

© Copyright Skymet Weather 2019

THE HINDU
DISCLAIMER: Readers are requested to verify and make appropriate enquiries to satisfy themselves about the veracity of an advertisement before responding to any published in this newspaper. THG PUBLISHING PVT LTD., the Publisher & Owner of this newspaper, does not vouch for the authenticity of any advertisement or advertiser or for any of the advertiser's products and/or services. In no event can the Owner, Publisher, Printer, Editor, Director/s, Employees of this newspaper/company be held responsible/liable in any manner whatsoever for any claims and/or damages for advertisements in this newspaper.

# Piped CNG gas supply to be reality soon in Rayalaseema

## AG&P Pratham to provide 57,000 connections in Anantapur, Kadapa, Puttaparthi, Chittoor, Hindupur

RAMESH SUSARLA
ANANTAPUR

With AG&P Pratham fast-tracking its project in Anantapur and Kadapa cities, the 24X7 piped compressed natural gas(CNG) supply for cooking and domestic use will be a reality by August in select towns/cities of Rayalaseema and that, at a much cheaper price compared to the liquefied petroleum gas (LPG) cylinders.

The company that began its operations in June last year in the region is implementing a ₹400-crore project to provide the CNG supply to industries, automobiles, bulk users like hotels and domestic connections in erstwhile undivided Nellore, Chittoor, Kadapa and Anantapur.


A car getting gas filled at the AG&P Pratham CNG's outlet in Anantapur city.

"The company has a target of providing 45,000 connections in Anantapur, Puttaparthi, Hindupur, and Kadapa and another 12,000 connections in Tirupati and Tirchanur in Chittoor district," the Singapore-headquartered company's assistant vice-president G.A. Venkatesh told *The Hindu*. Mr. Venkatesh and Sekhar Vajjala, the Chittoor Cluster Marketing Head. Currently, work on 900 connections has been completed.

In Anantapur, a 14.2 kg domestic LPG cylinder costs ₹1,066.50 while a similar weight of the CNG (methane) would cost a domestic customer ₹888.64 making it cheaper by ₹177.86.

The first colonies to be covered under this project are Pilligundla colony on the city outskirts and Ramanjaneyapuram and Tilak Nagar in Kadapa. For its operations in Anantapur, the company is laying a 100-km pipeline at a cost of ₹150 crore from Sira in Karnataka to Hindupur for which it had got permission in Andhra Pradesh.

The company is aiming at extending the pipeline by another 60 km to Penukonda to serve the KIA Motors India and its ancillary industries.

"Initially, we have targeted industries in Tumukunta near Hindupur for providing gas supply to diesel-using units and later reach other industries in the nearby APIIC layouts," said the company's regional head Venkatesh.

Currently, about 100 vehicles are running on the gas in Anantapur and Kadapa and there are seven outlets - four in Anantapur district, three in Kadapa and it proposes to add seven more in Kadapa and five in Anantapur district during the current year.

# Degree student found dead; SI arrested for cheating her

## He had reportedly promised to marry her

SPECIAL CORRESPONDENT
ANANTAPUR

Chandragiri Sub-Inspector of Police Vijay Kumar Nayak was arrested on Saturday following the death of a degree student on Friday night. The girl was a relative of Mr. Nayak and he had reportedly promised to marry her.

The girl was studying in a college in Tirupati. Mr. Nayak and the girl hail from Pamidi in the Anantapur district. Both families were preparing for the wedding, but the girl recently learnt that Mr. Nayak was in a relationship with some other person. She filed a complaint with the Tadipatri police about it.

On Thursday, the girl allegedly consumed poison and died in a hospital on Friday night.

The matter was brought to the notice of Superintendent of Police Fakkeerappa Kaginelli, who ordered the arrest of the SI. Tadipatri DSP V.N.K. Chaitanya said the police arrested the sub-inspector and registered cases under non-bailable Sections 306 (abetment of suicide), 376 (rape) and 420 (cheating) and was produced in court before sending him to judicial remand.

*For those having suicidal tendencies, there is always someone to talk to. Call 100 or 9989819191 or reach over email: ananthapuramupolice@gmail.com in Anantapur for counselling and guidance.*

# Minister inaugurates new roads in Vijayawada


Home Minister Taneti Vanitha laying the foundation stone for development works in Vijayawada on Saturday. • G.N. RAO

STAFF REPORTER
VIJAYAWADA

NTR district in-charge Minister and Home Minister Taneti Vanitha on Saturday inaugurated various roads developed at a cost of ₹5 crore in the 43rd ward of Vijayawada West constituency.

Ms. Vanitha said that several welfare schemes benefiting crores of beneficiaries were possible only because of the government led by Chief Minister Y.S. Jagan Mohan Reddy.

Former Minister and local MLA Velampalli Srinivasa Rao said that no Chief Minister other than Mr. Jagan had focussed on the development of the Bhavanipuram iron yard. He said several development works were taken up and completed in the constituency with the funds released by the State government. Mayor Rayana Bhagyalakshmi, Vijayawada Municipal Corporation Commissioner Swapnil Dinakar Pundakar, Deputy Mayors Bellam Durga and Avuthu Shailaja Reddy and others were present.

# Spot appointments in mega job mela

SPECIAL CORRESPONDENT
VIJAYAWADA

Representatives of 142 companies selected more than 7,473 candidates in a mega job mela organised by the YSR Congress Party at Acharya Nagarjuna University on Saturday.

Of them, 370 candidates were given appointment letters on the spot while 15,062 other candidates were shortlisted. Organisers said their candidature would also be considered by the companies.

On the first day (Saturday) of the two-day event, 31,000 candidates attended the selection process.

In the evening, YSR Congress Party Rajya Sabha member V. Vijaya Sai Reddy handed over offer letters to the selected candidates.

ANU Vice-Chancellor P. Rajasekhar and others also attended the event.

# APSRTC to operate 50 electric buses in Kakinada


The APSRTC is likely to grant 70 buses to Kakinada district for replacement of old vehicles, says official.

## Existing services accept orders to transport mango, fish and medicines

STAFF REPORTER
KAKINADA

The Andhra Pradesh State Road Transport Corporation (APSRTC) is all set to operate its first fleet of 50 electric buses in Kakinada and the connected destinations under the Smart City Mission. Pune and Dehradun have already opted for the electric buses under the Smart City Mission.

"All the 50 electric vehicles will be hired by the APSRTC under the Smart City Mission of the Government of India. Tenders have been invited for the electric bus services. However, the trial run is yet to be conducted," Kakinada District Public Transport Officer (DPTO) M. Srinivasa Rao told *The Hindu* on Saturday.

He said that the idea behind the move was to operate electric vehicles in Kakinada and its connected destinations such as Rajamahendravaram and Annavaram. The Kakinada district unit of the APSRTC has a fleet of 274 buses that are operating from three depots –Kakinada, Tuni and Yeleswaram, the official said.

"We are now accepting cargo orders to transport agriculture and horticulture produce including mango, cashew and medicines to explore the market potential," said Mr. Srinivasa Rao, adding that the APSRTC also provides the cargo facility to transport fish.

All types of farm produce is being transported in bulk as the APSRTC services are connected to the larger part of the State.

The APSRTC is likely to grant 70 more services to the Kakinada district to replace the old vehicles, added Mr. Srinivasa Rao.

# 9-day-old gets new lease of life after complicated operation

SPECIAL CORRESPONDENT
ANANTAPUR

Paediatric neuro surgeons at KIMS Saveera Hospital in Anantapur gave a new lease of life to a 9-day-old baby by performing a complicated operation on spine for a neural tube defect called 'meningomyelocele'.

The condition, where the nerves, instead of passing thorough the neural tube (which does not form) in the spine in the first 28 days, get attached to the skin leading to several deficiencies, occurs rarely(one in 1,000).

Consultant neurosurgeon A. Rohith Reddy said the condition emanates from the folic acid deficiency in the mother at the time of conceiving.

It is a congenital defect that could have been prevented had the woman, Prasanna, hailing from Kalyandurg in the district, consumed folic acid during her pregnancy. But the deficiency went undetected till after the birth of her child as she, a daily labourer, did not know that she was pregnant till her seventh month, said the doctor.

Due to lack of medical facility in some rural pockets, regular scanning of pregnant women is not done leading to such defects. Only 15% of such undetected live babies survive till 5th year, while about 50% live up to 26 years, the doctor added. All women should start consuming iron and folic acid tablets if they are planning pregnancy, said paediatrician A. Mahesh.

The baby boy was brought to hospital on the 7th day of birth with a large swelling in the lower spine and lack of/ uncontrolled bowl movement in the baby. The baby was discharged on Saturday following good progress in weight.

# 9 held, 10 kg ganja seized

STAFF REPORTER
KADAPA

The Kadapa police on Saturday nabbed nine persons, including a woman, and seized 10 kg of ganja and four mobile phones, under Badvel rural police station limits. SP K.K.N. Anburajan said that PD Act would be slapped on the accused in ganja pedelling and smuggling cases.

# AKNU to evaluate exam papers online

STAFF REPORTER
RAJAMAHENDRAVARAM

Adikavi Nannaya University (AKNU) Vice-Chancellor Mokka Jagannadha Rao on Saturday announced that the university was preparing to adopt online evaluation of examination papers for accuracy and saving time.

Over one lakh students have enrolled in the university . The AKNU is now manually evaluating the examination papers of the UG and PG examinations.

"Magnetech Infotech on Saturday submitted a model for the evaluation of the examination papers. We are examining its quality, accuracy and other technical competencies to ensure the authenticity and accuracy in the results", said Prof. Jagannadha Rao.

# Officials told to identify jurisdiction of UDA

STAFF REPORTER
KAKINADA

Roads and Buildings Minister Dadisetti Raja directed Kakinada District Collector Krithika Shukla and other officials to finalise the jurisdiction of the Kakinada Urban Development Authority (KUDA) in the wake of carving out of new districts from the erstwhile East Godavari district.

Mr. Raja asked the Collector to identify the jurisdiction to speed up the development of the region.

SELECTION TEST
COACHING FOR IIT-JEE & NEET
SSC : 08th May, 2022
SSC/CBSE/ICSE : 22nd May, 2022
TEST CENTRES
ASCENT CLASSES
1. Opp. Sampat Vinayaghar Temple Visakhapatnam.
2. NSTL Family Gate, NAD Jn., Vsp
Exam Timings: 10a.m to 12.30p.m
JYOTHI BALAVIHAR
STEEL PLANT
Sector-9, Ukkunagaram, Vizag.
Exam Timings: 2.30pm to 5pm
ascent CLASSES
Focussing on IIT-JEE & NEET
Opp. Sampat Vinayaghar Temple
Vizag - 03. Ph: 0891- 2556015
9704004847 / 8897342167
6303213908
10th Completed students can apply

ANDHRA PRADESH GRAMEENA VIKAS BANK
Head office :: Warangal
NOTICE FOR INVITING TENDERS
NIT No.APGVB/House Keeping-AP/2022-23/1, Date: 07-05-2022 &
NIT No. APGVB House Keeping-TS/2022-23/2, Date: 07-05-2022
Sealed Tender(s) Documents are invited for House Keeping and Maintenance Services at all the APGVB Branches and Offices in the state of Andhra Pradesh (NIT.No.1) and Telangana (NIT.No.2) Last date for submission of Bids is 30-05-2022 by 11am at HO Warangal. for More details visit our website: www.apgvbank.in
Sd/- General Manager-HR

SBI STATE BANK OF INDIA REGION-V, RBO RAJAMPET
1st floor, VVR Complex, Survey No.1117 & 1118
Boyanapalli Village, Rajampet-516 115
Notice No.: 1 Dated: 04.05.2022
COMPREHENSIVE ANNUAL CONTRACT FOR HOUSE KEEPKING & MAINTENANCE SERVICES OF BRANCHES UNDER REGION-V RAJAMPET
Region-V, RBO, Rajampet invites application from eligible, competent and resourceful contractors for participating in tender for Housekeeping Work at the above centre.
For details please visit website www.sbi.co.in under procurement news. Last date of submission of tender is 17.05.2022 by 03.00 P.M. Corrigendum/ Amendment, if any would be posted on the website only. Hence, prospective applications are advised to visit website regularly for above purpose.
REGIONAL MANAGER

SOUTHERN RAILWAY
CHENNAI DIVISON (WORKS BRANCH)
EXPRESSION OF INTEREST
EOI Notice no. EOI-MAS02 (Ver.3.0) of 2022 dt. 07.05.2022

| S.No. | Description |
|---|---|
| 1. | Engineering Project Construction Contract (EPC) for Redevelopment of Egmore Station at Chennai, TN., India. |

Last Date and Time of Submission: 13.05.2022 @ 17.30 Hours
For further details, please go to the following link: https://sr.indianrailways.gov.in/eoi_cpp.jsp?Division_id=3&lang=0&id=0,3&Search=null&go=null
Divisional Railway Manager/Works/Chenni
Follow us on: twitter.com/GMSRailway

THE TAMILNADU COOPERATIVE MARKETING FEDERATION LTD.,
91, St. Mary's Road, Chennai 18.
EMPANELMENT OF MANUFACTURER
Name of Supply: Seeds, Pesticides, Agricultural Implements, Bio-Pesticides. Bio-Fertilisers Organic Manure and Micro Nutrient
For the Period from June 2022 to May 2023
For and on behalf of Tamilnadu Cooperative Marketing Federation Limited Chennai, (TANFED), Thanjavur Cooperative Marketing Federation Ltd., Thiruvarur (TCMF) and Nilgiris Cooperative Marketing Society Ltd., Udagamandalam (NCMS), Applications are invited by the Managing Director, TANFED for Empanelment of Manufacturers for the supply of the mentioned items for the Quantity mentioned against each items from the Manufacturers only on FOL destination delivery basis for the period from June 2022 to May 2023.

| Sl.No | Variety | Approximate value of purchase in Rs. Lakhs with variation (+/-25%) | | | |
|---|---|---|---|---|---|
| | | TANFED | TCMF | NCMS | TOTAL |
| 1 | Seeds (All Varieties Including Traditional Seed Varieties) | 150 | 800 | 100 | 1050 |
| 2 | Pesticides (All Varieties) Liquid Powder | 40 | - | 150 | 190 |
| 3 | Agricultural Implements (All Types) | 10 | 20 | 6 | 36 |
| 4 | Bio Pesticides (All Varieties) Liquid Powder | 10 | - | - | 10 |
| 5 | Bio Fertilisers (All Varieties) Liquid Powder | 70 | - | - | 70 |
| 6 | Organic Manure | 400 | 33 | 60 | 493 |
| 7 | Micro Nutrient | 350 | - | - | 350 |
| | Total | 1030 | 853 | 316 | 2199 |

Prescribed Application form containing part A and part B for each product can be obtained on payment of Rs.1000/- + GST 12% by cash or Demand Draft drawn in favour of "The Managing Director, Tamilnadu Cooperative Marketing Federation Ltd., Chennai - 18" between 10.00 A.M. to 5.00 P.M. on all working days from 10.05.2022 to 25.05.2022 either in person or through post. Tender schedules may also be down loaded from our website: www.tanfed.tn.gov.in
The Filled in Application Form in a sealed two cover system duly superscribing part "A" and Part "B" and name of the product to be supplied for which the application is made be addressed to "The Managing Director, TANFED, Chennai -18". The application must be accompanied by required earnest money Deposit by way of Demand Draft for the respective amount as mentioned in part A of the application. The application forms should reach the above mentioned office on or before 26.05.2022 latest by 2.00 P.M. The Filled in Application forms so received will be opened by the Managing Director, TANFED, Chennai-18, in the presence of the applicants who choose to be present at that time.
DIPR/440/Display/2022 MANAGING DIRECTOR
சோதனை கடந்து சுதந்திரம் அடைந்தோம் சாதனை புரிந்து சரித்திரம் படைப்போம்

READ
SPORTSTAR
EVERY FORTNIGHT.
TO SUBSCRIBE,
VISIT
www.thehindugroup.in/subscribe

CORRIGENDUM
In the FORM A i.e., PUBLIC ANNOUNCEMENT, pertaining to M/s. Apex Meadows Private Limited, published in this Paper on 07-05-2022, the entry at column 7 about 'Estimated Date of Closure of Insolvency Resolution Process' shall be read as 29-10-2022 instead of 06-08-2022. Remaining all other contents are unchanged.
Sd/- Immaneni Eswara Rao
IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada - 520002 (A.P.)
E-AUCTION NOTICE
Auction Notice No. 01/Auction (2022)/MAU61-EEOEST(OTH)/75/2020 Dated: 07-05-2022
Name of Auction: "Outright sale of plots in Amaravati Township, Nowluru & Mangalagiri at Mangalagiri Mandal, Guntur District" Andhra Pradesh (State).
The Auction document can be downloaded from 'Konugolu' portal from 13-05-2022 @ 11:00 A.M. to 27-05-2022 up to 5:00P.M. Due date for submission is 28-05-2022 up to 5:00 P.M., Start of E-Auction is 31-05-2022 @ 10:00A.M. Further details can be had from www.konugolu.ap.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

MSME TECHNOLOGY CENTRE
(A Govt of India Society-Ministry of MSME)
Ministry of Micro, Small and Medium Enterprises
Plot No. 6, IC-Pudi, Atchutapuram, Visakhapatnam, A.P-531 011.
Email: info@msmetcvizag.org, Ph:08924 282600/601/602/603/604
INVITATION FOR BIDS
MSME Technology Centre, Visakhapatnam is the premium skill development centre established through the Ministry of Micro, Small and Medium Enterprises, Govt. of India under the auspices of World Bank. The primary objective of the TC is to provide the World-Class education, skill development training and conduct innovation research at the interface of multiple disciplines to create high quality human resources in disciplinary and interdisciplinary areas of Engineering Technologies. The Centre is also offering the AICTE and NSQF approved Diploma Post Diploma and Post Graduate Diploma programs in various Engineering Technologies. To this end Technology Centre is also providing design, development and manfacturing support to the MSME's of Andhra Pradesh.
The Centre is Inviting Bids for: Annual Maintainence Contract for Housekeeping, Sanitation, Gardening, Landscaping Services And Security Services for MSME Technology Centre- Visakhapatnam through Central Public Procurement Portal (CPPP) - Reg.

| | |
|---|---|
| Item Description | INVITATION OF BIDS FOR : Annual Maintainence Contract for Housekeeping, Sanitation, Gardening, Landscaping Services and Security Services FOR MSME TECHNOLOGY CENTRE – VISAKHAPATNAM through Central Public Procurement Portal (CPPP) |
| CPPP Tender ID | 2022_DC_686680_1 |
| Tender Reference No. | MSME-TC/Vizag/2022-23/SOC-0001 Dated: 29/04/2022 |
| Last date and time of receipt of Technical & Commercial BIDS | 16th May,2022 Up to 15:00:00 Hrs |
| Date & Time of opening of Technical BID | 17th May,2022 at 16:00 Hrs |
| E-Procurement Portal | https://eprocure.gov.in/eprocure/app Development Commissioner (MSME) / HQDC-MSME (Delhi) / SENET-DC-MSME |

The interested bidders are requested to submit the bids through CPP Portal.
For any queries please contact The Deputy General Manager, MSME-Technology Centre, Visakhapatnam, Andhra Pradesh, Phone Nos. 08924 282600 / 601 / 602 / 603 / 604. Email ID: info@msmetcvizag.org, dgm.tcpudi@gmail.com
Sd/-
DEPUTY GENERAL MANAGER

NATIONAL POWER TRAINING INSTITUTE
Power Systems Training Institute
(Ministry of Power, Govt. of India)
Banashankari II Stage, Bangalore – 560 070. Telefax: 080-26713758
Email: pstinpti@yahoo.com, pstinpti.training@gmail.com
Announces 26 Weeks PGDC in Transmission & Distribution Systems
26 Weeks PGDC in "Transmission & Distribution Systems (XXXII Batch)" at NPTI (PSTI) is commencing from 06th of July, 2022. Graduate Engineers in EE, EEE or Power Engg. are eligible. Prospectus and application form can be downloaded from our website www.nptibangalore.in
Last date for receipt of application is 22nd June, 2022.
FIVE DECADES OF SERVICE TO THE POWER SECTOR

Published by N. Ravi at Kasturi Buildings, 859 & 860, Anna Salai, Chennai-600002 and Printed by S.D.T. Rao at 199/1 & 199/2, Industrial Park, IDA, Block D, Chinagantyada Village, Gajuwaka Mandal, Visakhapatnam-530012 on behalf of THG PUBLISHING PVT LTD., Chennai-600002. Editor: Suresh Nambath (Responsible for selection of news under the PRB Act).
Regd. VSP/90/2015-2017 • RNI No. APENG/1990/49949 • ISSN 0971 - 751X • Vol. 33 • No. 19

## రెండున్నరేళ్ల తరువాత..

▶1వ పేజీ తరువాయి

ఉభయ మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ప్రజల ఇబ్బందులను అనేక పర్యాయాలు ఐటీడీఏ పీవో, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో డీఎల్పీవో ఆదేశాల మేరకు ఎట్టకేలకు బహిరంగ వేలం పాట నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. వేలంలో పాల్గొనే అభ్యర్థి గిరిజనుడై ఉండాలి. పాటలో పాల్గొనే వారు రూ. లక్ష ధరావత్తు చెల్లించాలి. రూ.ఐదు లక్షల విలువైన సాల్వెన్సీ ధ్రువపత్రం సమర్పించాలి. పడవ లైసెన్స్ కలిగిఉండాలి. వేలం గడువు 2023 మార్చి 31తో ముగుస్తుంది.

## రామాలయ నిర్మాణానికి సహకారం

గంగవరం : పాత గంగవరంలో శిథిలస్థితిలో ఉన్న రామాలయాన్ని పునఃనిర్మించి అభివృద్ధి చేసేందుకు విద్యుత్‌శాఖ అధికారులు ముందుకు వచ్చారు. పాతగంగవరం గిరిజన మహిళల విజ్ఞప్తి మేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో శ్రీరామాలయం పునః నిర్మాణానికి అభివృద్ధి కమిటీ ఏర్పా టు చేశా రు. రామాలయానికి శ్లాబ్ వేసి, సీతారాముల ఉత్స వ విగ్రహాలు ఏర్పాటుకు వారు హామీ ఇచ్చారు.

**సవరణ**

07.05.2022న ఈ వార్తా పత్రికలో ప్రచురించబడిన M/s. అపెక్స్ మెడోస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఫారం A అనగా బహిరంగ ప్రకటనలో కాలమ్ 7 లోని ఎంట్రీలో 'ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు అంచనా తేది'ని 06.08.2022కి బదులుగా 29.10.2022గా చదువుకోవలెను. మిగిలిన అన్ని ఇతర అంశాలలో ఎటువంటి మార్పు లేదు.

సం/- ఇమ్మనేని ఈశ్వర రావు
IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943

**కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్**
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ఎఫ్‌కెసిసిఐ బిల్డింగ్, కెంపెగౌడ రోడ్, బెంగళూరు-560009.
ఫోన్: 080-22955928 (Gen)/22955929(CM)
ఇ-మెయిల్ : blr.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128

**స్థిరాస్తి యొక్క అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవపెట్టగా **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్** యొక్క అధీకృత అధికారి **తేది : 19.03.2022**న వాటిని నిర్మాణాత్మకముగా స్వాధీనము చేసుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, బెంగళూరు- సరక్కి లేఅవుట్** బ్రాంచ్‌కు చెందిన బకాయి మొత్తము **TL ఖాతా నం. 0987001600626301** క్రింద **రూ. 2,81,85,419.41 (రూపాయలు రెండు కోట్ల ఎనభై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల పంతొమ్మిది మరియు పైసలు నలభై ఒకటి మాత్రమే) + 21.04.2022** నుండి భవిష్య వడ్డీ + వ్యయాలతో రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు అయిన **(1) మెస్సర్స్ అల్లై అపారెల్స్, ప్రతినిధిగా ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి ధనలక్ష్మీ రెడ్డి, చిరునామా:** జిఎఫ్ ప్లాట్ నెం. 32, 39, అల్లై అపారెల్ ఎక్స్‌పోర్ట్ పార్క్, ఆటోనగర్, విశాఖపట్నం-530012, (2) శ్రీమతి ధనలక్ష్మీ రెడ్డి భర్త శ్రీ ప్రిన్స్‌టన్ సుందరయ్య, (3) మిస్ ప్రియంవద ప్రిన్స్‌టన్ **తండ్రి శ్రీ ఎస్.ప్రిన్స్‌టన్, 4) శ్రీ ప్రిన్స్‌టన్ సుందరయ్య తండ్రి శ్రీ సుందరయ్య, నెం.2, 3 & 4 : చిరునామా:** డి2, బ్లాక్-1, సంహిత క్యాజిల్ అపార్ట్‌మెంట్, రహత్ బాగ్ నాగవరపాల్య, సివి రామన్ నగర్, బిగ్ బజార్ వెనుక, బెంగళూరు నార్త్- 560093 వారి నుండి వసూలు చేసుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే క్రింద తెలిపిన అస్తులు **ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే** ప్రాతిపదికన **తేది : 10.06.2022**న అమ్మబడును.

**రిజర్వు ధర/అప్‌సెట్ ధర కంటే అస్తి తక్కువకు విక్రయించబడదు: రూ.8,96,00,000/- (రూపాయలు ఎనిమిది కోట్ల తొంభై ఆరు లక్షలు).**

స్థిరాస్తి వివరణ

| అస్తుల వివరణ | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము | వేలం తేది & సమయం |
|---|---|---|---|
| మెస్సర్స్ అల్లై అపారెల్స్ ప్రతినిధిగా ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి ధనలక్ష్మీ రెడ్డికి చెందిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, గాజువాక, ఆటో నగర్, భారత్ డైనమిక్ లిమిటెడ్ సమీపాన, ఫకీర్‌టెక్యా, అపారెల్ ఎక్స్‌పోర్ట్ పార్క్ ఇండస్ట్రీయల్ పార్క్ వద్ద ఉన్న **ఎస్ నెం.లు 58 భాగము, 64 భాగము, 65 భాగము మరియు 66 భాగములలోని మొత్తం 9708.59 చ.గ.ల విస్తీర్ణము గల అస్సైన్‌మెంట్ నెం.8033, బ్లాక్-ఎఇపి, ప్లాట్ నెం.లు 32 & 39 యావదాస్తి.** డాక్యుమెంట్ ప్రకారం ఆస్తి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.లు 33 & 38, పడమర: 60 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: 60 అడుగుల వెడల్పు రోడ్డు. | రూ. 8,96,00,000.00 (రూపాయలు ఎనిమిది కోట్ల తొంభై ఆరు లక్షలు మాత్రమే) | రూ. 89,60,000.00 (రూపాయలు ఎనభై తొమ్మిది లక్షల అరవై వేలు మాత్రమే) | 10.06.2022న మ.3.15 గం.ల నుండి మ.3.35 గం.ల వరకు |

(మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలు/ తనఖాదారుల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 యొక్క సబ్ రూల్ (6)/ రూల్ 9 యొక్క సబ్ రూల్ (1) క్రింద ఈ నోటీసును నోటీసుగా కూడా రుణగ్రహీత/ హామీదారులకు జారీచేస్తున్నాము.**

**అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు "తనఖా అస్తుల అమ్మకం కొరకు" అను పేరు మీదుగా కర్ణాటక బ్యాంక్ వారి వెబ్‌సైట్ అనగా https://karnatakabank.comకు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది.**

పోర్టల్ https://bankauctions.in ద్వారా తేది: 10.06.2022న మ॥ 3.15 గం॥ల నుండి మ.3.35.00 గం॥ల వరకు ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో ఇ-వేలం నిర్వహించబడును. ఔత్సాహిక బిడ్డరు https://bankauctions.in వద్ద వారి పేరును నమోదుచేయించి ఉచితముగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందుట అవసరము మరియు మెస్సర్స్ 4 క్లోజర్, శ్రీ ఎస్.భాస్కర్ నాయుడు (అసిస్టెంట్ మేనేజర్), కేరాఫ్ వేదం జగన్నాధం, నెం.65/66, డి.కామక్షమ్మ లేఅవుట్, యెలహంక ఓల్డ్ టౌన్, బెంగళూరు- 560064, మొబైల్ నెం.9515160061, ఇ-మెయిల్: bhaskar@bankauctions.in నుండి ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చును (సుమారుగా 09.06.2022).

**తేది: 06.05.2022**
ప్రదేశము: బెంగళూరు

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



పాడేరు జూనియర్ కళాశాల సెంటర్‌లో పరీక్షలు రాస్తున్న ఇంటర్ విద్యార్థులు



పాడేరు పరీక్ష కేంద్రానికి చేరుకుంటున్న విద్యార్థులు



పరీక్ష గదుల సమాచారాన్ని తెలుసుకుంటున్న విద్యార్థులు

సాక్షి,పాడేరు : జిల్లా వ్యాప్తంగా ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. రంపచోడవరం, పాడేరు డివిజన్ పరిధిలోని 20 పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సౌకర్యాలు కల్పించారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ఉదయం 8గంటలకు చేరుకున్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల వ్యవస్థనుఇంటర్‌బోర్డు అధికారులు ఏర్పాటు చేశారు. పాడేరు జూనియర్ కళాశాల సెంటర్‌లో 482 మంది విద్యార్థులకు 449 మంది, ఏపీఆర్ కళాశాల సెంటర్‌లో 319 మందిలో 301 మంది పరీక్ష రాశారు.

# అగ్గి పిడుగు అల్లూరికి సలాం

▶1వ పేజీ తరువాయి

చేతిలో చంపబడిన బ్రిటీష్ యోధులు హైవర్ట్, విలియమ్‌ల సమాధులు నర్సీపట్నంలో ఉన్నాయన్నారు. అన్యాక్రాంతమైన సమాధుల స్థలాన్ని కాపాడేందుకు వీలుగా సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడుతామన్నారు. అల్లూరి గిరిజనుల కోసం చేసిన త్యాగం మరువరానిదని మంత్రి పేర్కొన్నారు.

**జిల్లాలో అభివృద్ధి పరుగులు**

అల్లూరి జిల్లా పాడేరు డివిజన్‌లో అభివృద్ధి పరుగుల పెడుతోందని పరుగులు పెడుతోందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. ఇక్కడ రూ.280 కోట్లతో 572 గ్రామాలకు వెయ్యి కిలోమీటర్ల పొడవైన రహదారిని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ఒక్క జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు లక్షలకు పైగా ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలను అందజేశారన్నారు. దేశంలోనే ఎస్టీ కమిషన్ ఉన్న రాష్ట్రం ఏపీ ఒక్కటే అన్నారు. ఇప్పుడు తమిళనాడు ఎస్టీ కమిషన్ ఏర్పాటుకు శ్రీకారం చుడుతుందన్నారు. అదే విధంగా సచివాలయ వ్యవస్థ, ఇంటింటికి రేషన్ పంపిణీకి చాలా రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయన్నారు. జిల్లాకు యంగ్ డైనమిక్ కలెక్టర్, పీవోలు ఉన్నారన్నారు. పంటల ధరల విషయంలో మోసం చేసేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ మాధవి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు నాడు బ్రిటీష్ పాలకుల మోసాలపై తిరుగుబాటు చేశారన్నారు. అడవిపై హక్కు కోసం ఉద్యమించారన్నారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాడు బ్రిటీష్ పాలకులపై అల్లూరి సారథ్యంలో గిరిజన పోరాటయోధులు గాం గంటందొర, మల్లుదొర, పండుపడాల్, గోకిరి ఎర్రేసు తదితరులు జరిపిన సాయుధ పోరాటం మరువరానిదన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ అల్లూరి నడయాడిన ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరారు. సాయుధ పోరాట చరిత్రను తెలిపే సమాచారం అందుబాటులో ఉండాలన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ నాడు పశ్చిమబంగాల్‌లో పోరాటం మాదిరిగానే అల్లూరి అదే తరహా పోరాటం నిర్వహించి గిరిజనుల్లో చైతన్యం నింపారన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, ట్రైకార్ ఎండీ రవీంద్రబాబు, జీసీసీ చైర్మన్ స్వాతి రాణి, ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ మన్యం వీరుడు అల్లూరి పోరాటం గొప్పతనాన్ని వివరించారు. మంత్రి రాజన్నదొరను గజమాలతో ఘనంగా సత్కరించారు. డీడీ మణికుమార్, ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ వారా నూకరాజు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలు, సర్పంచ్ పీటా సింహాచలం, గిరిజన సంస్కృతి పరిశోధన శిక్షణ సంస్థ ఫీల్డ్ సహాయకులు ఎన్.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

**మంపలో విగ్రహావిష్కరణ**

రాజేంద్రపాలెంలో కార్యక్రమం అనంతరం మంపలో జాతీయ అల్లూరి యువజన సంఘం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఏర్పాటు చేసిన 18 అడుగుల అల్లూరి విగ్రహాన్ని మంత్రి రాజన్న దొర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

**గాం మల్లుదొర కుటుంబాన్ని ఆదుకుంటాం**

**కొయ్యూరు:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గాం మల్లుదొర మనువడు బోడిదొరను ఆదుకుంటామని గిరిజన సంక్షేమ శాఖమంత్రి పీడిక రాజన్నదొర హామీ ఇచ్చారు. ఆయన ఉండేందుకు కనీసం సరైన గృహం కూడా లేదని స్థానికులు మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన ఆయన కలెక్టర్‌తో మాట్లాడి వెంటనే అతనికి గృహం మంజూరు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బోడిదొరను మంత్రి సన్మానించారు.



నాటిన మొక్కకు నీళ్లు పోస్తున్న మంత్రి రాజన్నదొర

విశాఖపట్నం జిల్లా ఆర్టీసీలో డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్‌గా పని చేస్తున్న బి. జానకి బోడిదొరకు రూ.20 వేలను అల్లూరి జాతీయ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు చేతుల మీదుగా అందజేశారు. ఎస్టీ కమిషన్ సభ్యులు ఎం. విశ్వేశ్వరరాజు రాజన్నదొరను శనివారం సత్కరించారు. రాజేంద్రపాలెంలో సర్పంచ్ కిన పర్తి శ్రీను వినతి మేరకు పంచాయతీ భవనం మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.



మంత్రి రాజన్నదొరకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

సాక్షి ఉద్యోగ అవకాశాలు

**WALK IN INTERVIEW**
Trained Teachers with Good Fluency in English for **PRE-PRIMARY, PRIMARY HIGH SCHOOL** *to teach* ***English, Physical Science, Biology, Social studies, Computer Science.***
**RECEPTIONIST** with Computer Skills and **ATTENDERS**
*Interested candidates may attend walk in interview on*
**09-5-2022 from 9 am to 4 pm**
**RAMAKRISHNA SCHOOL**
*NAD Kotha Road, Visakhapatnam*
**Cell : 9848532315**

**WANTED**
Amul
The Taste of India
❖ **LAB EXECUTIVES**
M.Sc. (or) B.Sc. Chemistry & Micro Biology. Exp. in Dairy Industry
❖ **MAINTANCE Jr. EXECUTIVE**
Diploma, ITI Electrical
❖ **BOILER OPERATOR**
With any eligible Boiler Certificate
WITH OR WITHOUT EXPERIENCE
**SUPRAJA DAIRY PVT. LTD.**
**ATCHUTAPURAM**
**M. HARI BABU - 8247281801**
suprajadairy.6979@gmail.com

**శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్, తిరుపతి**

**ఉద్యోగ నియామక ప్రకటన**

మా సంస్థ అయిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ తిరుమల తిరుపతి దేవస్థానముతో కుదుర్చుకున్న అంగీకారపత్రం (అగ్రిమెంట్) అధారంగా, విశాఖపట్నం నందు గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయము నందు మా కార్పొరేషన్ ద్వారా పొరుగు సేవల ప్రాతిపదికన ఉద్యోగం చేయుటకు, అర్చక, పరిచారిక, వేదపారాయణదార్లు, పోటు, మేళం సిబ్బంది నియామకం కొరకు 21.05.2022 తారీఖున వాక్ ఇన్ సెలెక్షన్ నిర్వహిస్తున్నది. అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు హాజరు కాగలరు. పూర్తి వివరములకు **http://slsmpc.in/**అను మా కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో చూడగలరు.

**Chief Executive Officer**

**సవరణ**

07.05.2022న ఈ వార్తా పత్రికలో ప్రచురించబడిన M/s. అపెక్స్ మెడోస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఫారం A అనగా బహిరంగ ప్రకటనలో కాలమ్ 7 లోని ఎంట్రీలో 'ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు అంచనా తేది'ని 06.08.2022కి బదులుగా **29.10.2022**గా చదువుకోవలెను. మిగిలిన అన్ని ఇతర అంశాలలో ఎటువంటి మార్పు లేదు.

సం/- ఇమ్మనేని ఈశ్వర రావు
IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943

# పాత పద్ధతిలో వ్యవసాయ రుణాలివ్వాలి

**రావికమతం :** వ్యవసాయ రుణాలు పాత పద్ధతిలోనే వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలని ఏపీ రైతు సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.నూకినాయుడు, మేకా సత్యనారాయణ అన్నారు. శనివారం రావికమతం వచ్చిన వారు పి.పొన్నవోలులో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రైతు సమీక్షలో పాల్గొన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వ్యవసాయ రుణాలు పెంచి ఇవ్వాలన్నారు. వ్యవసాయ రుణాలకు పూచికత్తులు, షరతులు రద్దు చేయాలని, కౌలుకార్డు పొందిన అందరికీ రుణాలివ్వాలని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి జి.జోగిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు మండలాల రైతులు పాల్గొన్నారు.


కార్యక్రమంలోమాట్లాడుతున్న సత్యనారాయణ

## దేవరాపల్లి మండల ప్రత్యేక అధికారిగా లీలావతి



**దేవరాపల్లి :** మండల ప్రత్యేక అధికారిగా, జిల్లా వ్యవసాయ అధికారి జి.ఎస్.ఎన్.లీలావతి నియమితులయ్యారు. గతంలో మండల ప్రత్యేక అధికారిగా పశుసంవర్ధకశాఖ కె.కోటపాడు అసిస్టెంట్ డైరెక్టర్ జి.మహలక్ష్మి పని చేశారు. ఆయన స్థానంలో తాజాగా జిల్లా వ్యవసాయ అధికారిని తాజాగా జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారిగా ఆమె బాధ్యతలు స్వీకరించారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా రామచంద్రరావు

**నర్సీపట్నం:** ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా ఐ.బి.వి.రామచంద్రరావును ప్రభుత్వం నియమించింది. నియామక పత్రాన్ని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శనివారం తన క్యాంపు కార్యాలయంలో రామచంద్రరావుకు అందజేశారు. ప్రభుత్వం తనను గుర్తించి ప్రభుత్వ న్యాయవాదిగా నియమించినందుకు కృతజ్ఞుడనని, తన విధులను బాధ్యతగా నెరవేరుస్తానని ఆయన తెలిపారు.

## ఉపాధ్యాయుడి మృతికి సంతాపం

**దేవరాపల్లి :** అనంతగిరి మండలం చింతపాక ఎయిడెడ్ పాఠశాలలో ఏకోపాధ్యాయుడిగా పనిచేస్తున్న తమరాన సింహాద్రప్పడు(54) శనివారం గుండెపోటుతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయన స్వగ్రామం చీడికాడ మండలం ఖండివరం కాగా కొంత కాలంగా దేవరాపల్లిలో నివాసం ఉంటున్నారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు. పద్దెనిమిదేళ్లుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సింహాద్రప్పడుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. స్వగ్రామం ఖండివరంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించగా అనంతగిరి ఎంఈవో వెంకటరావు సహా పలువురు ఉపాధ్యాయులు నివాళులర్పించారు.


సింహాద్రప్పడు(ఫైల్)


# కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

| అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ఎఫ్‌కెసిసిఐ బిల్డింగ్, కెంపెగౌడ రోడ్, బెంగళూరు-560009. | ఫోన్: 080-22955928 (Gen)/22955929(CM)<br>ఇ-మెయిల్ : blr.arm@ktkbank.com<br>వెబ్‌సైట్ : www.karnatakabank.com<br>CIN: L85110KA1924PLC001128 |
|---|---|

**స్థిరాస్తి యొక్క అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవపెట్టగా **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్** యొక్క అధీకృత అధికారి **తేది : 19.03.2022**న వాటిని నిర్మాణాత్మకముగా స్వాధీనము చేసుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, బెంగళూరు- సరక్కి లేఅవుట్** బ్రాంచ్‌కు చెందిన బకాయి మొత్తము TL ఖాతా నం. **0987001600626301** క్రింద రూ. **2,81,85,419.41 (రూపాయలు రెండు కోట్ల ఎనభై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల పంతొమ్మిది మరియు పైసలు నలభై ఒకటి మాత్రమే) + 21.04.2022** నుండి భవిష్య వడ్డీ + వ్యయాలతో రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు అయిన **(1) మెస్సర్స్ అల్గె అపారెల్స్,** ప్రతినిధిగా **ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి ధనలక్ష్మీ రెడ్డి,** __చిరునామా:__ జిఎఫ్ ప్లాట్ నెం. 32, 39, ఆల్గె అపారెల్ ఎక్స్‌పోర్ట్ పార్క్, ఆటోనగర్, విశాఖపట్నం-530012, (2) శ్రీమతి ధనలక్ష్మీ రెడ్డి భర్త శ్రీ ప్రిన్స్‌టన్ సుందరయ్య, (3) మిస్ ప్రియంవద ప్రిన్స్‌టన్ **తండ్రి శ్రీ ఎస్.ప్రిన్స్‌టన్, 4) శ్రీ ప్రిన్స్‌టన్ సుందరయ్య తండ్రి శ్రీ సుందరయ్య, నెం.2, 3 & 4 :** __చిరునామా:__ డి2, బ్లాక్-1, సంహిత క్యాబిల్ అపార్ట్‌మెంట్, రహత్ బాగ్ నాగవరపాల్య, సివి రామన్ నగర్, బిగ్ బజార్ వెనుక, బెంగళూరు నార్త్- 560093 వారి నుండి వసూలు చేసుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే క్రింద తెలిపిన ఆస్తులు **ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే** ప్రాతిపదికన **తేది : 10.06.2022**న అమ్మబడును.

**రిజర్వు ధర/అప్‌సెట్ ధర కంటే ఆస్తి తక్కువకు విక్రయించబడదు: రూ.8,96,00,000/- (రూపాయలు ఎనిమిది కోట్ల తొంభై ఆరు లక్షలు).**

స్థిరాస్తి వివరణ

| ఆస్తుల వివరణ | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము | వేలం తేది & సమయం |
|---|---|---|---|
| మెస్సర్స్ అల్గె అపారెల్స్ ప్రతినిధిగా ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి ధనలక్ష్మీ రెడ్డికి చెందిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, గాజువాక, ఆటో నగర్, భారత్ డైనమిక్ లిమిటెడ్ సమీపాన, ఫకీర్‌టెక్యా, అపారెల్ ఎక్స్‌పోర్ట్ పార్క్, ఇండస్ట్రీయల్ పార్క్ వద్ద ఉన్న **ఎస్ నెం.లు 58 భాగము, 64 భాగము, 65 భాగము మరియు 66 భాగములలోని మొత్తం 9708.59 చ.గ.ల విస్తీర్ణము గల అస్సెస్‌మెంట్ నెం.8033, బ్లాక్-ఎఇపి, ప్లాట్ నెం.లు 32 & 39 యావదాస్తి.** డాక్యుమెంట్ ప్రకారం ఆస్తి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.లు 33 & 38, పడమర: 60 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: 60 అడుగుల వెడల్పు రోడ్డు. | రూ. **8,96,00,000.00** (రూపాయలు ఎనిమిది కోట్ల తొంభై ఆరు లక్షలు మాత్రమే) | రూ. **89,60,000.00** (రూపాయలు ఎనభై తొమ్మిది లక్షల అరవై వేలు మాత్రమే) | **10.06.2022**న మ.3.15 గం.ల నుండి మ.3.35 గం.ల వరకు |

(మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలు/ తనఖాదారుల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 యొక్క సబ్ రూల్ (6)/ రూల్ 9 యొక్క సబ్ రూల్ (1) క్రింద ఈ నోటీసును నోటీసుగా కూడా రుణగ్రహీత/ హామీదారులకు జారీచేస్తున్నాము.**

**అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు "తనఖా ఆస్తుల అమ్మకం కొరకు" అను పేరు మీదుగా కర్ణాటక బ్యాంక్ వారి వెబ్‌సైట్ అనగా https://karnatakabank.comకు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది.**

పోర్టల్ https://bankauctions.in ద్వారా తేది: 10.06.2022న మ॥ 3.15 గం॥ల నుండి మ.3.35.00 గం॥ల వరకు ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో ఇ-వేలం నిర్వహించబడును. ఔత్సాహిక బిడ్డరు https://bankauctions.in వద్ద వారి పేరును నమోదుచేయించి ఉచితముగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందుట అవసరము మరియు మెస్సర్స్ 4 క్లోజర్, శ్రీ ఎస్.భాస్కర్ నాయుడు (అసిస్టెంట్ మేనేజర్), కేరాఫ్ వేదం జగన్నాథం, నెం.65/66, డి.కామక్షమ్మ లేఅవుట్, యెలహంక ఓల్డ్ టౌన్, బెంగళూరు- 560064, మొబైల్ నెం.9515160061, ఇ-మెయిల్: bhaskar@bankauctions.in నుండి ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చును (సుమారుగా 09.06.2022).

**తేది: 06.05.2022** సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశము: బెంగళూరు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

















# ట్రాన్స్‌జెండర్ల కోసం వన్ స్టాప్ సెంటర్

**అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో ఏర్పాటుకు కృషి చేస్తా: మంత్రి ఉషశ్రీ చరణ్**



ట్రాన్స్‌జెండర్లు వన్‌స్టాప్ సెంటర్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్

**మహారాణిపేట(విశాఖ దక్షిణ):** అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో ట్రాన్స్‌జెండర్ల కోసం వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషశ్రీ చరణ్ తెలిపారు. శనివారం మహారాణిపేటలో ట్రాన్స్‌జెండర్ వన్ స్టాప్ సెంటర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లను గుర్తించడంతోపాటు సమాజంలో అందరిలాగే వారిని మమేకం చేయాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. వీరికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి హెచ్ఐవీ నివారణ, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధి, సామాజిక భద్రత మొదలగు కార్యక్రమాలు వన్ స్టాప్ సెంటర్ ద్వారా కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న వలంటరీ హెల్త్ సర్వీసు సంస్థను అభినందించారు. రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు ఇవ్వాలని మంత్రికి వినతి పత్రం సమర్పించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ శారదాబాయి, డీపీఎం శైలజ, డాక్టర్ సంపత్, వెంకట్, జయరాజ్, దివ్యాంగుల శాఖ ఏడీ జగదీష్, వన్‌స్టాప్ సెంటర్ నుంచి సౌమ్య, సిల్క్, భారత ఎల్లాజీ, ప్రేమ, షేర్ ఇండియా సంస్థ నుంచి యుగంధర్ పాల్గొన్నారు.

**దివ్యాంగుల పాఠశాలను సందర్శించిన మంత్రి**

**ఎంవీపీకాలనీ:** స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ శనివారం ఎంవీపీ కాలనీలోని లెబన్ హిల్ఫే మానసిక దివ్యాంగుల పాఠశాలను సందర్శించారు. అక్కడి విద్యార్థులతో ముచ్చటించడంతోపాటు వారి తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. తొలుత పాఠశాల వ్యవస్థాపకురాలు సరస్వతిదేవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మానసిక దివ్యాంగు విద్యార్థుల అభ్యున్నతికి విశేషమైన కృషి చేస్తున్న లెబెన్‌హిల్ఫే పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ జగదీష్, లెబన్‌హిల్ఫే పాఠశాల ప్రిన్సిపల్ సుధారాణి, జిల్లా శిశు, స్త్రీ సాధికారత సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# చందనం విక్రయాల ప్రారంభం



చందనం ప్యాకెట్లు

**సింహాచలం:** సింహగిరిపై శనివారం నుంచి చందనం ప్యాకెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 3న వరాహ లక్ష్మీనృసింహ స్వామి చందనోత్సవం సందర్భంగా స్వామివారిపై తొలగించిన చందనాన్ని రోజుకు వెయ్యి ప్యాకెట్ల చొప్పున భక్తులకు విక్రయించేందుకు అధికారులు నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా తొలిరోజు పది రూపాయల చొప్పున ప్యాకెట్లను విక్రయించారు.

## స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో వసతులు

- డీఈవో చంద్రకళకు ఎస్టీయూ వినతి

**ఆరిలోవ:** పదో తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలని డీఈవో ఎల్.చంద్రకళకు స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రతినిధులు శనివారం వినతి పత్రం అందించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు సమన్వయంతా పనిచేయాలని ఈ సందర్భంగా డీఈవో సూచించారు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మినహాయింపు ఇవ్వాలని, పదో తరగతి విద్యా బోధనలో మూడేళ్లు పాటు అనుభవం ఉన్నవారికి వాల్యుయేషన్ డ్యూటీ వేయాలని, పేపర్లు దిద్దే కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, మంచినీటి సరఫరా, ఫ్యాన్లు, లైట్లు నిరంతరం అందుబాటులో ఉండాలని ఎస్టీయూ ప్రతినిధులు కోరారు.

**సవరణ**

07.05.2022న ఈ వారా పత్రికలో ప్రచురించబడిన M/s. అపెక్స్ మెడోస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఫారం A అనగా బహిరంగ ప్రకటనలో కాలమ్ 7 లోని ఎంట్రీలో 'ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు అంచనా తేది'ని 06.08.2022కి బదులుగా 29.10.2022గా చదువుకోవలెను. మిగిలిన అన్ని ఇతర అంశాలలో ఎటువంటి మార్పు లేదు.

సం/- ఇమ్మనేని ఈశ్వర రావు
IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943

**బహిరంగ ప్రకటన**

యిందు మూలంగా 07.05.2022 తేదీన విశాఖపట్నం జిల్లా ప్రజలకు తెలియచేయునది ఏమనగా !

నేను అనిన, వాడపల్లి వెంకట సత్యన్నారాయణ రాజు అను నేను, మా తండ్రి గారికి సంక్రమించిన పొలము పెద గంట్యాడ రెవెన్యూ పరిధి భాల చెరువు రోడ్డు నందుగల సర్వే నెంబరు- 64/డి1 లోని 5.00 ఎకరముల పొలము సబ్ డివిజన్ 64/29, 64/30, గా ఉన్న మా పొలము గత 50 సంవత్సరములపైబడి మా ఆధీనములో ఉన్నది. ఆగ్రో డెవెలప్‌మెంట్ ఆథారిటీ వారికి 1970 సం॥లో 4560/- రూపాయిలు చెల్లించి మా పొలమునకు ప్రాపర్టీ ట్యాక్స్ కట్టి వ్యవసాయము చేసుకొనుచుంటిమి. మా పొలము కాజేయుటకు కొంతమంది రాజకీయనాయకులు, భూకబ్జాదారులు ప్రయత్నము చేయుచున్నారని గ్రహించితిమి. మా పొలము స్టీలుప్లాంట్ వారి ఆధీనములో లేదని తెలియజేయుచున్నాము. మా పొలములో మేము అనుభవములో ఉన్నాము. మా భూమి అది గ్రహణ కాలేదు. మేము 1997 సం॥ లో హైకోర్టు నందు రిట్ పిటిషన్ వేసి ఆర్డర్ పొందియున్నాము. రిట్ పిటిషన్ నెంబరు 29603/1997 గలది. మేము ఆర్డరు పొందిన తరువాత ఇప్పటి వరకు ఏ శాఖ ( ప్రభుత్వ ) వారిపైన కేసులు వేయలేదు. మేము ఎవరికీ ఇప్పటి వరకు ఎగ్రిమెంట్స్ గాని, జి.పి.ఏ. గాని చేయలేదు.

ఇట్టి విషయము మా యొక్క న్యాయవాది గారి ద్వారా పత్రికా ప్రకటన చేయుచున్నాము.

వి. రవికుమార్ న్యాయవాది E/No: 215/2001
High Court, T.S & A.P
7337020272, 9059145910

## అగనంపూడి ఆస్పత్రికి పురస్కారం

**ఎన్‌క్యూఏఎస్ సర్టిఫికెట్ అందజేసిన కలెక్టర్ మల్లికార్జున**



ధ్రువీకరణ పత్రం అందస్తున్న కలెక్టర్ మల్లికార్జున

**అగనంపూడి (గాజువాక):** నాణ్యతా ప్రమాణాల్లో అగనంపూడి ఏరియా ఆస్పత్రికి ఎన్‌క్యూఏఎస్ సర్టిఫికెట్ లభించింది. ఈ మేరకు కలెక్టర్ ఎ.మల్లికార్జున శనివారం తన కార్యాలయంలో ఏపీవీవీపీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ కిశోర్, అగనంపూడి ఆస్పత్రి సూపరింటెంటెండ్ డాక్టర్ ఉషా, జిల్లా క్వాలిటీ మేనేజర్ సంకీర్తన, భాగ్యరేఖలకు అందజేశారు. ఇటీవల ఎన్‌క్యూఏఎస్ (నేషనల్ క్వాలిటీ అజురెన్స్ స్టాండెట్స్) బృందం ఆస్పత్రిని సందర్శించి 12 విభాగాల్లో నాణ్యతా ప్రమాణాలను పరిశీలించింది. పరిశీలనలో 90 శాతం వరకు స్కోరింగ్ పాయింట్లు సాధించడం విశేషం. ఈ అవార్డు వల్ల ఏటా ఆస్పత్రికి రూ.ఐదు లక్షలు అందనున్నాయి. వీటిని ఆస్పత్రి అభివృద్ధికి ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆస్పత్రి సూపరింటెంటెండ్ డాక్టర్ ఉషా తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

# మహిళ అనుమానాస్పద మృతి

**గోపాలపట్నం(విశాఖ పశ్చిమ):** బ్యాచిలర్స్ అద్దెకుంటున్న ఓ ఇంట్లో 35 ఏళ్ల మహిళ అనుమానాస్పదంగా మృతి చెందింది. కంచరపాలెం పోలీస్‌స్టేషన్ పరిధి బాపూజీనగర్ సమీపం రామకృష్ణానగర్‌లో శనివారం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇంట్లో ఉంటున్న ఇద్దరు యువకులు పరారీలో ఉన్నారు. కంచరపాలెం సీఐ కృష్ణారావు తెలిపిన వివరాలివీ.. రామకృష్ణానగర్‌లోని బ్యాచిలర్ ఇంట్లో నుంచి దుర్వాసన రావడం స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని ఇంటి యజమాని గేదెల సత్యవతికి తెలిపారు. ఆ ఇళ్లు తాళం వేసి ఉండటంతో.. యజమాని కొడుకు ఈశ్వరరావు మారు తాళాలతో తలుపులు తెరిచి చూడగా.. బాత్‌రూమ్‌లో మహిళ మృతి చెందినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారమందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఏసీపీ శ్రీపాదరావు, సీఐ కృష్ణారావు, ఎస్ఐ అప్పలనాయుడు.. మృతదేహాన్ని పరిశీలించారు. స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. మహిళ మృతి చెంది మూడు రోజులై ఉంటుందని పోలీసులు తెలిపారు. బాత్‌రూమ్‌లో స్నానానికని వెళ్లే సమయంలో జారిపడి తలకు గాయమై మృతి చెంది ఉంటుందని అనుమానిస్తున్నారు. ఆమె మృతికి ఇతర కారణాలున్నాయో అనే కోణంలో కూడా దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఇంట్లో మూడు నెలల కిందట ఒడిశాకు చెందిన ఇద్దరు యువకులు దిగారు. వీరు పోర్టులో బొగ్గు పని చేస్తుంటారు. ఉదయం 7 గంటలకు వెళ్లి తిరిగి సాయంత్రం వస్తుంటారు. ఇద్దరిలో ఒకరి పేరు రాజేష్‌గా పోలీసులు గుర్తించారు.

**పరారీలో ఇద్దరు యువకులు :** మూడు రోజులుగా ఈ ఇద్దరు యువకులు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇంటికి తాళం వేసి వెళ్లిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమీపంలోని సీసీ కెమెరాలు, కిరాణా దుకాణాల వద్ద వారి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు సీఐ కృష్ణారావు తెలిపారు. ఎస్ఐ అప్పలనాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏసీబీ ఏఎస్పీగా శ్రావణి బాధ్యతల స్వీకరణ



**అరిలోవ (విశాఖ తూర్పు):** అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విశాఖ యూనిట్ అదనపు ఎస్పీగా కె.శ్రావణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ అడిషనల్ ఎస్పీగా పనిచేసిన షకీలాభాను విజయవాడకు బదిలీ అయిన విషయం తెలిసిందే. శ్రావణి గతంలో అనకాపల్లి డీఎస్పీగా, అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీగా పనిచేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఏసీబీ కార్యాలయంలో పలువురు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**కనకమహాలక్ష్మీ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్**
H.O: అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016. ఫోన్ : 0891-2562731

**సీల్డు టెండర్లు మరియు వేలం (రూల్ 8(6))**

1) మెస్సర్స్ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీ కె.వెంకటేశ్వర్లు, తండ్రి. కె.భద్రయ్య, డి.నెం. 5-24-2/4, తోకాడ, విశాఖ వైర్ రూప్స్ దగ్గర, పెదగంట్యాడ, విశాఖపట్నం-530012 2) శ్రీ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తండ్రి. కె.భద్రయ్య, డి.నెం. 5-24-2/4, తోకాడ, విశాఖ వైర్ రూప్స్ దగ్గర, పెదగంట్యాడ, విశాఖపట్నం-530012 కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అక్కయ్యపాలెం బ్రాంచి, విశాఖపట్నం నుండి ఋణము పొంది ఆ ఋణము తిరిగి చెల్లించడంలో విఫలమైనందున కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అక్కయ్యపాలెం బ్రాంచి, విశాఖపట్నం వారు తమకున్న సెక్షన్-13, సర్ఫేసి యాక్ట్ 54/2002ను అనుసరించి పైన తెలిపిన లోను నిమిత్తము క్రింద ఉదహరించిన అప్పుదారుల మరియు జామీనుదారుల ఆస్తుల అమ్మకమునకు రూల్ (8(6)) క్రింద సాధారణ ప్రజానీకము నుండి సీల్డు టెండర్లు ఆహ్వానించుటకు నిర్ణయించటమైనది. బ్యాంక్ నిర్ణీత ధర కంటే తక్కువ ధరలో వచ్చిన టెండర్లు తిరస్కరించబడును.

ఈ ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఆసక్తి కలిగిన వారు, తమ సీల్డు టెండర్లను కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం అధీకృత అధికారి వారికి సమర్పించవలెను. దీనితో పాటు బ్యాంక్ వారు నిర్ణయించిన ధరలో 10 శాతము సొమ్ముకు సరిపడా డిమాండ్ డ్రాఫ్ట్‌ను జతపరిచి కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం వారి పేరున చెల్లుబాటు అయ్యే విధంగా తేది.10.06.2022 మ.2.00 గం.లలోపున తమ సీల్డు టెండర్లను సమర్పించవలెను. టెండరు ఫారంతో పాటు డిమాండ్ డ్రాఫ్ట్ జతపరచని యెడల సదరు టెండర్లు తిరస్కరించబడును. బ్యాంక్ వారికి అందిన సీల్డు టెండర్లను తేది.10.06.2022 సా.4-00 గం.లకు కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం లో తెరవబడును. టెండర్లు తెరచిన తరువాత అధీకృత అధికారి విచక్షణాధికారముతో టెండర్ల మధ్య హెచ్చుగా ప్రతిపాదించబడిన ధర పెంపునకై అవకాశము కల్పించవలెనని భావించిన యెడల వేలంపాట నిర్వహించబడును. కొనుగోలుదారులలో హెచ్చు మొత్తమును ప్రతిపాదించిన వ్యక్తి వెంటనే ఆ ధరలో 25 శాతము సొమ్మును తక్షణమే అధీకృత అధికారి వారికి చెల్లించవలసి ఉంటుంది. మిగతా సొమ్మును 15 దినముల లోపున చెల్లించవలసి ఉండును. అట్లు చెల్లించని పక్షములో జమచేసిన మొత్తము వాపసు చేయబడదు. అపై బ్యాంక్ వారు మరల సదరు ఆస్తిని తిరిగి అమ్మకం జరుపుటకు పూర్తి అధికారం కలిగియున్నారు.

కొనుగోలుదారు చట్టపరమైన బకాయిలు, స్టాంపు డ్యూటీ సేల్ సర్టిఫికెట్ కొరకు అయ్యే రిజిస్ట్రేషన్ ఖర్చులు మరియు చట్టపరమైన చెల్లింపులు భరించవలసియుండును. ఈ ఆస్తి "ఉన్నది ఉన్న స్థితి"లో అమ్మబడును. ఈ ఆస్తి అమ్మకము తుది నిర్ణయాధికారము బ్యాంక్ అధీకృత అధికారి కలిగియున్నారు. ఈ అమ్మకమునకు రద్దుచేయుటకు గాని వాయిదా వేయుటకు గానీ అధీకృత అధికారి వారు అధికారము కలిగియున్నారు.

| ఋణగ్రహీతలు / హామీదారులు | స్థిరాస్తుల వివరములు | నిర్ణీత ధర |
| --- | --- | --- |
| 1) మెస్సర్స్ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీ కె.వెంకటేశ్వర్లు, తండ్రి. కె.భద్రయ్య డి.నెం. 5-24-2/4, తోకాడ, విశాఖ వైర్ రూప్స్ దగ్గర, పెదగంట్యాడ, విశాఖపట్నం-530012 2) శ్రీ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తండ్రి. కె.భద్రయ్య, డి.నెం. 5-24-2/4, తోకాడ, విశాఖ వైర్ రూప్స్ దగ్గర, పెదగంట్యాడ, విశాఖపట్నం-530012 | విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం, మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గాజువాక, యస్.ఆర్.ఓ & మండలం, తుంగ్లాం గ్రామములో,పాత సర్వే నెం. 46/3, కొత్త సర్వే నెం. 19/9ఎ ప్రకారం, మొత్తము ఎ1-00 సెంట్ల ఖాళీ భూమిలో, ఎ0.23 సెంట్లు విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ వారిచే సేకరించబడి, మిగిలిన ఎ0.77 సెంట్లు నందు భౌతికముగా ఉన్న ఎ0.71 సెంట్లులో ఉన్న ఎ0.32½ సెంట్లు లేదా 1573 చ॥గ లేదా 1315.232 చ॥మీ ఖాళీ భూమికి గల ఆస్తి హద్దులు : తూర్పు : రోడ్డు మరియు సర్వే నెం.19/9బి నందలి ఎపిఐఐసి వారి భూమి మరియు కృష్ణప్రసాద్ గారి భవనము, దక్షిణం : బొడ్డు కుంచయ్య గారి ఖాళీ స్థలము, పడమర: సర్వే నెం. 19/8 నందలి బొడ్డు రామస్వామి గారి ఖాళీ స్థలము, ఉత్తరం : సర్వే నెం. 19/9ఎ నందలి అమ్మకందారులకు చెందిన మిగిలిన స్థలము. | రూ. 1,57,30,000/- |

గమనిక : పై ఆస్తికి సంబంధించిన వివరములు మరియు ఆస్తిని చూచుటకు ఆథరైజ్ ఆఫీసర్ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఫోన్ : 0891-2562752, 6303916362, 9701369006 వారిని ఉ.గం.9.30 ని.ల నుండి మ. గం. 2-00 ల మధ్యలో మరియు మధ్యాహ్నం 3.00 గం.ల నుండి సా.6.00 గం.ల మధ్యలో సంప్రదించగలరు. టెండరు ఫారములు బ్యాంక్ పనిచేయు వేళలో ఆథరైజ్ ఆఫీసర్ వారి వద్ద నుండి పొందవచ్చును.

తేది : 07.05.2022
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్,
అక్కయ్యపాలెం బ్రాంచి, విశాఖపట్నం

**కెనరా బ్యాంక్ Canara Bank**
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

కు:
(1) శ్రీ పులగం సాయి కుమార్ రెడ్డి, తండ్రి: పి శేషా రెడ్డి, డి.నెం.29-2-35, ఫ్లాట్ నెం.201, అమరావతి కాంప్లెక్స్, జిల్లా జడ్జి కోర్టు ఎదురుగా, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020 (ఋణగ్రహీత).
(2) శ్రీ. తేటల చంద్ర మౌళి రెడ్డి, తండ్రి: టి సత్యనారాయణ, డి.నెం.29-2-35, ఫ్లాట్ నెం.201, అమరావతి కాంప్లెక్స్, జిల్లా జడ్జి కోర్టు ఎదురుగా, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020 (హామీదారు).

డియర్ సర్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్), ఎమ్.వి.పి. కాలనీ బ్రాంచ్ నుండి శ్రీ పులగం సాయి కుమార్ రెడ్డి, తండ్రి: పి శేషా రెడ్డి పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేది 28.02.2022 నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
| --- | --- | --- | --- |
| మార్టుగేజ్ లోన్ అకౌంట్ నెం. 35907730000140 | రూ.23,00,000/- తేది: 30.04.2014 | రూ.39,46,901.28/- | 8.80% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 31/10/2016 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.39,46,901.28/-(అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల ఒకటి రూపాయలు మరియు ఇరవై ఎనిమిది పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధించబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

జివియమ్‌సి లిమిట్స్, వాల్తేరు వార్డు, తమిళ వీధి, బ్లాక్ నెం 24, టౌన్ సర్వే నెంలు. 727 & 707 పార్ట్, టి పి నెం 38/58 ద్వారా అప్రూవ్ లేఅవుట్ ఫ్లాట్ నెంలు. 5 & 6 నందు 115.62 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు సగం వాటా 57.841 చ॥గ॥లతో డోర్ నెం. 8-52-7 గల మద్రాస్ టెర్రాస్డ్ గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం 374 చ॥అ॥లు మరియు మొత్తం విస్తీర్ణం 115.62 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: 30 అ॥ల మున్సిపల్ రోడ్డు; దక్షిణం: ఈ ఆస్తికి & జి వి కె రామకృష్ణ శాస్త్రి ఆస్తికి మధ్యనున్న ఉమ్మడి ప్రహరీ గోడ; పడమర: ఫ్లాట్ నెం.4 లోని ఆస్తి; ఉత్తరం: కె సుజాత యొక్క బిల్డింగ్ ఆస్తి.

గమనిక: తేది 19.07.2017 నాటి మునుపటి డిమాండ్ నోటీసులను అధిగమించి ఈ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

తేది: 19-03-2022, ప్రదేశం: విశాఖపట్నం    సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## పెన్సిల్ ముల్లుపై మాతృమూర్తి



నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు డాక్టర్ గట్టెం వెంకటేష్ బిడ్డను లాలిస్తున్న తల్లి రూపాన్ని పెన్సిల్ ముల్లుపై మలిచాడు. గంటన్నర వ్యవధిలోనే 8 మిల్లీమీటర్ల పొడవు, 4 మిల్లీమీటర్ల వెడల్పుతో దీన్ని తయారు వెంకటేష్ చేసినట్లు తెలిపాడు. గతంలో ఆయన వివిధ సందర్భాల్లో అనేక సూక్ష్మ కళారూపాలను తయారు చేశాడు.






## గింజలతో తల్లీబిడ్డ

మాతృదినోత్సవం సందర్భంగా తూటిపాలకు చెందిన సూక్ష్మ కళాకారుడు రవికుమార్ 226 ఆవగింజలు, 292 తోటకూర గింజల్ని ఉపయోగించి దాదాపు నాలుగు గంటలు శ్రమించి తల్లి బిడ్డను లాలిస్తున్నట్లు చిత్రం రూపొందించారు. స్థానికులు ఎంతో ఆసక్తిగా తిలకించారు.

– మాకవరపాలెం, న్యూస్‌టుడే

## చెక్కపై అమ్మ రూపాలు

మదర్స్‌డే పురస్కరించుకుని చినదొడ్డిగల్లుకు చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి చెక్కపై అమ్మ రూపాలను మలిచాడు. ఇందుకోసం అయిదు గంటల సమయం పట్టినట్లు వెల్లడించాడు.

– నక్కపల్లి, న్యూస్‌టుడే





## అలివిర ఫార్మా కంపెనీలో అగ్ని ప్రమాదం



ప్రమాదం జరిగిన ప్రాంతం ఇదే

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీలోని రాంకీ ఎస్‌ఈజెడ్ జోన్‌లోని అలివిర యానిమల్ హెల్త్ లిమిటెడ్ ఫార్మాకంపెనీలో శనివారం రాత్రి 7గంటల సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు చెలరేగి దట్టమైన పొగలు రావడంతో ఉద్యోగులు, కార్మికులు భయాందోళనతో పరుగులు తీశారు. పొగ, దుర్వాసన చుట్టు పక్కల ప్రాంతాలకు వ్యాపించడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ కంపెనీలో ఫెన్‌బెన్‌జోల్ ఔషధం ఉత్పత్తి తయారు చేస్తున్నారు. మాడ్యుల్ 1,2 (ప్రొడక్షన్ బ్లాక్)లో ఔషధ ఉత్పత్తుల తయారీలో భాగంగా రియాక్టర్ నుంచి టోలిన్ సాల్వెంట్‌ను పైపులైను నుంచి బయటకు(అన్‌లోడ్) తీస్తుండగా రసాయనిక చర్య జరిగి మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న లారస్, రాంకీ, అచ్యుతాపురం, అనకాపల్లి, ఎన్టీపీసీ అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. మంటల వేడి కారణంగా బ్లాక్ లోపలికి ఎవరూ వెళ్లలేని పరిస్థితి. రాత్రి 10గంటలు దాటిన తర్వాత కూడా పరిస్థితి అదుపులోకి రాలేదు. ఉద్యోగులు, కార్మికులు సుమారు 130 మందిని గేటు లోపలే ఉంచి లెక్కించారు. అగ్నికీలలు వ్యాపించిన వెంటనే కంపెనీలో విద్యుత్తు సరఫరాను నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందని కార్మిక వర్గాలు చెబుతున్నాయి. ప్రమాద స్థలిని పరవాడ సీఐ ఈశ్వరరావు, తహసీల్దారు బి.వి.రాణి పరిశీలించారు. యాజమాన్యంతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాద తీవ్రతకు బ్లాక్‌లోని పైపులు, కేబుల్స్, ఇన్సులేటర్లు కాలిపోయాయి. విద్యుత్తు లేకపోవడంతో చీకట్లోనే అగిమాపక సిబ్బంది ఫోమ్, నీటితో మంటలు ఆర్పడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదంలో ఎవరికైనా.. ఏమైనా అయిందా అనే వివరాలు తెలియాల్సి ఉంది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గనిశెట్టి సత్యానారాయణ ఆరోపించారు.

## అనకాపల్లిలో అన్ని రైళ్లు ఆపండి



ప్లకార్డులతో సిద్దార్థ అసోసియేషన్ సభ్యులు

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి రైల్వేస్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే అన్ని రైళ్లకు హాల్ట్ సదుపాయం కల్పించాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రైల్వేస్టేషన్ ప్రవేశద్వారం వద్ద ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు బల్లా నాగభూషణం మాట్లాడుతూ స్టేషన్‌మీదుగా రాకపోకలు సాగించే రైళ్లలో కొన్ని మాత్రమే ఇక్కడ ఆగుతున్నాయని తెలిపారు. కావాల్సిన రైళ్లు హాల్ట్ లేకపోవడంతో విశాఖ వెళ్లి ఎక్కాల్సి వస్తోందన్నారు. కొత్త జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్య మున్ముందు మరింత పెరుగుతుందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఉజ్జి సత్యనారాయణ, అల్లాడ శ్రీనివాసరావు, శీలామానీలు, రొబ్బి చందరరావు పాల్గొన్నారు.

# రూ.వెయ్యి దాటిన గ్యాస్ బండ

☛ 45 రోజుల్లో మరోసారి రూ.50 పెంపు



ఈనాడు డిజిటల్, అనకాపల్లి: ఓ వైపు వంట నూనెల ధరలు పెరగడంతో ఇప్పటికే ఉక్కిరిబిక్కిరవుతున్న సామాన్యులకు గ్యాస్ ధరలు మరింత గుబులు పెట్టిస్తున్నాయి. మార్చి నెలాఖరునే గ్యాస్ బండపై రూ.50 పెంచారు. తాజాగా మరోసారి రూ.50 పెంచడంతో వంట గది బడ్జెట్ అమాంతంగా పెరిగిపోతుంది. నిన్నటి వరకు 14.5 కేజీల గృహ వినియోగ వంట గ్యాస్ ధర రూ.958 ఉండేది. ఇప్పుడది రూ.1008 పెరిగింది. సిలిండర్ ఇంటికి తెచ్చేవారికి ఇచ్చే రేటుతో కలుపుకొంటే రూ.1,030 వరకు పెరుగుతుంది. గతంలో వంట గ్యాస్‌పై నగదు బదిలీ రూపంలో కొంత మొత్తం వినియోగదారుని ఖాతాలో తిరిగి వేసేవారు. గ్యాస్‌పై సబ్సిడీలను ఎత్తేస్తుండడంతో కొన్నాళ్లుగా ఆ సొమ్ములు అందడం లేదు. దీనికి తోడు ధరలను నెలనెలా పెంచుతుండడం పేదలపై మరింత భారాన్ని మోపినట్లవుతోంది.

**ఇంతలోనే రూ.6 కోట్ల అదనపు భారం**

ఉమ్మడి జిల్లాలోని 68 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 12,98,486 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో గ్రామీణ ప్రాంతాల్లో 4,58,121, పట్టణ ప్రాంతాల్లో 8,40,365 మంది వినియోగదారులున్నారు. అయితే జిల్లాలో 12.98 లక్షల కనెక్షన్లు ఉన్నా నెలకు సరాసరి 6 లక్షల వరకు వంటగ్యాస్ బండలు వినియోగిస్తున్నట్లు ఓ అంచనా. ఒక్కో గ్యాస్ దిమ్మపై రూ.50 చొప్పున పెరగడంతో నెలకు వినియోగదారులపై రూ.3 కోట్ల వరకు అదనపు భారం పడనుంది. పెరిగిన ధరలు తక్షణమే అమల్లోకి వచ్చాయి. నెల వ్యవధిలో వంటగ్యాస్ ధరలను రెండు సార్లు పెంచడంతో వినియోగదారులపై మోపిన అదనపు భారం నెలకు రూ.6 కోట్లు పెరిగినట్లయింది. మరోవైపు ఇంధన ధరలు కూడా రోజువారీ పెరుగుతుండటంతో మోటారు సైకిల్ బయటకు తియ్యాలంటే భయపడుతున్నారు. నెల్లాళ్ల క్రితం పెట్రోల్ రూ.109.05 ఉంటే ఇప్పుడది రూ.119.98 పెరిగింది. నిత్యావసరాల మొదలుకొని అన్నిరకాల ధరలు పెరగడంతో పేదల నెలవారీ బడ్జెట్ తలకిందులవుతోంది. మరోవైపు ఆ స్థాయిలో ఆదాయం పెరగకపోవడం పేద, మధ్యతరగతి వారిని కలవరపెడుతోంది.

## విశాఖకు అల్లూరి జ్యోతియాత్ర



కృష్ణదేవిపేటలో అల్లూరి జ్యోతియాత్రలో సీపీఎం నాయకులు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో కృష్ణదేవిపేట నుంచి విశాఖ ఆర్కేబీచ్ వరకు అల్లూరి జ్యోతి యాత్ర నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వి.వి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకుని సీపీఎం ఆద్వర్యంలో ఈ జ్యోతి ర్యాలీ చేపట్టారు. ముందుగా సమాధులు వద్ద నివాళులు అర్పించి నినాదాలు చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ శనివారం ఆర్కేబీచ్‌లో వేలాది మందితో జరిగే యూత్‌మార్చ్‌కు ఈ జ్యోతియాత్ర తీసుకెళ్లి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి తెలియజేస్తామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు, విద్య, ఉపాధి రంగాలను రక్షించుకునేందుకు పోరాటం సాగిస్తామని చెప్పారు. సీపీఎం నాయకులు డి.సత్తిబాబు, రాజు, చిరంజీవి, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిని మరచిన అధికారులు

★ 'సింహాచలం'లో ప్రొటోకాల్ ఉల్లంఘనపై ప్రభుత్వం ఆగ్రహం ★ ఆర్డీఓకు షోకాజ్ నోటీసు....ఆలయ ఈవోకు మెమో



రూ.1500 టికెట్ల వరుసలో ఆలయంలోకి వెళ్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ (మధ్యలో ఉన్న వ్యక్తి)

ఈనాడు, విశాఖపట్నం, వన్‌టౌన్, న్యూస్‌టుడే: సింహాచలం అప్పన్నస్వామి ఆలయంలో ఈ నెల 3న జరిగిన చందనోత్సవ కార్యక్రమంలో అధికారులు ప్రొటోకాల్ నిబంధనలు ఉల్లంఘించడం కలకలం రేపుతోంది. ఈ అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఆరోజు చాలా మంది అధికారులు కేవలం రాజకీయ నాయకుల సేవల్లో తరించి దర్శనానికి వచ్చిన న్యాయమూర్తులను సక్రమంగా పట్టించుకోలేదన్న విమర్శలు వస్తున్నాయి. 3వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహతో పాటు ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులు వేకువజామునే స్వామి నిజరూప దర్శనానికి వచ్చారు. రాజగోపురం నుంచి ఆలయం ధ్వజ స్తంభం వరకు ప్రముఖులను తీసుకువెళ్లే బాధ్యత దేవాదాయశాఖలోని ఓ కీలక అధికారికి అప్పగించారు. అయితే..సదరు ప్రొటోకాల్ అధికారి రాజగోపురం వద్ద లేకపోవడంతో గందరగోళం ఏర్పడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ రోజు వేకువజామున మాజీ మంత్రి ఒకరు దర్శనానికి రాగా ఆలయ అధికారులు రాచ మర్యాదలు చేసి, ఆయన వెంట వచ్చిన వారందరినీ ఒకేసారి దర్శనాలకు పంపారు. అంతరాలయంలో విశేష మర్యాదలు చేశారు. ఆలయ ట్రస్టీలు సైతం పెద్ద ఎత్తున రావడంతో గంటకుపైగా గందరగోళ పరిస్థితులు తలెత్తాయి. ఇదే సమయంలో పలువురు ప్రజాప్రతినిధుల వాహనాలను రాజగోపురం వరకు వదిలి... న్యాయమూర్తుల వాహనాలను మాత్రం కొంత ముందే ఆపారు. ప్రజాప్రతినిధులు, ముఖ్య అధికారులంతా రాజగోపురం నుంచి నేరుగా ఆలయంలోకి చేరుకోగా...సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహను మాత్రం రూ.1500 టికెట్ల వరుసలో పంపారు. రాజగోపురం వద్ద మెట్ల మార్గం పక్కన ఉన్న లిఫ్ట్ వైపు వెళ్తున్నా పని చేయడం లేదని అసత్యం చెప్పినట్లు కూడా విమర్శలొస్తున్నాయి.

**సీఎంవో ఆరా:** ఆ రోజు తెల్లవారు జామున రెండు గంటల ప్రాంతంలో దర్శనానికి వచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి వెంట తహసిల్దార్ స్థాయి అధికారులున్నప్పటికీ పూర్తిస్థాయిలో ప్రొటోకాల్ పాటించలేదు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయమూర్తి ప్రొటోకాల్ ఉల్లంఘనలపై ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో చందనోత్సవం రోజున ప్రొటోకాల్ దర్శనాలకు సంబంధించిన జరిగిన తీరుపై సీఎంవో ఆరా తీస్తోంది. ప్రొటోకాల్ ఉల్లంఘనలకు సంబంధించి బాధ్యులైన అధికారులపై చర్యలను తీసుకోవాలని కలెక్టర్ మల్లికార్జునను మూడు రోజుల కిందట ఆదేశించింది. ఇందుకు దారితీసిన పరిస్థితులపై సవివర నివేదిక పంపాలని స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో చీఫ్ ప్రొటోకాల్ అధికారిగా వ్యవహరించిన భీమునిపట్నం ఆర్డీఓ భాస్కర్‌రెడ్డికి కలెక్టర్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. సుప్రీంకోర్టు జడ్జి విషయంలో జరిగిన తప్పిదాలు, ఇతర అంశాలపై వివరణ ఇవ్వాలని ఆర్డీఓకు స్పష్టం చేశారు. సింహాచలం దేవస్థానం ఈఓ సూర్యకళకు మెమో జారీ చేసినట్లు సమాచారం. ఆలయ, జిల్లా అధికారుల్లో ప్రొటోకాల్ వివాదం అలజడి రేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారి ఒకరు ఈ విషయంపై మాట్లాడేందుకు దిల్లీ వెళ్లినట్లు సమాచారం. దీనిపై సంజాయిషీ ఇచ్చేందుకు ఈవో కూడా దిల్లీ వెళ్లనున్నట్లు తెలిసింది.

## హుండీల ఆదాయం లెక్కింపులో ఇష్టారాజ్యం?!

ఈనాడు, విశాఖపట్నం: గత నెల 27న సింహాచలం అప్పన్న ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు సమయంలో కొందరు ఉద్యోగులు, ట్రస్టు బోర్డు సభ్యుడు ఒకరు వ్యవహరించిన తీరు వివాదాస్పదమవుతోంది. అదే సమయంలో విధులు పర్యవేక్షించేందుకు వచ్చిన దేవాదాయశాఖ అధికారితో కొందరు ఉద్యోగులు ఫొటోలు దిగడం విమర్శలకు తావిచ్చింది. దీంతో హుండీల లెక్కింపు నిబంధనల ఉల్లంఘనను ఆ శాఖ తీవ్రంగా తీసుకున్నట్లు తెలిసింది. లెక్కింపు సమయంలో కొందరు అధికారులు చొక్కాలు ధరించడం, సంబంధం లేకపోయినా ఒక ట్రస్టు బోర్డు సభ్యుడు నోట్ల కట్టలపై కూర్చోవడాన్ని తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. నిబంధనల ప్రకారం హుండీల ఆదాయం లెక్కింపులో పాల్గొనే పురుషులు లుంగీ, కండువా తప్ప మరే ఇతర వస్త్రాలు ధరించకూడదు. ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించారు. దీనిపై దేవాదాయశాఖ ఉన్నతాధికారులు ఈవోకు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఈవో దేవస్థాన ఖజానాకు చెందిన ఉద్యోగులకు నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. ఈ అంశానికి సంబంధించి సదరు ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రస్టు బోర్డు సభ్యుడు మాట్లాడుతూ తనకేమీ నోటీసులు అందలేదన్నారు.

## దేవాదాయశాఖ ఏసీ శాంతికి శ్రీముఖం



విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కె.శాంతికి, ఆ శాఖ కమిషనర్ హరిజవహర్‌లాల్ శ్రీముఖం (షోకాజ్) నోటీసు జారీ చేశారు. గతంలో పలు ఆరోపణలపై ఆమెకు కమిషనర్ షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరారు. ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా ఉండడంతో అప్పటిలో ఆయా ఆరోపణలను దేవాదాయశాఖ కమిషనర్ ఉపసంహరించారు. ఇప్పుడు ఏసీకి మరోసారి షోకాజ్ నోటీసు జారీ కావడంతో ఆలయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది మార్చి 10న సంపత్ వినాయగర్ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు చేపట్టారు. పర్యవేక్షకునిగా దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాసరాజును ఏసీ నియమించారు. గతంలో హుండీ లెక్కింపుల్లో అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై శ్రీనివాసరాజు సస్పెండ్ అయ్యారు. ఆయన సస్పెన్షన్‌ను గత ఏడాది నవంబరు 30న విశాఖ ప్రాంతీయ దేవాదాయశాఖ ఉప కమిషనర్ ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ ఎత్తివేసినప్పటికీ ఆలయాల హుండీ లెక్కింపునకు శ్రీనివాసరాజును పంపవద్దని నాటి ఉత్తర్వుల్లో డీసీ ప్రస్తావించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ సంపత్ వినాయగర్ ఆలయ హుండీ లెక్కింపులకు శ్రీనివాసరాజును పర్యవేక్షకునిగా ఏసీ శాంతి నియమించారు. ఈ విషయమై విజిలెన్స్ వర్గాల నివేదిక, రాజమండ్రి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ (ఆర్జేసీ)ల నుంచి అందిన నివేదికల ఆధారంగా ఆమెకు కమిషనర్ షోకాజు నోటీసు జారీ చేశారు. నోటీసు అందుకున్న రోజు నుంచి 30 రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించారు.

# మన్యం వీరుడి పోరాట పటిమ అమోఘం

## అల్లూరి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: అమర్‌నాథ్



జ్యోతి ప్రజ్వలనలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు రోజా, అమర్‌నాథ్, ఎంపీ సత్యనారాయణ, మేయర్ హరివెంకట కుమారి, ఎమ్మెల్సీ తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: గిరిజనుల సంక్షేమానికి బ్రిటిష్ పాలకులపై విరుచుకుపడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ భావితరాలకు తెలిసేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. శనివారం క్షత్రియ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సీతమ్మధార క్షత్రియ కల్యాణ మండపంలో నిర్వహించిన అల్లూరి వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

■ మంత్రి రోజా మాట్లాడుతూ అల్లూరి, ఆయనతో పాటు పోరాటం చేసిన సమరయోధులందరి చరిత్ర తెలిసేలా లంబసింగిలో మ్యూజియం రూపు దిద్దుకుంటుందన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణ, ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవవీరుడిగా అల్లూరి నిలిచారని అన్నారు. అల్లూరి వంశానికి చెందిన కుటుంబ సభ్యులను ఈసందర్భంగా సత్కరించారు. అల్లూరి చరిత్రపై రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ సుభద్ర, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, క్షత్రియ సంక్షేమ సమితి ప్రతినిధులు, పాల్గొన్నారు.

■ స్వాతంత్ర్యోద్యమంలో దేశస్థాయిలో విప్లవవీరులు ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ తరపున పోరాటానికి దిగిన వ్యక్తిగా అల్లూరి ముందుంటారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కొనియాడారు. అల్లూరి జిల్లా జనాభా పరంగా చిన్నదే అయినప్పటికీ విస్తీర్ణం పరంగా 26 జిల్లాల కంటే పెద్దదని అన్నారు. ఈ జిల్లాను అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు.

## సొమ్మసిల్లిన విద్యార్థిని

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. దేవరాపల్లి పరీక్షా కేంద్రంలో 318 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 17 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష రాస్తుండగా కస్తూర్బాకు చెందిన బాలిక పరీక్ష గదిలో కళ్లు తిరిగి పడిపోయింది. వెంటనే అక్కడే ఉన్న ఏఎన్ఎం ప్రథమ చికిత్స చెయ్యడంతో పరీక్ష రాయగలిగింది. పరీక్ష రాసిన తరవాత గది నుంచి మైదానంలోకి వచ్చిన తరవాత మళ్లీ సొమ్మసిల్లిపోయింది. వెంటనే ప్రథమ చికిత్స చేసి దేవరాపల్లి ఆసుపత్రికి ఆటోలో పంపించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రాంబిల్లి: రాంబిల్లి ప్రధాన రహదారిలో ఆర్.నర్సాపురం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్సై పి.రాజారావు కథనం ప్రకారం.. ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి గ్రామానికి చెందిన దూళి ఏసుబాబు (45), వెంకట్రావు ద్విచక్ర వాహనంపై తప్పెట గుళ్లు ఆడేందుకు గోవిందపాలెం వస్తున్నారు. రాత్రి పది గంటల సమయంలో ఆర్.నర్సాపురం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం వీరిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఏసుబాబు తలకు బలమైన గాయం తగలడంతో మృతి చెందాడు. వెంకట్రావు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నాడు.

# కార్యకర్తలు, వాలంటీర్లు మమేకమై పనిచేయాలి




వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న పార్టీ నేతలు

ఈనాడు, విశాఖపట్నం: వైకాపా కార్యకర్తలు, వాలంటీర్లు మమేకమై పనిచేయాలని ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి సూచించారు. శనివారం విశాఖలోని పోర్టు కళావాణి ఆడిటోరియంలో పార్టీ కార్యకర్తలతో జరిగిన 'ఆత్మీయ సమావేశం'కు ఆయన హాజరై ప్రసంగించారు. 'గడప గడపకు' కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని, సచివాలయ సిబ్బంది నుంచి అవసరమైన సమాచారం తీసుకోవాలని సూచించారు. . పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన వారికి అన్యాయం జరిగినట్లు తనకు ఫిర్యాదులు అందాయని.... అందరికీ కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోపాటే కరవు వస్తుందని ఎద్దేవా చేశారు. 'ముఖ్యమంత్రి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినందుకే ఆయన్ను ఐరన్‌లెగ్ అంటున్నారా?' అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ కష్టపడే వారికి మంచి పదవులు దక్కుతాయనడానికి తానే నిదర్శనమని తెలిపారు. మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ చంద్రబాబుకన్నా పెద్ద ఐరన్‌లెగ్ ఎవరుంటారని ప్రశ్నించారు. 'రాజధాని కావాలా? అభివృద్ధి కావాలా?' అని చంద్రబాబునాయుడు విశాఖ వాసుల్ని అడుగుతున్నారని.... అదే మాట అమరావతిలో ఎందుకడగరని ప్రశ్నించారు. విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడదల రజని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంచలన తీర్పు వస్తుందన్నారు. పది మంది బీసీలకు మంత్రి పదవులు దక్కిన నేపథ్యంలో బీసీల్లో ఆలోచన మొదలైందన్నారు. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్తగా నియమితులైన తరువాత తొలిసారిగా వచ్చిన సుబ్బారెడ్డికి ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున స్వాగతంపలికారు. గజమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**కార్యకర్తలకు అందుబాటులో ఉంటా**

కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని.. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కోసం అందరూ సైనికుల్లా కష్టపడి పనిచేయాలని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. కోఆర్డినేటర్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మద్దిలపాలెం వైకాపా నగర కార్యాలయానికి ఆయన వచ్చారు. అనంతరం నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఈనెల 11 నుంచి ప్రతి వార్డులో గడప గడపకు వైకాపా నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. నాయకులు, సచివాలయాలతో కలిసి అందరూ మమేకంగా వెళ్లాలన్నారు. మిస్డ్‌కాల్‌లో వైసీపీ సభ్యత్వం చేయించాలన్నారు. తూర్పు నియోజకవర్గంపై రాబోయే రోజుల్లో ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని మాట్లాడుతూ నగరంలో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించే విధంగా చూస్తామన్నారు.

## హెల్ప్‌లైన్ నెంబర్ ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వృద్ధుల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 14567ను స్త్రీశిశు సంక్షేమ శాఖమంత్రి కె.వి.ఉషశ్రీచరణ్ ప్రారంభించారు. సీతమ్మధార కెఆర్‌ఎంకాలనీ ముంజేటిపార్కులో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. భారతదేశంలోని సీనియర్ సిటిజన్ల సమస్యలు పరిష్కరించేందుకు ఒక వేదికగా ఈ హెల్ప్‌లైన్ ఉపయోగపడుతుందన్నారు. ఈ నెంబరు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కప్పరాడ సమీపంలోని రామకృష్ణనగర్‌లో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామకృష్ణ నగర్‌కు చెందిన గేదెల సత్యవతి అనే మహిళ ఇంటికి కొద్ది నెలల క్రితం ఒడిశాకు చెందిన రాజేశ్, అతని స్నేహితుడితో (పేరు తెలియదు) వచ్చి ఇల్లు అద్దెకు కావాలని అడిగాడు. తనకు పెళ్లయిందని, భార్య గర్భవతని, నెల రోజుల తర్వాత తెస్తానని చెప్పడంతో వారు అద్దెకిచ్చారు. అతనికి తెలుగు సరిగ్గా రాదు. రాజేశ్ పోర్టు ఏరియాలో లేబర్ పనికి వెళుతున్నానని చెప్పి ఉదయం బయటకు వెళ్లి రాత్రికి వస్తుండేవాడు. అతని స్నేహితుడు అప్పుడప్పుడు వచ్చి రాజేశ్‌తో ఉండేవాడు. శనివారం ఆ ఇంటి నుంచి తీవ్ర స్థాయిలో దుర్గంధం రావడంతో స్థానికులు ఇంటి యజమానురాలికి తెలియజేశారు. ఆమె తన కుమారుడు, స్థానికులతో కలిసి ఆ ఇంటికి వెళ్లి చూడగా తాళాలు వేసి ఉంది. తన వద్దనున్న మరో తాళం చెవితో తాళాలు తీసి లోపలికి వెళ్లి చూడగా బాత్రూంలో 25 నుంచి 30 ఏళ్ల వయస్సున్న మహిళ మృతదేహం కనిపించింది. దీంతో కంచరపాలెం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ కృష్ణారావు, ఎస్సై అప్పలనాయుడు సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మహిళ తలకు తీవ్ర గాయమై, ఒంటిపై దుస్తులు సరిగ్గా లేవు. ఆమె మృతి చెంది మూడు రోజులు కావడంతో ముఖం, శరీరం ఉబ్బిపోయి గుర్తు పట్టలేనట్లుగా తయారైందని పోలీసులు తెలిపారు. రాజేశ్ అందుబాటులో లేకపోవడంతో ఆ మహిళ పేరు, ఇతర విషయాలు తెలియడం లేదని పోలీసులు పేర్కొన్నారు. ఆ మహిళ బాత్రూంలో స్నానం చేయడానికి వచ్చి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అప్పలనాయుడు తెలిపారు. స్థానికులు మాత్రం మహిళ మృతిపై పలురకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**సవరణ**

ఈ దినపత్రికలో 7-5-2022న ప్రచురితమైన, మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఫారం ఎ అనగా బహిరంగ ప్రకటనలోని కాలమ్ 7 నందు 'ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ముగింపు అంచనా తేదిని' 6-8-2022కు బదులుగా 29-10-2022 అని చదువుకోగలరు. మిగతా అన్ని ఇతర అంశాలలో ఎట్టి మార్పు లేదు.

సం/– ఇమ్మనేని ఈశ్వర రావు
IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943

## కెమికల్ గోదాంలో విజిలెన్స్ దాడులు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం శివారు కోనవానిపాలెం సమీపంలోని శ్రీకృష్ణ ఫైన్ కెమికల్ గోదాంలో విజిలెన్స్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఇక్కడ ఆయిల్ అక్రమ రవాణా జరుగుతోందన్న ఫిర్యాదుపై విజిలెన్స్ డీఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో దాడులు చేశారు. అధికారులు ఇక్కడి ప్రాంతాన్ని పరిశీలించి ఇక్కడ ఎలాంటి ఆయిల్ తరలింపూ లేదని నిర్ధారించారు. కానీ గతేడాది అనుమతులు లేకుండా నిల్వ చేసిన మూడురకాల రసాయనాలతో 210 డ్రమ్ముల్లోని 42 వేల లీటర్ల ఆయిల్ పూర్తిస్థాయిలో లేదని తెలిపారు. దీనిపై ఏజెన్సీ నిర్వాహకుడిని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు తెలిపారు. సుమారు 7 వేల లీటర్ల ఆయిల్ కనిపించలేదని పేర్కొన్నారు. దీనిపై పంచనామా నిర్వహించి, ఉన్నతాధికారుల ఆదేశాలతో సంయుక్త కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎస్సై రవి కుమార్, పౌర సరఫరాల శాఖ ఉప తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



ఆయిల్ డ్రమ్ములను పరిశీలిస్తున్న విజిలెన్స్ డీఎస్పీ నరసింహమూర్తి

## రెండున్నర ఎకరాల్లో చెరకుతోట దగ్ధం

మునగపాక: పల్లపు ఆనందపురంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో రెండున్నర ఎకరాల్లో చెరకుతోట దగ్ధమైంది. విద్యుత్తు తీగల రాపిడికి నిప్పులు పడి మంటలు వ్యాపించినట్టుగా రైతు రమణబాబు తెలిపారు. కర్రి సూర్యకాంతం, అల్లవరపు సత్యవతి, తలారి సంధ్య, నారిపిల్లి బాపునాయుడుకు చెందిన మొక్క, కార్శి చెరకుతోటలు పూర్తిగా కాలిపోయాయి.

## చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్): లైవ్: 154; డ్రెస్డ్: 278; స్కిన్‌లెస్: 288. **వెన్‌కాబ్:** ఫారం గేటు ధర: 142; లైవ్: 164; డ్రెస్డ్: 238; స్కిన్‌లెస్: 271. (కిలోకి- రూపాయలలో)

# అమ్మ ప్రోత్సాహమే నిలబెట్టింది

## జేసీ కల్పనాకుమారి

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: తల్లి ప్రోత్సాహంతోనే తాను సివిల్స్ సాధించి, నేడు జిల్లా సంయుక్త కలెక్టర్ స్థాయికి ఎదిగానని జేసీ కల్పనాకుమారి పేర్కొన్నారు. మాతృదినోత్సవం సందర్భంగా తన తల్లితో ఉన్న అనుబంధం ఆమె మాటల్లోనే.. 'మాది దిల్లీ. అక్కడే పుట్టి పెరిగాను. మా అమ్మ కాంతారాణి. నాన్న ఆర్‌బీఐలో ఉన్నత ఉద్యోగి కావడంతో కుటుంబంతో గడపడానికి పెద్దగా సమయం ఉండేదికాదు. హోంవర్క్ దగ్గర నుంచి చదువులో రాణించడం వరకు అంతా అమ్మే చూసుకొనేది. తల్లిగా కంటే ఒక స్నేహితురాలిగానే ఎక్కువగా ఉండేది. 2013లో ఇంజినీరింగ్ పూర్తి చేశాను. బ్యాంకులో ఉద్యోగం వచ్చింది. రోజు ఉద్యోగం పూర్తయి ఇంటికి రాగానే ఇంటికి వచ్చి అమ్మతోనే అన్ని విషయాలు షేర్ చేసుకొనేదాన్ని. ఆ సమయంలోనే నేను సివిల్స్ రాస్తే బాగుంటుందని అమ్మ చెప్పడంతో ఆలోచనలో పడ్డా. వెంటనే బ్యాంకు కొలువు వదిలేసి సివిల్స్ కోచింగ్ వైపు అడుగులు వేశాను. కోచింగ్ తీసుకున్న సమయంలో అమ్మకు దూరంగా ఉండడంతో కొన్ని రోజులు మిస్ అయ్యానని బాధ కలిగింది. మూడుసార్లు సివిల్స్‌లో విజయం సాధించలేకపోయా. అప్పుడు అమ్మే నిరుత్సాహం వద్దని... మళ్లీ ప్రయత్నించమని చెప్పడంతో పట్టుదలతో ప్రయత్నించి నాలుగోసారి కొలువు సాధించాను.

### మా కోసం ఉద్యోగం వదులుకుంది..



అమ్మతో జేసీ కల్పనాకుమారి

అమ్మకు ఇద్దరం పిల్లలం. నాకంటే పెద్ద అక్క. నాన్న ఉద్యోగరీత్యా బిజీగా ఉండడంతో మా ఆలనాపాలన చూడడం కష్టంగా ఉండేది. దాంతో అమ్మ దిల్లీలో చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేసుకుంది. నాటి నుంచి నేటివరకు అనుక్షణం మాకోసమే శ్రమించింది. నా జీవితంలో ఎక్కువసేపు గడిపింది అమ్మతోనే. నాకు ఎక్కడ బదిలీ అయినా వెళ్లిన ప్రతిచోటకు తనువచ్చి అండగా ఉంటుంది. నా ఇష్టాయిష్టాలు అన్నీ చూసుకుంటుంది. జేసీగా పాలన విధుల్లో ఎంత బిజీగా ఉన్నా అమ్మతో మాట్లాడటం మరువను. రోజూ రాత్రి అమ్మతో మాట్లాడాకే నిద్రపోతా. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి పాత్ర ఎంతో ముఖ్యమైంది. తల్లి చేసిన త్యాగం ఎవరూ చేయలేరు. ప్రతి మాతృ దినోత్సవం రోజున అమ్మకు ప్రత్యేకంగా గిఫ్ట్ ఇస్తాను. ఈసారీ ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా సర్‌ప్రైజ్ గిఫ్ట్ పంపించాను. ఈనెలలో అమ్మ నాకోసం ఇక్కడకు వస్తుంది.'

# కష్టాన్ని నమ్ముకున్నా!

## కూతురు సైంటిస్టు కొడుకు మెకానిక్

దేవరాపల్లి, న్యూస్‌టుడే

ఎనిమిదో తరగతి చదువుతుండగానే పెద్దలు పెళ్లి చేశారు. ఇరవై ఏళ్లు నిండక ముందే ఇద్దరు పిల్లలకు తల్లినయ్యాను. నా కూతురు ఆషాజ్యోతికి ఐదేళ్లు, కుమారుడు రవివర్మకు మూడేళ్ల ప్రాయంలో భర్త పిల్లల్ని, నన్ను విడిచి వెళ్లిపోయాడు. పిల్లలిద్దరు చిన్నోళ్లు. ఎలా వారిని పెంచాలో దిక్కుతోచని స్థితి. కూలీ పని చేసి పిల్లల్ని పెంచుదామంటే చేత కాదు. కొన్నాళ్లు పస్తులతో గడిపాం. మా తల్లిదండ్రులకు మేం ముగ్గురు ఆడపిల్లలం. దేవరాపల్లి హైస్కూలు ఎదురుగా ఒక పాకలో మేమంతా ఉండే వాళ్లం. మా ఇంటి పక్కనే చిన్న పాకలో టీకొట్టు నడుపుతూ మా అమ్మా, నాన్న మమ్మల్ని పెంచారు. మా ఇంటికి నేనే పెద్దదాన్ని. పదహారేళ్లకే సంబంధం కుదిరిందని మా వాళ్లు నాకు పెళ్లి చేసి అత్తారింటికి పంపించేశారు. పిల్లలు పుట్టిన తరవాత నా భర్త మమ్మల్ని విడిచి పెట్టి వెళ్లిపోయాడని తెలిసి నా తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. పెద్ద కూతురి కాపురం ఇలా అయిపోతే, మిగతా ఇద్దరి ఆడపిల్లలకి ఎలా పెళ్లి చెయ్యాలనే బాధ వారికి వెంటాడింది. అవేవీ పట్టించుకోకుండా నా పరిస్థితిని చూసి మా పుట్టింటి వాళ్లు నన్ను, నా పిల్లల్ని అక్కున చేర్చుకున్నారు. పిల్లలిద్దర్నీ తీసుకుని దేవరాపల్లిలోని నా పుట్టింటికి వచ్చేశాను. పిలలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాను. వారిని చదివిస్తూ మా నాన్నకు టీ కొట్టు దగ్గర ఉదయం 11 గంటల వరకు సాయం చేసే దాన్ని. మధ్యాహ్నం నుంచి టైలరింగ్ నేర్చుకునే దాన్ని. ఉదయం పూట అమ్మా నాన్నాకి టీ కొట్టులో సాయం చేస్తూ, మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు టైలరింగ్ చేస్తుండే దాన్ని. 2008 నుంచి 2019 వరకు దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలిగా పనిచేశాను. ఇలా ఇద్దరి పిల్లల్ని నా రెక్కల కష్టం మీదే చదివించాను. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాను. వారికి పెళ్లిళ్లు చేశాను. నా కూతురు ఎంఎస్సీలో బంగారు పతకం సాధించి, పీహెచ్‌డీ చేసింది.



కూతురు, అల్లుడు, కొడుకు, కోడలితో నాగమణి

ప్రస్తుతం నా కుమార్తె ఆషాజ్యోతి ఢిల్లీలో సైంటిస్టుగా ఉద్యోగం చేస్తోంది. తన సహచర సైంటిస్టు డా. వెంకటేష్‌ని ఆమె ఇష్టపడటంతో 2020 మార్చి 20న ఆదర్శ వివాహం చేశాను. నా కొడుకు డిప్లమో (మెకానికల్) చేశాడు. ఇంటి దగ్గరే తన సొంతంగా మెకానిక్ షాపు పెట్టుకుని తన కాళ్లమీద తను బతుకుతున్నాడు. వాడికి ఈ మధ్యే పెళ్లి చేశాను. నా కూతురు దేశంలో ఒక సైంటిస్టుగా స్థిరపడిందంటే అలాంటి కూతురుకి జన్మనిచ్చినందుకు తల్లిగా నా బాధ్యతలు సక్రమంగా నిర్వహించాననే భావిస్తున్నాను. నా కూతురు, కొడుకుని పెంచి, చదివించడానికి నేను ఎన్ని కష్టాలు పడ్డానో, అవన్నీ మరిచిపోయే స్థాయికి వారు ఎదిగారు. వాళ్లిద్దరితో పాటు నా అల్లుడు, కోడలు నన్ను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. ఏ తల్లికైనా ఇంతకంటే ఏం కావాలి. నాకు చేతనైనంత వరకు టైలరింగ్ చేస్తూనే ఉంటాను. నేను కష్టాల్లో ఉన్నపుడు అండగా నిలిచిన నా పుట్టింటి వారికి, నా చెల్లెళ్లకు, పిల్లలకు ఆపన్న హస్తం అందించిన వారిని నా జీవితాంతం మర్చిపోను.

– మునిసేని నాగమణి, గృహిణి, దేవరాపల్లి

# సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

అరకులోయ, న్యూస్‌టుడే: కూరగాయల సాగులో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించ వచ్చని ప్రాజెక్టు హార్టికల్చర్ అధికారి అశోక్ అన్నారు. మండలంలోని చొంపి, చినలబుడు పంచాయతీల పరిధిలో కూరగాయల పంటలతో పాటు లిచ్చి, ఆపిల్, సపోటా తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైఎస్సార్ తోటబడి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వంగ, క్యాబేజీ సాగులో తెల్లదోమ, పచ్చదోమ, లద్దెపురుగు ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. వీటి నివారణకి వీలుగా ప్రత్తి విధానంలో జిగురు పూసిన అట్టలు, లింగాకర్షక బుట్టలను అమర్చాలన్నారు. ఆపిల్ తోటల్లో ఎండిన కొమ్మలను కత్తిరించాలని ఆయన రైతులకు సూచించారు. రాష్ట్రీయ ప్రణాళికలో సపోటా, జీడిమామిడి, మామిడి తదితర తోటల సాగుకి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించామన్నారు. హార్టికల్చర్ అధికారి పద్మ, వీహెచ్‌ఏలు దశరథ్, తాతబాబు, ప్రభాకర్, ఎంపీఈవో జయకళ తదితరులు పాల్గొన్నారు.



చినలబుడులో సపోటా తోటలో సస్యరక్షణ చర్యలను వివరిస్తున్న పీహెచ్‌వో అశోక్

### మినీ ఐటీడీఏ ఏర్పాటుపై పరిశీలన: రాజన్నదొర

నర్సీపట్నం అర్బన్, కృష్ణదేవిపేట న్యూస్‌టుడే: నర్సీపట్నం కేంద్రంగా మినీ ఐటీడీఏ ఏర్పాటు అవసరంపై పరిశీలిస్తామని ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర హామీ ఇచ్చారు. శనివారం ఆయన నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నర్సీపట్నంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మినీ ఐటీడీఏ ఏర్పాటు అవసరాన్ని మంత్రికి వివరించారు. 10 వేల మంది మైదాన ప్రాంత గిరిజనులకు దీని ఏర్పాటు ద్వారా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ అవసరమైన చోట మినీ ఐటీడీఏల ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన సమాధుల వద్ద ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో కలిసి కృష్ణదేవిపేట నందనవనంలోని నివాళులు అర్పించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. నందనవనం అభివృద్ధికి ప్రభుత్వానికి గతంలో రూ.60లక్షలతో ప్రతిపాదనలు వెళ్లాయన్నారు. ఆ నిధులు తక్షణం మంజూరయ్యేలా చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కుంభా రవిబాబు, జీసీసీ ఛైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి పాల్గొన్నారు.

# అల్లూరి పోరాట పటిమను భావితరాలకు అందించాలి



జ్యోతి ప్రజ్వలనలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు రోజా, అమర్‌నాథ్, ఎంపీ సత్యనారాయణ, మేయర్ హరివెంకటకుమారి, ఎమ్మెల్సీ, తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: గిరిజనుల సంక్షేమానికి బ్రిటిష్ పాలకులపై విరుచుకుపడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ భావితరాలకు తెలిసేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. శనివారం క్షత్రియ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సీతమ్మధార క్షత్రియ కల్యాణ మండపంలో నిర్వహించిన అల్లూరి వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

- మంత్రి రోజా మాట్లాడుతూ అల్లూరి, ఆయనతో పాటు పోరాటం చేసిన సమరయోధులందరి చరిత్ర తెలిసేలా లంబసింగిలో మ్యూజియం రూపు దిద్దుకుంటుందన్నారు. అల్లూరి వంశానికి చెందిన కుటుంబ సభ్యులను ఈసందర్భంగా సత్కరించారు. అల్లూరి చరిత్ర రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు.
- ఈ జిల్లాను అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపే బాధ్యతను తీసుకుంటానని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ సుభద్ర, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణ, ఎమ్మెల్సీ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తాం



మాట్లాడుతున్న పీవో ధనుంజయ్

రంపచోడవరం, న్యూస్‌టుడే: మన్యంలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేసి పాల ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ పీవో ధనుంజయ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో పశుసంవర్ధకశాఖ అధికారులతో పీవో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా గేదెలు, ఆవులు తీసుకొన్న పాడి రైతుల నుంచి పాలు సేకరించి బల్క్ మిల్క్ సెంటర్లకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వీరికి బయట కన్నా ఐదు రూపాయలు అధికంగా చెల్లించడం జరుగుతుందన్నారు. అన్ని మండలాలలో గేదెలు, ఆవులు, మేకల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలానికి 10 ఎస్‌హెచ్‌జీ పాల ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏజెన్సీలో క్యాటిల్ సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలన్నారు. క్యాటిల్ షెడ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సమీక్షలో పశుసంవర్ధకశాఖ డీడీ రమేష్‌నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్‌కుమార్, డాక్టరు గోపిక, వెటర్నరీ అసిస్టెంట్లు, లైవ్‌స్టాక్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పునరావాస కాలనీల్లో పనులు పూర్తిచేయండి

దేవీపట్నం, న్యూస్‌టుడే: దేవీపట్నం మండలంలోని పోలవరం ప్రాజెక్టు పునరావాస కాలనీల్లో పరిపాలనాధికారి ప్రవీణ్ ఆదిత్య శనివారం పర్యటించారు. చిన్నారగండి వద్ద మూలమెట్ట, మెట్టవీధి, కొడవలికొండ కాలనీలను సందర్శించిన ఆయన నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో కమ్యూనిటీ భవనం, గ్రామదేవత ఆలయం, హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని నిర్వాసితులు ఆయన్ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరావాస కాలనీల్లో పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్‌అండ్‌ఆర్‌లో అర్హులుగా గుర్తించిన నిర్వాసితులకు కాలనీ దగ్గరే అదనపు ఇళ్లస్థలాలను కేటాయించాలన్నారు. ఎంపీపీ కుంజం మురళి మాట్లాడుతూ ప్రాజెక్టు ఫస్ట్‌ఫేజ్‌లో నిర్మించిన పునరావాస కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కట్టా సింహాచలం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళి, సర్పంచి తోకల నాగరత్నం, డీఈలు నరసింహం, శ్రీరామ చంద్రమూర్తి, తహసీల్దారు వీర్రాజు, ఏఈ డి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల స్థలాల పనులను పరిశీలిస్తున్న ప్రవీణ్ ఆదిత్య

### ముంపు బాధితులకు జాబ్‌కార్డులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ఉపాధి హామీ జాబ్‌కార్డులు మంజూరుచేసి పునరావాస కాలనీల్లో పనులు కల్పించాలని పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి ప్రవీణ్ ఆదిత్య ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీవో ధనుంజయ్, సబ్ కలెక్టర్ సింహాచలంతో కలిసి పోలవరం ప్రాజెక్టు, రెవెన్యూ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి సంబంధించి ప్రొఫైల్ సిద్ధం చేయాలన్నారు. పునరావాస కాలనీల్లో ఇళ్లు, మరుగుదొడ్లు లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతు చేయించాలన్నారు. కాలనీల్లో విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఏపీఈపీడీసీఎల్ ఈఈని ఆదేశించారు. భూమికి భూమిని ఇచ్చిన వారందరికీ రైతు భరోసా పథకం అందేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌డీసీ మురళి, ఈఈలు డేవిడ్‌రాజు, ఎండీ యూసఫ్, ఎంవీవీ సత్యనారాయణ, డీఈలు సాయిసతీష్, దుర్గాప్రసాద్, తహసీల్దార్లు శ్రీమన్నారాయణ, పోసియ్య, శ్రీధర్, వీర్రాజు, ఎంపీడీవోలు, వీఆర్వోలు, ఆర్‌అండ్‌ఆర్ అధికారులు పాల్గొన్నారు.

### టబ్‌లో మునిగి బాలుడి మృతి

పాడేరు, న్యూస్‌టుడే: కొత్త పాడేరు గ్రామంలో శనివారం సాయంత్రం ఓ బాలుడు ఆడుకుంటూ టబ్‌లో పడి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా ఆసుపత్రిలో నర్సుగా చేస్తున్న ఉద్యోగికి ఇద్దరు పిల్లలున్నారు. వీరిలో చిన్నవాడు (2) ఆడుకుంటూ బాత్ రూం ఉన్న టబ్‌లో పడిపోయాడు. టబ్‌లో నీరు ఉండటంతో ఊపిరాడక అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రాణం విడిచాడు. ఈ ఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ శంకర ప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. ఆసుపత్రికి వచ్చే సమయానికే మృతి చెందాడన్నారు.

### చికిత్స పొందుతూ సచివాలయ ఉద్యోగి...

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పోతంగి పంచాయతీ వంతరాడ గ్రామానికి చెందిన గొల్లోరి డొంబు రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. హుకుంపేట మండలంలో వెటర్నరీ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. గత నెలలో విధి నిర్వహణలో భాగంగా బైకుపై వెళ్తుండగా కించుమండ సమీపన ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందారని బాధిత కుటుంబీకులు తెలిపారు. మృతుడికి ముగ్గురు పిల్లలు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డొంబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సురేంద్ర డిమాండ్ చేశారు

### 'రెండు నెలలుగా పింఛను ఇవ్వని వాలంటీరు'

సీలేరు, న్యూస్‌టుడే: తమకు వాలంటీరు రెండు నెలలుగా సక్రమంగా పింఛను ఇవ్వడం లేదని సీలేరుకు చెందిన ఆరుగురు లబ్ధిదారులు సర్పంచి కె.పరదేశీ, కార్యదర్శి బాలకృష్ణకు శనివారం ఫిర్యాదు చేశారు. సీలేరు పంచాయతీ పరిధిలోని కన్నబ్బాయి క్యాంపులో నివాసముంటున్న తాము ప్రభుత్వం అందించే పింఛనుతోనే జీవనం సాగిస్తున్నామని, రెండు నెలలుగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు.

# కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటా



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారెడ్డి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని.. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కోసం అందరూ సైనికుల్లా కష్టపడి పనిచేయాలని తి.తి.దే ఛైర్మన్, విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. కోఆర్డినేటర్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మద్దిలపాలెం వైకాపా నగర కార్యాలయానికి ఆయన వచ్చారు. అనంతరం నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించారు.

### వాలంటీర్లతో మమేకమవ్వండి

వైకాపా కార్యకర్తలు, వాలంటీర్లు మమేకమై పనిచేయాలని ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి సూచించారు. విశాఖలోని పోర్టు కళావాణి ఆడిటోరియంలో పార్టీ కార్యకర్తలతో జరిగిన 'ఆత్మీయ సమావేశం'కు ఆయన హాజరై ప్రసంగించారు. 'గడప గడపకు' కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని, సచివాలయ సిబ్బంది నుంచి అవసరమైన సమాచారం తీసుకోవాలని సూచించారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన వారికి అన్యాయం జరిగినట్లు తనకు ఫిర్యాదులు అందాయని.... అందరికీ కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోపాటే కరవు వస్తుందని ఎద్దేవా చేశారు. 'ముఖ్యమంత్రి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినందుకే ఆయన్ను ఐరన్‌లెగ్ అంటున్నారా?' అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ కష్టపడే వారికి మంచి పదవులు దక్కుతాయనడానికి తానే నిదర్శనమని తెలిపారు. మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ చంద్రబాబుకన్నా పెద్ద ఐరన్‌లెగ్ ఎవరుంటారని ప్రశ్నించారు. 'రాజధాని కావాలా? అభివృద్ధి కావాలా?' అని చంద్రబాబునాయుడు విశాఖ వాసుల్ని అడుగుతున్నారని.... అదే మాట అమరావతిలో ఎందుకడగరని ప్రశ్నించారు. విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడదల రజని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంచలన తీర్పు వస్తుందన్నారు.

# రూ.వెయ్యి దాటిన గ్యాస్ బండ

ఈనాడు డిజిటల్, పాడేరు: ఓ వైపు వంట నూనెల ధరలు పెరగడంతో ఇప్పటికే ఉక్కిరిబిక్కిరవుతున్న సామాన్యులకు గ్యాస్ ధరలు మరింత గుబులు పెట్టిస్తున్నాయి. మార్చి నెలాఖరునే గ్యాస్ బండపై రూ.50 పెంచారు. తాజాగా మరోసారి రూ.50 పెంచడంతో వంట గది బడ్జెట్ అమాంతంగా పెరిగిపోతుంది. నిన్నటి వరకు 14.5 కేజీల గృహ వినియోగ వంట గ్యాస్ ధర రూ.958 ఉండేది. ఇప్పుడది రూ.1008 పెరిగింది. సిలిండర్ ఇంటికి తెచ్చేవారికి ఇచ్చే రేటుతో కలుపుకొంటే రూ.1,030 వరకు పెరుగుతుంది. గతంలో వంట గ్యాస్‌పై నగదు బదిలీ రూపంలో కొంత మొత్తం వినియోగదారుని ఖాతాలో తిరిగి వేసేవారు. గ్యాస్‌పై సబ్సిడీలను ఎత్తేస్తుండడంతో కొన్నాళ్లుగా ఆ సొమ్ములు అందడం లేదు. దీనికి తోడు ధరలను నెలనెలా పెంచుతుండడం పేదలపై మరింత భారాన్ని మోపినట్లవుతోంది.

### ఇంతలోనే రూ.6 కోట్ల అదనపు భారం

ఉమ్మడి జిల్లాలోని 68 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 12,98,486 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో గ్రామీణ ప్రాంతాల్లో 4,58,121, పట్టణ ప్రాంతాల్లో 8,40,365 మంది వినియోగదారులున్నారు.



అయితే జిల్లాలో 12.98 లక్షల కనెక్షన్లు ఉన్నా నెలకు సరాసరి 6 లక్షల వరకు వంటగ్యాస్ బండలు వినియోగిస్తున్నట్లు ఓ అంచనా. ఒక్కో గ్యాస్ దిమ్మపై రూ.50 చొప్పున పెరగడంతో నెలకు వినియోగదారులపై రూ.3 కోట్లు వరకు అదనపు భారం పడనుంది. పెరిగిన ధరలు తక్షణమే అమల్లోకి వచ్చాయి. నెల వ్యవధిలో వంటగ్యాస్ ధరలను రెండు సార్లు పెంచడంతో వినియోగదారులపై మోపిన అదనపు భారం నెలకు రూ.6 కోట్ల పెరిగినట్లయింది. ఇంధన ధరలు కూడా రోజువారీ పెరుగుతుండటంతో మోటారు సైకిల్ బయటకు తియ్యాలంటే భయపడుతున్నారు. నెల్లాళ్ల క్రితం పెట్రోల్ లీటరు రూ.109.05 ఉంటే ఇప్పుడది రూ.119.98 పెరిగింది. నిత్యావసరాల మొదలుకొని అన్నిరకాల ధరలు పెరగడంతో పేదల నెలవారీ బడ్జెట్ తలకిందులవుతోంది. పేద, మధ్య తరగతి వారిని కలవరపెడుతోంది.

### సెంట్రల్ జైలుకు అత్యాచార నిందితుడు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నంలో ఆరేళ్ల బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు గొంది సాయి రామ్ కిరణ్‌ను పోలీసుల శనివారం రాత్రి రిమాండ్ నిమిత్తం విశాఖ కేంద్ర కారాగారానికి తరలించారు. నిందితుడిని అదుపులో తీసుకున్న పోలీసులు సాయంత్రం న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. ఆయన ఆదేశాలతో జైలుకు తరలించారు. నిందితుడుపై సెక్షన్ 376 (ఎ, బీ), పోక్సో తదితర చట్టాలపై కేసు నమోదు చేశారు. దిశ పోలీసు స్టేషన్ డీఎస్పీ మళ్ల మహేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఉప ముఖ్యమంత్రి కాన్వాయ్ అడ్డగింత

కొయ్యూరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరులో కాలువ పక్కనే ఉన్న చర్చి వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ క్రైస్ట్ చర్చి సభ్యులంతా శనివారం ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర కాన్వాయ్‌ని అడ్డుకొన్నారు. ఎమ్మెల్యే, పోలీసులు నచ్చజెప్పినా వారు వినలేదు. రాజన్నదొరకు తమ సమస్యను విన్నవించాలని పట్టుబట్టడంతో ఆయన వచ్చి మాట్లాడారు. 30 ఏళ్లుగా ఇక్కడి చర్చిలోనే ప్రార్థనలు చేసుకొంటున్నామని పాస్టర్ మోజెస్ తెలిపారు. దీన్ని పునర్నిర్మించుకుంటే అడ్డుకొన్నారని చెప్పారు. ఈ విషయాన్ని పీవో దృష్టికి తీసుకెళ్లామని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తానని రాజన్నదొర చెప్పారు.



వాహనాలకు అడ్డంగా క్రైస్ట్ చర్చి సభ్యులు

### కలప పట్టివేత

ఎటపాక, న్యూస్‌టుడే: ఎటపాక మండలం గౌరిదేవిపేట, గన్నేరుకొయ్యలపాడులో అక్రమ టేకు కలప నిల్వలపై శనివారం తెల్లవారుజామున దాడులు చేసినట్లు నెల్లిపాక ఎఫ్ఎస్‌వో సాయివెంకటరమణ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు దాడులు చేపట్టి ఓ ఇంట్లో నిల్వ ఉంచిన రూ. 52 వేల విలువైన 57 టేకు ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటిని అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు చెప్పారు. ఒకరిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



గౌరిదేవిపేటలో పట్టుబడిన టేకు కలప

### వారపు సంతలో భారీ వర్షం

హుకుంపేట: మండల కేంద్రం వారపుసంతలో భారీ వర్షం కురిసింది. శనివారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఒకే రీతిగా ఎండ తీవ్రంగా కాసి 2 గంటల తరవాత ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. సంతకు వచ్చిన గిరిజనులు వర్షం ధాటికి తమ గ్రామాలకు వెనుదిరగగా వ్యాపారులు సాయంత్రం వరకు ఉండిపోయారు.

JOBS

Wanted Graphic Designer/ DM & SMM Experts/ DTP Operator/ Web Designer/ Content Developers & PRO. Best Package Offered. Freshers also please Contact Ph. No.: 9505927611.

సవరణ

ఈ దినపత్రికలో 7-5-2022న ప్రచురితమైన, మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఫారం ఎ అనగా బహిరంగ ప్రకటనలోని కాలమ్ 7 నందు 'ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ముగింపు అంచనా తేదిని' 6-8-2022కు బదులుగా 29-10-2022 అని చదువుకోగలరు. మిగతా అన్ని ఇతర అంశాలలో ఎట్టి మార్పు లేదు.

సం/- ఇమ్మనేని ఈశ్వర రావు

IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943

### చెట్టు పైనుంచి పడిన గిరిజనుడి మృతి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి పడిన గిరిజనుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మారేడుమిల్లి ఎస్సై ఎస్.రాము తెలిపిన వివరాల ప్రకారం.. మారేడుమిల్లి మండలం డి.వెలమలకోట పంచాయతీ పరిధిలోని గురమామిడి గ్రామానికి చెందిన కేలెల రామిరెడ్డి (66) ఈనెల ఐదో తేదీన జీడిమామిడి పిక్కల కోసం చెట్టు ఎక్కారు. వర్షం పడిన కారణంగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి జారిపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్రగాయం కావడంతో హుటాహుటిన రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# అరకొర సదుపాయాలతో ఇక్కట్లు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష జరిగింది. పాడేరు జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కేంద్రంలో 482 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వాల్సి ఉండగా.. 33 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సీహెచ్ రమాదేవి తెలిపారు. గురుకుల కళాశాల కేంద్రంలో 319 విద్యార్థులు రావాల్సి ఉండగా.. 301 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వసంతరావు తెలిపారు.. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. గురుకులం విద్యార్థినులు పరీక్ష కేంద్రానికి రావడానికి ఆర్టీసీ బస్సులు సకాలంలో ఏర్పాటుచేయకపోవడంతో ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. జూనియర్ కళాశాలల్లో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.



పాడేరులో వాహనాల కోసం విద్యార్థుల నిరీక్షణ

మారేడుమిల్లి: మారేడుమిల్లి గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో పరీక్షకు 286 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా.. 246 మంది మాత్రమే హాజరైనట్లు ప్రిన్సిపల్ పి.సలీం ఖాన్ తెలిపారు.



మారేడుమిల్లిలో పరీక్షల గదుల వివరాలను చూసుకుంటున్న విద్యార్థులు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 278 మంది విద్యార్థులకుగాను 268 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ విజయ మోహనరావు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని సీఐ రవి కుమార్, ఎస్సై నరేంద్రప్రసాద్ పరిశీలించారు.

### చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్): లైవ్: 154; డ్రెస్డ్: 278; స్కిన్‌లెస్: 288.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 142; లైవ్: 164; డ్రెస్డ్: 238; స్కిన్‌లెస్: 271. (కిలోకి- రూపాయలలో)

# అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. భారత టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైశ్వాల్, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు దంపతులు ఆలయానికి విచ్చేశారు. వీరికి ఈవో సూర్యకళ స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.




కప్పస్తంభం వద్ద పూజలు చేస్తున్న భారత టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైశ్వాల్, రాష్ట్ర మంత్రి ఉషశ్రీచరణ్ దంపతులు


**HIRING**
PRO's for a reputed Educational Institution in NAD and Pendurthi. Flexible timings and decent income.
9613112233

**కావలెను**
కైలాసగిరి సర్క్యూలర్ ట్రైన్ ఆపరేట్ చేయడానికి డ్రైవర్స్ (Rtd.Rly) & Male/Female ఆఫీస్ స్టాఫ్ కావలెను
Call: 96427 99969

**సవరణ**
ఈ దినపత్రికలో 7-5-2022న ప్రచురితమైన, మెసర్స్ అపెక్స్ మిడోస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఫారం ఎ అనగా బహిరంగ ప్రకటనలోని కాలమ్ 7 నందు 'ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ముగింపు అంచనా తేదిని' 6-8-2022కు బదులుగా 29-10-2022 అని చదువుకోగలరు. మిగతా అన్ని ఇతర అంశాలలో ఎట్టి మార్పు లేదు.
సం/- ఇమ్మనేని ఈశ్వర రావు
IBBI/IPA-001/IP-P01224/2018-2019/11943

**ACCOUNTANT REQUIRED**
WANTED ACCOUNTANT with minimum 5 years' experience in accounting works and office administration preferably for Construction Company.
Qualification: B.Com / M.Com / MBA
❖ Preparation of Accounting documents such as invoices, bills and other related.
❖ MIS Reports, Statutory Compliance, Budget Planning etc.
❖ Must have good command on MS Office, Tally Prime and Internet Concepts.
❖ Must have good communications skills in English.
❖ Competitive salary and benefits will be offered.
Interested candidates may send their biodata to: kamaleshrao330@gmail.com
Cont: 7032170174

**WANTED**
SITE ENGINEERS CIVIL: (B.Tech / M.Tech with 10 Yrs. Experience)
DIPLOMA HOLDERS CIVIL: (3-5 Years Experience preferred)
MARKETING INCHARGE: (FEMALE :3-5 Years Experience)
* Candidates from Madhurawada area are preferred. Contact:
MATHRUSRI CONSTRUCTIONS
SHIVA PVR BROTHERS
Ph: 99885 49999


## రూ.కోటి టికెట్లు రూ.94 వేలకేనంటూ..

### భక్తుడిని మోసగించిన ఇంజినీరింగ్ విద్యార్థి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఉదయాస్తమానసేవా టికెట్లను తక్కువ ధరకు తీసిస్తానని చెప్పి ఓ భక్తుడిని ఇంజినీరింగ్ విద్యార్థి మోసగించిన సంఘటన శనివారం వెలుగుచూసింది. తిరుమల వింగ్ ఏవీఎస్‌ఓ పద్మనాభన్ తెలిపిన వివరాలమేరకు.. విజయవాడకు చెందిన ఆడిటర్ సత్యనారాయణను విశాఖపట్టణానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి పంజా రమణప్రసాద్ పరిచయం చేసుకున్నాడు. తనకు తితిదేలో అందరూ తెలుసని రూ.కోటి విలువైన ఉదయాస్తమాన సేవా టికెట్లను తక్కువ ధరకే తీసిస్తానని విద్యార్థి ఆడిటర్‌ను నమ్మించాడు. ఆయన రూ.94 వేలను ఆన్‌లైన్‌లో విద్యార్థికి బదిలీ చేశారు. అనంతరం కొన్ని రోజులకు ఆడిటర్ తాను మోసపోయానని గుర్తించి తితిదే విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన విజిలెన్స్ అధికారులు నిందితుడిని పంజాగుట్టలోని సాదన్ గుర్తించారు. ఇతడు గతంలోనూ ఇటువంటి నేరాలకు పాల్పడ్డాడని తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్నట్లు చెప్పారు. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదుతో తిరుమల పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# అమ్మా... నీకు వందనాలమ్మా!

నేడు మాతృదినోత్సవం



బిడ్డ భూమ్మీద పడ్డప్పటి నుంచి తల్లే అన్నీ అయి సాకుతుంది. లాలిస్తుంది.. పాలిస్తుంది.. బుడిబుడి అడుగులు చూసి మురిసి మురిసిపోతుంది. అనుకోని పరిస్థితుల్లో ఆ బిడ్డను జీవితాంతం సాకాల్సిన పరిస్థితి వచ్చినా.. ఆ తల్లి వెనుకడుగు వేయదు. తను కరుగుతూ అయినా.. బిడ్డకు అండగా నిలుస్తుంది. కాయ చెట్టుకు భారం కాన్నట్లే.. తల్లి తన బిడ్డలను ఎప్పుడూ భారమనుకోదు. ఆ బంధం గొప్పతనమిది. మాతృదినోత్సవం రోజున బిడ్డల సేవలో తరిస్తున్న ఎందరో మాతృమూర్తులకు వందనాలందించాల్సిందే..

న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ, పెదవాల్తేరు

### బాబు కోసం భర్తను వద్దనుకొని..

పెదవాల్తేరులో నివాసముంటున్న కె.గుణలక్ష్మీకి పెళ్లైన ఏడాదికి బాబు పుట్టాడు. కొంతకాలం గడిస్తే గాని తెలియలేదు బిడ్డకు మాటలు రావని. మానసిక సమస్యలు ఉండటంతో మాటలు రావని వైద్యులు తేల్చేశారు. మూగవాడిని కన్నావంటూ భర్త నిందించడం మొదలుపెట్టాడు. గొడవలకు దారితీసింది. బిడ్డకు సేవ చేయటానికి ఇబ్బందిగా మారడంతో భర్తకు దూరమై పుట్టింటికి వచ్చేసింది. హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల సంస్థలో చేర్పించి అక్కడే ఉద్యోగం చేసుకుంటూ కొడుకుతో పాటు ఉంటోంది. మూగవాడని కన్నవారే వదిలేస్తే బిడ్డ పరిస్థితి ఏమిటనే ఉద్దేశంతో వైవాహిక జీవితం విషయంలో ఆ నిర్ణయం తీసుకున్నానని చెప్తోంది.



కుమారునితో గుణలక్ష్మి

### విజయనగరం నుంచి రోజూ వస్తూ..

విజయనగరానికి చెందిన పద్మకు ఇద్దరు పిల్లలు. లక్ష్మీనాథ్(11), ఓం ప్రశాంత్(9). ఇద్దరు ఒకే విధమైన మానసిక సమస్యలతో బాధపడే వారు. పెద్దకుమారుడు లక్ష్మీనాథ్‌కు అసలు మాటలు రావు. చిన్నకుమారుడు ఓంప్రశాంత్‌కు పెద్దగా మాటలు రాకపోయినా, కాస్త అర్థం చేసుకునే పరిస్థితి ఉంది. ఇద్దరు పిల్లలను విశాఖలోని మానసిక వికలాంగుల పాఠశాలలో చేర్పించి వారిని రోజూ విజయనగరం నుంచి పాఠశాలకు తీసుకురావటం, సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకువెళ్లటం చేసేవారు. అయితే కొన్ని నెలల క్రితం చిన్నకుమారుడు ఓం ప్రశాంత్ అనారోగ్యంతో మృతిచెందాడు. ప్రస్తుతం పెద్ద కుమారుడి సేవలో గడుపుతున్నారు.



లక్ష్మీనాథ్‌తో పద్మ

### చదువుకోవాలని ఉన్నా...

శ్రీకాకుళం జిల్లాకు చెందిన విజయ్‌కుమార్(17) చిన్నతనం నుంచి ఆటిజం సమస్యతో బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. ఎక్కడా ఒకచోట స్థిరంగా కూర్చోడు. కుమారుడి పరిస్థితి అర్థం చేసుకున్న తల్లి సుగుణ శ్రీకాకుళం నుంచి విశాఖ వచ్చేసి అద్దె ఇల్లు తీసుకొని ఓ స్కూలులో చేర్పించింది. బిడ్డ స్కూలులో ఎలా ఉంటాడో అన్న ఉద్దేశంతో బిడ్డ చదివే స్కూలులోనే ఉపాధ్యాయురాలిగా చేరింది. తన బిడ్డతో పాటు అలాంటి సమస్యతో బాధపడుతున్న పిల్లలకు కూడా సేవ చేస్తోంది. వివాహమైనా స్పెషల్ బీఈడీ చేయాలనుకుంది. అయితే బిడ్డ పరిస్థితి చూసి ఆ ప్రయత్నం విరమించుకుంది.



కుమారుడు విజయ్‌కుమార్‌కు శిక్షణ ఇస్తూ..

### అమ్మ స్ఫూర్తితో ఈ స్థాయికి చేరుకున్నా..

**కలెక్టర్ ఎ.మల్లికార్జున**

వన్‌టౌన్, న్యూస్‌టుడే

అమ్మ స్ఫూర్తితోనే ఈ స్థాయికి చేరుకున్నా. నా చిన్నతనంలో ఆమె పడ్డ కష్టం నాలో ప్రేరణ కలిగించింది. చదువుకుంటూనే కష్టంలో అమ్మకు తోడుగా ఉన్నా. అదే ఉన్నత చదువులు చదవడానికి బాటలు వేసిందన్నారు జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున. తాను ఉన్నత స్థితికి చేరుకోవడంలో అడుగడుగునా ఆమె స్ఫూర్తి నిలిచిందన్నారు. మాతృదినోత్సవం సందర్భంగా తల్లితో తనకున్న అనుబంధాన్ని కలెక్టర్ మల్లికార్జున 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు. మాది ఉమ్మడి కడప జిల్లా నర్సరామయ్య గ్రామం. అమ్మ రాములమ్మ, నాన్న నాగమల్లయ్య. మాది సాధారణ కుటుంబం. అమ్మ గేదెలు మేపి పాలు తీస్తే నాన్న పట్టణానికి తీసుకెళ్లి విక్రయించేవారు. నాతో పాటు అన్నయ్య, అక్క ఉన్నారు. ఆర్థిక స్థితి అంతంత మాత్రమే అయినప్పటికీ తల్లిదండ్రులు కష్టపడి మమ్మల్ని చదివించారు. సెలవు సమయంలో అమ్మకు బదులుగా నేను పశువులను మేతకు తీసుకెళ్లి తీసుకొచ్చేవాడిని. ఈ రకంగా చిన్నతనంలో తల్లి కష్టంలో తోడుగా ఉన్నా. నేను ఎంబీబీఎస్ చదివి వైద్యుడినవ్వాలనే అమ్మ కళ్లలో ఆనందభాష్పాలు చూశాను. సివిల్స్ అర్థం కాలేదు. కలెక్టర్‌నవుతానంటే ఉప్పొంగి పోయింది. 2011లో ఐఎఫ్ఎస్‌కు ఎంపికయ్యా, 2012లో మరోసారి సివిల్స్ రాసి అమ్మకు చెప్పినట్టే కలెక్టర్‌నయ్యా. దీంతో ఆమె ఆనందానికి అవధులు లేవు. ఎప్పటికీ అమ్మ రుణం తీర్చుకోలేను. అందుకే వృద్ధాప్యంలో కంటికి రెప్పలా చూసుకుంటున్నా. పిల్లల కోసం తల్లి పడే కష్టం అంతా ఇంతా కాదు. అమెకు వయసులో ప్రతి ఒక్కరు అండగా నిలవాలి. అదే నేను చేస్తున్నానని పేర్కొన్నారు కలెక్టర్ మల్లికార్జున.




**WANTED**
FACULTY : English, Hindi, Statistics, Electronics & Computers.
ADMIN : Counsellors, Librarian & PT Master.
Interested candidates with relevant work experience can forward their resumes to : careers.udc@gmail.com
UNITY DEGREE COLLEGE
Near Gokul Theatre, Bowdara Road, Visakhapatnam.
Ph: 7799777175

Required an ADMINISTRATOR for NURSING COLLEGE at Bhubaneswar
Candidates with at least 10 years experience in managing student admissions, building maintenance, hostel management & accounts. Salary appropriate to experience. Out of state candidates also considered. Candidates called for interview will be paid TA.
Send Bio-data and documents to jharana@vikas.org.in

**WANTED MANAGEMENT TRAINEES (MALE)**
REQUIRED FOR A REPUTED AND POPULAR MENSWEAR RETAIL CHAIN STORES.
☞ Qulf: Fresh Graduates any Degree (Final year students can also apply).
☞ VIZAG residents only.
☞ Age below 22 years
☞ Pay: 1.44 lakh PA in training period 3 months.
☞ Confirmed employees will be given good Salary + Allowance.
SEND RESUME TO: sateeshkv18@gmail.com
Cell: 9247199103


## రాష్ట్రంలో పర్యాటక భవన్ ఏర్పాటు చేయాలి!

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి హెచ్‌ఆర్‌ఏపీ వినతి

ఈనాడు, విశాఖపట్నం : పర్యాటకుల నిమిత్తం రాష్ట్రంలో పర్యాటక భవన్ ఏర్పాటు చేయాలని ఏపీ హోటల్, రెస్టారెంట్ అసోసియేషన్ (హెచ్‌ఆర్‌ఏపీ)సభ్యులు కేంద్ర పర్యాటకశాక మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. శనివారం విశాఖకు వచ్చిన ఆయనను విమానాశ్రయంలో కలిసి పలు అంశాలను వివరించారు. హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. తిరుపతిలోని ఇండియన్ కల్నరీ ఇన్‌స్టిట్యూట్‌లో పూర్తిస్థాయి డైరెక్టర్ లేకపోవడం, బోధన, ఇతర సహాయక సిబ్బంది కొరత వేధిస్తుందన్నారు. ఈ సంస్థకు కేంద్రం నుంచి తగిన నిధులు మంజూరవడం లేదని వివరించారు. పర్యాటకానికి పలు రాయితీలు ప్రకటించాలని కోరారు. విద్యుత్తు, నీటి సరఫరా, ఆస్తి పన్నుల్లో రాయితీలు ఇవ్వాలన్నారు. జీఎస్‌టీ నుంచి కొంత మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ, ప్రయివేటు వ్యక్తులను కలుపుకొని జాతీయ పర్యాటక బోర్డును ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో హెచ్‌ఆర్‌ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు పవన్‌కార్తిక్ ఉన్నారు.



కేంద్ర మంత్రికి వినతి అందిస్తున్న దృశ్యం

## సాగర జలాల్లో మృతదేహం గుర్తింపు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : ఆర్కేబీచ్ వద్ద సముద్రంలో శుక్రవారం మధ్యాహ్నం గల్లంతైన గుంటూరు జిల్లాకు చెందిన షేక్ సోహెల్ (19) మృతదేహాన్ని ఇండియన్ నేవీకి చెందిన ఐఎన్ఎస్ డేగా హెలీకాప్టర్, తీరగస్తీదళం బోటు సాయంతో శనివారం సాగర జలాల్లో గుర్తించారు. విశ్వప్రియ ఫంక్షన్‌హాలు ఎదురుగా ఉన్న సముద్ర జలాల్లో యువకుడి మృతదేహాన్ని గుర్తించి ఒడ్డుకుచేర్చారు. పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించినట్టు నేవీ వర్గాలు వివరించాయి.

# కార్యకర్తలు, వాలంటీర్లు మమేకమై పనిచేయాలి

### తితిదే ఛైర్మన్, వైకాపా ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి





వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న పార్టీ నేతలు

ఈనాడు, విశాఖపట్నం: వైకాపా కార్యకర్తలు, వాలంటీర్లు మమేకమై పనిచేయాలని ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి సూచించారు. శనివారం విశాఖలోని పోర్టు కళావాణి ఆడిటోరియంలో పార్టీ కార్యకర్తలతో జరిగిన 'ఆత్మీయ సమావేశం'కు ఆయన హాజరై ప్రసంగించారు. 11 నుంచి జరిగే 'గడప గడపకు' కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని, సచివాలయ సిబ్బంది నుంచి అవసరమైన సమాచారం తీసుకోవాలన్నారు. విశాఖ జిల్లాలో ఆరుకు ఆరు స్థానాల్లోనూ వైకాపా విజయం సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన వారికి అన్యాయం జరిగినట్లు తనకు ఫిర్యాదులు అందాయని.... అందరికీ కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోపాటే కరవు వస్తుందని ఎద్దేవా చేశారు. ఆయన 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నాకే హుద్‌హుద్ వచ్చిందని గుర్తుంచుకోవాలన్నారు. 'ముఖ్యమంత్రి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినందుకే ఆయన్ను ఐరన్‌లెగ్ అంటున్నారా?' అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ కష్టపడే వారికి మంచి పదవులు దక్కుతాయనడానికి తానే నిదర్శనమని తెలిపారు. మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ చంద్రబాబుకన్నా పెద్ద ఐరన్‌లెగ్ ఎవరుంటారని ప్రశ్నించారు. చంద్రబాబు తాత వచ్చినా కార్యనిర్వాహక రాజధాని విశాఖకు మారడం ఆగదని తెలిపారు. ఆయన రాజకీయం చేస్తున్నారా? రియల్ ఎస్టేట్ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. 'రాజధాని కావాలా? అభివృద్ధి కావాలా?' అని చంద్రబాబునాయుడు విశాఖవాసుల్ని అడుగుతున్నారని.... అదే మాట అమరావతిలో ఎందుకడగరని ప్రశ్నించారు. కరవు, చంద్రబాబునాయుడు కవల పిల్లలని ఎద్దేవా చేశారు. 'క్విట్ జగన్‌మోహన్‌రెడ్డి... సేవ్ ఆంధ్రప్రదేశ్' అని చంద్రబాబు పిలుపునిస్తున్నారని....వైకాపా నాయకులు దానికి దీటుగా 'షటప్ చంద్రబాబు... గెటవుట్ చంద్రబాబు' అనే నినాదాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రజని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంచలన తీర్పు వస్తుందన్నారు. పది మంది బీసీలకు మంత్రి పదవులు దక్కిన నేపథ్యంలో బీసీల్లో ఆలోచన మొదలైందన్నారు. మాజీ మంత్రి ముత్తంశెట్టి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్తగా నియమితులైన తరువాత తొలిసారిగా వచ్చిన సుబ్బారెడ్డికి ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించి విశాఖ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిస్థితిని తెలుసుకున్నారు.




వైకాపా నగర కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గ సమీక్ష సందర్భంగా గుమికూడిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్ వర్గీయులు

## బంగారం చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా సింహగిరి చందనోత్సవానికి వచ్చిన మహిళ బంగారు ఆభరణాలను చోరీ చేసిన నిందితులను పెందుర్తి పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పెందుర్తి నేర విభాగ ఎస్ఐ రాధాకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ద్రాక్షారామం ఎస్ఐగా పనిచేస్తున్న తులసీరామ్ చందనోత్సవం విధులకు సింహాచలం వచ్చారు. ఆయన వెంట భార్య సత్యాల చంద్రపుష్ప, కుటుంబ సభ్యులు కూడా దర్శనానికి వచ్చారు. 3న దర్శనం అనంతరం సింహగిరిపై నుంచి బస్సులో కొండ దిగువకు వచ్చారు. వేపగుంట రోడ్డులోని వీ ఫంక్షన్ హాల్ సమీపంలో హ్యాండ్‌బ్యాగులో ఉన్న సుమారు రూ.5.25లక్షల విలువైన 240గ్రాముల బరువైన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఆ మేరకు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పశ్చిమ జోన్ నేర విభాగ సీఐ లూథర్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందం దర్యాప్తు ప్రారంభించింది. నిందితులు నంద్యాల జిల్లా వెలుగోడు గ్రామానికి చెందిన పెట్ల జమ్ములమ్మ (35), నంద్యాల జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన సముద్రాల సంగీత (27), ఆత్మకూరు దరి ఏకలవ్య కాలనీకి చెందిన సంపంగి శివదారయ్య (34)లను గోపాలపట్నం దరి సాయితేజ లాడ్జీలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నాలుగు రోజుల్లోనే కేసు ఛేదించిన మల్కాపురం ఎస్ఐ డి.సూరిబాబు, పెందుర్తి ఎస్ఐ ఎం.రాధాకృష్ణ, కానిస్టేబుళ్లు టి.సుధాకర్‌రావు, ఎన్ఎస్‌బీ నవీన్‌కుమార్, వై.శివ, కె.కిశోర్, పి.మల్లేశ్వరి, బి.చంద్రకళ, ఎం.రాజేశ్, ఎస్.శ్రీనివాస్‌లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

## 'ఎల్జీ' మృతులకు నివాళి

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 92వ వార్డు వెంకటాపురం ఎల్జీ పాలిమర్స్ పరిశ్రమలో రెండేళ్ల కిందట స్టైరీన్ విషవాయువు లీకేజీ ఘటనలో 15 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి మృతుల కుటుంబీకులు, గ్రామస్థులు కలిసి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. మృతుల చిత్రాలతో రూపొందించిన బ్యానర్ చేతపట్టుకుని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అయినవాళ్లు అనుకోని ప్రమాదంతో తమకు దూరమయ్యారని బాధిత కుటుంబీకులు కన్నీటిపర్యంతమయ్యారు.



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## 'స్మార్ట్ టౌన్‌షిప్ స్థలాలకు ఏడాదిలోపే రిజిస్ట్రేషన్లు'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జగనన్న స్మార్ట్ సిటీ టౌన్‌షిప్‌లో స్థలాలు కొనుగోలు చేసే వారికి ఏడాది లోపే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున చెప్పారు. శనివారం కలెక్టరేట్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరు చోట్ల లేఅవుట్లను రూ.160 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యుత్తు, కాలువలు, రహదారులు వంటి వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇంత వరకు వంద మందికిపైగా దరఖాస్తులు రాగా, వాటిని పరిశీలిస్తామన్నారు. దరఖాస్తుదారుల నుంచి వచ్చే స్పందన బట్టి స్థలాల ధరలపై తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. కేజీహెచ్‌లో మార్చురీ విభాగాన్ని పూర్తిస్థాయిలో నవీకరిస్తామన్నారు. నవీకరణ తర్వాత రాత్రి పూట సైతం శవపరీక్షలు చేయిస్తామన్నారు. కార్డియాలజీ భవనానికి అవసరమైన మరమ్మతులు చేయనున్నట్లు చెప్పారు. అవసరమైతే మరో భవనంలోకి వార్డును తరలించి పునరుద్ధరణ పనులు చేపడతామని పేర్కొన్నారు.


**WANTED TEACHERS**
SRI HARAGOPAL SCHOOL
Recognized by Govt. of AP (Nursery - 10th)
KAILASAPURAM MAIN ROAD, VSP-24
Ph: 9246673914, 9985689421, 0891-2735621
Applications are invited for qualified candidates having experience of minimum 3 years.
❖ NURSERY, LKG,UKG ABOVE Rs. 10,000/-
❖ PRIMARY (All Subjects) ABOVE Rs. 12,000/-
❖ HIGH SCHOOL (All Subjects) ABOVE Rs. 16,000/-
FLUENCY IN ENGLISH IS A MUST
Interviews on 9th to 14th May 2022 between 9 AM to 4 PM
Bring a handwritten application along with passport size photo

**MARGADARSI CHIT FUND Pvt. Ltd.**
THE FOLLOWING CHIT GROUPS ARE AVAILABLE AT OUR SEETHAMPETA BRANCH

| CHIT GROUP | DURATION IN MONTHS | MONTHLY INSTALLMENT | CHIT VALUE |
|---|---|---|---|
| LT VV | 50 | 2,00,000/- | 1,00,00,000/- |
| LT V | 50 | 1,00,000/- | 50,00,000/- |
| LT CC | 50 | 60,000/- | 30,00,000/- |
| LT D | 50 | 50,000/- | 25,00,000/- |
| LT C | 50 | 30,000/- | 15,00,000/- |
| LT X | 50 | 20,000/- | 10,00,000/- |
| LT UU | 50 | 15,000/- | 7,50,000/- |
| LT T | 50 | 10,000/- | 5,00,000/- |
| LT S | 50 | 6,000/- | 3,00,000/- |
| LT B | 50 | 5,000/- | 2,50,000/- |
| LT P | 50 | 4,000/- | 2,00,000/- |
| LT A | 50 | 3,000/- | 1,50,000/- |
| LT M | 50 | 2,000/- | 1,00,000/- |
| LT G | 50 | 1,000/- | 50,000/- |
| FT Z | 40 | 25,000/- | 10,00,000/- |
| FT N | 40 | 12,500/- | 5,00,000/- |
| FT B | 40 | 5,000/- | 2,00,000/- |
| FT W | 40 | 2,500/- | 1,00,000/- |
| TT V | 30 | 1,00,000/- | 30,00,000/- |
| TT T | 30 | 10,000/- | 3,00,000/- |
| TT B | 30 | 5,000/- | 1,50,000/- |
| ST VV | 25 | 2,00,000/- | 50,00,000/- |
| ST V | 25 | 1,00,000/- | 25,00,000/- |
| ST I | 25 | 40,000/- | 10,00,000/- |
| ST X | 25 | 20,000/- | 5,00,000/- |
| ST P | 25 | 4,000/- | 1,00,000/- |

Please contact our Branch Manager Mr. K. RAMA KRISHNA for further details.
Mobile Nos. 9848171312.
2573669, 2552345, 2575562, 2578833


## అలివిర ఫార్మా కంపెనీలో అగ్ని ప్రమాదం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీలోని రాంకీ ఎస్ఈజెడ్ జోన్‌లోని అలివిర యానిమల్ హెల్త్ లిమిటెడ్ ఫార్మాకంపెనీలో శనివారం రాత్రి 7గంటల సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు చెలరేగి దట్టమైన పొగలు రావడంతో ఉద్యోగులు, కార్మికులు భయాందోళనతో పరుగులు తీశారు. పొగ, దుర్వాసన చుట్టు పక్కల ప్రాంతాలకు వ్యాపించడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ కంపెనీలో ఫెన్‌బెన్‌జోల్ ఔషధం ఉత్పత్తి తయారు చేస్తున్నారు. మాడ్యుల్ 1,2 (ప్రొడక్షన్ బ్లాక్)లో ఔషధ ఉత్పత్తుల తయారీలో భాగంగా రియాక్టర్ నుంచి టోలిన్ సాల్వెంట్‌ను పైపులైను నుంచి బయటకు(అన్‌లోడ్) తీస్తుండగా రసాయనిక చర్య జరిగి మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న లారస్, రాంకీ, అచ్యుతాపురం, అనకాపల్లి, ఎన్టీపీసీ అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. మంటల వేడి కారణంగా బ్లాక్ లోపలికి ఎవరూ వెళ్లలేని పరిస్థితి. రాత్రి 10గంటలు దాటిన తర్వాత కూడా పరిస్థితి అదుపులోకి రాలేదు. ఉద్యోగులు, కార్మికులు సుమారు 130 మందిని గేటు లోపలే ఉంచి లెక్కించారు. అగ్నికీలలు వ్యాపించిన వెంటనే కంపెనీలో విద్యుత్తు సరఫరాను నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందని కార్మిక వర్గాలు చెబుతున్నాయి. ప్రమాద స్థలిని పరవాడ సీఐ ఈశ్వరరావు, తహసీల్దారు బి.వి.రాణి పరిశీలించారు. యాజమాన్యంతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాద తీవ్రతకు బ్లాక్‌లోని పైపులు, కేబుల్స్, ఇన్సులేటర్లు కాలిపోయాయి. విద్యుత్తు లేకపోవడంతో చీకట్లోనే అగిమాపక సిబ్బంది ఫోమ్, నీటితో మంటలు ఆర్పడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదంలో ఎవర్కైనా.. ఏమైనా అయిందా అనే వివరాలు తెలియాల్సి ఉంది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ ఆరోపించారు.



ప్రమాదం జరిగిన ప్రాంతం ఇదే..



కంపెనీ గేటు లోపల కూర్చుని ఉన్న కార్మికులు, ఉద్యోగులు

## బాలుడిపై దాడిచేసిన నిందితులకు రిమాండ్

### స్టేషన్, కోర్టు వద్ద ఉద్రిక్తత

జగదాంబకూలి, న్యూస్‌టుడే : బాలుడిపై కత్తులు, బ్లేడులతో దాడి చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించే క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం పదో తరగతి పరీక్షలు రాసి వస్తున్న బాలుడిపై దాడి చేసిన విషయం తెలిసిందే. బాలుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసుతో సంబంధం ఉన్న పది మందిని అదుపులోకి తీసుకున్నారు. అయితే నిందితులు పోలీస్‌స్టేషన్‌లో ఆందోళన చేపట్టారు. కేసుతో సంబంధం లేకపోయిన స్టేషన్ తీసుకొచ్చారని ఆరోపించారు. పెట్రోల్ ఒంటిపై పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని పెట్రోల్ సీసాలతో బెదిరించారు. దీంతో పోలీసులు వారి వద్ద పెట్రోల్ సీసాలను లాక్కున్నారు. స్టేషన్‌లో నిందితులు ఆందోళన చేస్తుంటే బయట వారి బంధువులు, స్నేహితులు ఆందోళన బాటా పట్టారు. పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగడంతో ఇతర పోలీసు స్టేషన్ల నుంచి కూడా సిబ్బందిని రప్పించారు. ఎట్టకేలకు రాత్రి 7 గంటలకు కోర్టుకు తరలించారు. అక్కడ కూడా ఆందోళనకారులు నినాదాలు చేశారు. 10.15 గంటలకు నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఆ సమయంలో నిందితుల తరపు బంధువులు, స్నేహితులు చప్పట్లు కొడుతూ కాస్త దూరం అనుసరించారు.



కోర్టు వద్ద పోలీసులు, నిందితుల బంధువులు, స్నేహితులు

### చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్): లైవ్: 154; డ్రెస్‌డ్: 278; స్కిన్‌లెస్: 288.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 142; లైవ్: 164; డ్రెస్‌డ్: 238; స్కిన్‌లెస్: 271. (కిలోకి- రూపాయలలో)


**బహిరంగ ప్రకటన**
యిందు మూలంగా 07.05.2022 తేదీన విశాఖపట్నం జిల్లా ప్రజలకు తెలియచేయునది ఏమనగా !
నేను అనిన, వాడపల్లి వెంకట సత్యన్నారాయణ రాజు అను నేను, మా తండ్రి గారికి సంక్రమించిన పొలము పెద గంట్యాడ రెవెన్యూ పరిధి భాల చెరువు రోడ్డు నందుగల సర్వే నెంబరు- 64/డి1 లోని 5.00 ఎకరముల పొలము సబ్ డివిజన్ 64/29, 64/30, గా ఉన్న మా పొలము గత 50 సంవత్సరములపైబడి మా ఆధీనములో ఉన్నది. ఆగ్రో డెవెలప్‌మెంట్ ఆథారిటీ వారికి 1970 సం॥లో 4560/- రూపాయిలు చెల్లించి మా పొలమునకు ప్రాపర్టీ ట్యాక్స్ కట్టి వ్యవసాయము చేసుకొనుచుంటిమి. మా పొలము కాజేయుటకు కొంతమంది రాజకీయనాయకులు, భూకబ్జాదారులు ప్రయత్నము చేయుచున్నారని గ్రహించితిమి. మా పొలము స్టీలుప్లాంట్ వారి ఆధీనములో లేదని తెలియజేయుచున్నాము. మా పొలములో మేము అనుభవములో ఉన్నాము. మా భూమి అది గ్రహణ కాలేదు. మేము 1997 సం॥ లో హైకోర్టు నందు రిట్ ఫిటిషన్ వేసి ఆర్డర్ పొందియున్నాము. రిట్ పిటిషన్ నెంబరు 29603/1997 గలది. మేము ఆర్డరు పొందిన తరువాత ఇప్పటి వరకు ఏ శాఖ ( ప్రభుత్వ ) వారిపైన కేసులు వేయలేదు. మేము ఎవరికీ ఇప్పటి వరకు ఎగ్రిమెంట్స్ గాని, జీ.పి.ఏ. గాని చేయలేదు.
ఇట్టి విషయము మా యొక్క న్యాయవాది గారి ద్వారా పత్రికా ప్రకటన చేయుచున్నాము.
వి. రవికుమార్ న్యాయవాది E/No: 215/2001
High Court, T.S & A.P
7337020272, 9059145910